# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 11 డిసెంబర్ 2025 | సంపుటి: 22 | సంచిక: 80 | వెల: రూ.7 | పేజీలు: 12+12

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam






## యూనివర్సిటీల్లో 'ఇంక్యూబేషన్' సెంటర్లు

**'గూగుల్ ఫర్ స్టార్టప్స్ హబ్' ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు**

నైపుణ్యాలు పెంచుకుంటేనే
**భవిష్యత్**
యువతకు సూచించిన మంత్రి శ్రీధర్ బాబు
2

**హైదరాబాద్, డిసెంబర్ 10 (నినాదం):** కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ యూనివర్సిటీల్లో 'ఇంక్యూబేషన్' సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. తెలంగాణను 'గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్'గా మార్చాలనే లక్ష్య సాధనలో తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్, లైఫ్ సైన్సెస్ హబ్ 'వన్ హబ్'కు ధీటుగా ఈ కేంద్రాలను తీర్చి దిద్దుతామన్నారు. బుధవారం టీ హబ్ లో 'గూగుల్ ఫర్ స్టార్టప్స్ హబ్'ను సీఎం రేవంత్ రెడ్డితో కలిసి ఆయన లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... మేం స్టార్టప్ లను కేవలం చిన్న కంపెనీ లుగా మాత్రమే చూడటం లేదని, ...మిగతా 2లో



## మీ డబ్బు.. మీ హక్కు

**అన్‌క్లెయిమ్డ్ మనీ సొంతం చేసుకోండి... ప్రధాని మోడీ మరోమారు పిలుపు**

**అన్‌క్లెయిమ్డ్ ఆస్తు విషయంలో ఆర్‌బిఐ ఇటీవలే మార్గదర్శకాలను జారీ చేసింది. దీంతో ప్రజల్లో కొంత చైతన్యం వచ్చింది. ఇప్పుడు ప్రధాని మోడీ డా తనవంతుగా ప్రచారం మొదలు పెట్టారు. ఇది ప్రజలకు మేలు చేస్తుందన్న భావనలో ఆయన ప్రకటన చేశారు. క్లెయిమ్ చేయని ఆస్తుల గురించి ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం 'లింక్డిన్' ఖాతాలో ఓ పోస్టు పెట్టారు.**

**-న్యూఢిల్లీ, డిసెంబర్ 10 (నినాదం)**

మరిచిపోయిన, క్లెయిమ్ చేయని నగదును దక్కించుకు నేందుకు ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు అందుకోసం 'మీ డబ్బు.. మీ హక్కు' మూమెంట్‌లో పాల్గొనాలని సూచించారు. భారతీయ బ్యాంకుల్లో రూ.78 వేల కోట్లు, ఇన్సూరెన్స్ కంపెనీల్లో రూ.14 వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్ కంపెనీల్లో రూ.3వేల కోట్లు, డివిడెండ్లు రూ.9వేల ...మిగతా 2లో

# నేడే తొలివిడత పంచాయతీ పోరు

**ఎన్నికల నిర్వహణకు సర్వసిద్ధం**

- తొలి విడతలో మొత్తం 189 మండలాలు
- 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డులు
- రాష్ట్రవ్యాప్తంగా 37,562 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు
- తొలి విడతలో ఓటేయనున్న 56,19,430 మంది ఓటర్లు
- గ్రామాల్లో భారీగా బందోబస్తు ఏర్పాటు
- ఉదయం 7 నుంచి 1 గంటవరకు పోలింగ్
- మధ్యాహ్నమే ఓట్ల లెక్కింపు...ఫలితం ప్రకటన
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని





**తెలంగాణ రాష్ట్రంలో తొలి విడత గ్రామపం చాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. ఇప్పటి జోరుగా ప్రచారం నిర్వహించిన అభ్యర్థులు నేటి ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోబో తున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా పంచాయితీ ఎన్నికల్లో పోటీ పెరిగింది.**

**- హైదరాబాద్, డిసెంబర్ 10 (నినాదం)**

తెలంగాణలో తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ నేడు జరగనున్నాయి. హైదరాబాద్‌లో ఎస్ఈసీ రాణి కుముదిని విలేక ర్లతో మాట్లాడుతూ.. తొలి దశ పల్లె పోరుకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. గురువారం ఉదయం 7.00 గంటల నుంచి ఈ పోలింగ్ ప్రారంభమవుతుందన్నారు. ఈ తొలి దశలో 56,19,430 మంది ఓటర్లు.. తమ ఓటు హక్కు వినియోగించుకో నున్నారని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడించారు. గురువారం జరగనున్న తొలి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా విస్తృత చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తొలి విడతలో మొత్తం 189 మండలాలు, 4,236 గ్రామపంచాయతీలు, 37,440 ...మిగతా 2లో



## సెంట్రల్ ప్యానల్ చీఫ్‌ల ఎంపిక

**మోదీతో విభేదించిన రాహుల్**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 10 (నినాదం):** కేంద్ర సమాచార కమిషన్, కేంద్ర విజిలెన్స్ కమిషన్ వంటి కీలకమైన సెంట్రల్ ప్యానళ్ల చీఫ్‌ల ఎంపికలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రధాని మోదీతో విభేదించారు. 2




## దీపావళికి యునెస్కో గుర్తింపు

**దీపావళి వచ్చిందంటే చాలు.. దీపాల వెలుగులు, బాణాసంచా పేలుళ్లతో అందరి ఇళ్లు మిరుమిట్లు గొలుపుతాయి. భారతీయులు ఎంతగానో ఇష్టపడే ఈ దీపాల పండగకు అంతర్జాతీయంగా అరుదైన గౌరవం దక్కింది. యునెస్కో ఇన్‌టంజిబుల్ కల్చరల్ హెరిటేజ్ జాబితాలో ఈ పండగను చేర్చారు.**

**-న్యూఢిల్లీ, డిసెంబర్ 10 (నినాదం)** 2

## 'పూర్తి డేటాతో రండి'

**ఇండిగో సీఈవోకు డీజీసీఏ ఆదేశం**

ఇండిగో విమాన కార్యకలాపాల్లో తీవ్ర అంతరాయాలతో ఇటీవల లక్షలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో సంస్థ సర్వీసుల్లో 10 శాతం కోత విధిస్తూ కేంద్రం ఇప్పటికే చర్యలు తీసుకుంది. ఈ క్రమంలోనే ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్ తమ ముందు హాజరుకావాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ తాజాగా ఆదేశాలు జారీ చేసింది.

**-న్యూఢిల్లీ, డిసెంబర్ 10 (నినాదం)**


2



## ఉస్మానియా వర్సిటీకి మహర్దశ

**వెయ్యికోట్లు విడుదలకు సిఎం రేవంత్ అంగీకారం**




- వెంటనే విడుదలకు విద్యాశాఖ ఉత్తర్వులు
- అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధికి కంకణం
- తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియాదే కీలకం
- ధైర్యంతో కాదు...గుండెనిండా ప్రేమతో ఇక్కడికి వచ్చా
- చదువు రాకున్నా..చదువు విలువ తెలిసినోడిని
- ఉస్మానియా సభలో సిఎం రేవంత్ భావోద్వేగ ప్రసంగం

**హైదరాబాద్, డిసెంబర్ 10 (నినాదం)** ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని అంత ర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దాలనే సంకల్పంతో వచ్చానని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాలకు ఉస్మానియానే కేంద్రమని అన్నారు. ఎన్నో ఉద్యమాలకు ఇది వేదికగా నిలిచిందన్నారు. ఆధిపత్యానికి వ్యతిరేకంగా తెలంగాణలో అనేక పోరాటాలు వచ్చాయి. నిజాం, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరిగింది. సామాన్యులైన చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య.. దొరలపై పోరాడారు. ఉమ్మడి ...మిగతా 2లో

## సీఎం సహాయనిధి పంపిణీలో కొత్త రికార్డు

**రెండేళ్లలో రూ.1,685.79 కోట్ల సహాయం అందజేత**




**హైదరాబాద్, డిసెంబర్ 10 (నినాదం):** తెలంగాణలో ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త రికార్డు సృష్టించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండేళ్లలో పేద, మధ్యత రగతి ప్రజలకు ఎప్పుడూ లేని స్థాయిలో వైద్య సహాయం అందింది. 2023 డిసెంబర్ 7 నుంచి 2025 డిసెంబర్ 6 వరకు మొత్తం 3,76,373 మంది ...మిగతా 2లో

## గ్లోబల్ సమ్మిట్‌తో ఊహించని పెట్టుబడులు

**పేరెన్నిక గన్న కంపెనీలతో పలు ఒప్పందాలు**

- ముందస్తు కార్యక్రమాలతోనే రాహుల్, ఖర్గేలు రాలేదు
- త్వరలోనే పార్టీ పదవుల భర్తీని పూర్తి చేస్తాం
- మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

గ్లోబల్ సమ్మిట్‌తో ఊహించని స్థాయిలో తెలంగాణకు పెట్టుబడులు వచ్చాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చెప్పుకొ చ్చారు. పేరుగాంచిన కంపెనీలతోనే తమ ప్రభు త్వానికి ఒప్పందాలు జరిగాయని వివరించారు. ముందు కొన్ని కార్యక్రమాలు ఫిక్స్ కావడంతో ఏఐసీసీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రాలేకపోయారని తెలిపారు. బుధవారం గాంధీ భవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ చిట్‌చాట్ చేశారు.

**- హైదరాబాద్, డిసెంబర్ 10 (నినాదం)**


2

## గ్లోబల్ సమ్మిట్ పేరుతో రియల్ దోపిడీ ప్లాన్

**రైజింగ్ సమ్మిట్ అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్న హరీష్**

**హైదరాబాద్, డిసెంబర్ 10 (నినాదం):** కాంగ్రెస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా నిర్వ హించిన్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌పై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. ఇది గ్లోబల్ సమ్మిట్ కాదని.. భూములు అమ్ముకునేందుకు ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ సమ్మిట్ అంటూ వ్యాఖ్యలు చేశారు. అందాల పోటీల్లాగే, ఏఐ సమ్మిట్ లాగే.. ...మిగతా 2లో






## వెండి బంగారమవుతోంది

**బంగారంతో పోటీ పడుతున్న ధరలు**


**సామాన్యులకు చుక్కలు చూపుతున్న రేట్లు**

నిన్నమొన్నటి వరకు పసిడి గురించి బెంగెట్టుకున్న వారంతా ఇపపుడు వెండిపైనా బెంగపడుతున్నారు. బంగారం లాగే వెండి బంగారమ య్యింది. వెండి ధరల గురించి చర్చించుకుంటున్నారు. బంగారంతో పాటు ఇన్నాళ్లు పెరిగిన వెండి.. ఇప్పుడు పసిడిని దాటేసి పరుగులు పెడుతోంది. తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో మునుపెన్నడూ లేని విధంగా ఔన్సు 60 డాలర్లు దాటేసింది.

**-న్యూఢిల్లీ, డిసెంబర్ 10 (నినాదం)** 2

## ప్రజల ఆకాంక్షల మేరకు పథకాల్లో మార్పులు, చేర్పులు

**హెచ్‌వోడీల సదస్సులో ఏపీ సీఎం చంద్రబాబు**



**అమరావతి, డిసెంబర్ 10 (నినాదం):** ప్రజల ఆకాంక్షల మేరకు పథకాల్లో మార్పులు, చేర్పులు జరగాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి శాఖ చేసిన పనులన్నీ తన వద్ద రికార్డు రూపంలో ఉన్నాయని చెప్పారు. సచి వాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌వోడీల సదస్సు నిర్వహించారు. వృద్ధిరేటు పెంపునకు ...మిగతా 2లో

# నేడే తొలివిడత పంచాయతీ పోరు

**మొదటి పేజీ తరువాయి**

వార్డులు ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉన్నాయి. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 37,562 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, తొలి విడతలో 56,19,430 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కోనున్నారు. వీరిలో 27,41,070 మంది పురుషులు, 28,78,159 మంది మహిళలు, 201 మంది ఇతరులు ఉన్నారు. తొలి విడతలో 395, రెండో విడతలో 495 గ్రామాల్లో ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయని చెప్పారు. ఇప్పటి వరకు తనిఖీల్లో రూ.8.2 కోట్లు సీజ్ చేశామని వివరించారు. 50వేల మంది సివిల్ పోలీసులు విధుల్లో ఉంటారని, 60 ప్లటూన్స్ బృందాలు బయటి నుంచి వచ్చాయని ఎస్ఈసీ తెలిపారు.ఎన్నికల నిర్వహణ కోసం సుమారు లక్ష మంది ఎన్నికల సిబ్బందిని నియమించామని కమిషనర్ తెలిపారు. ఇందులో 3,591 మంది రిటర్నింగ్ అధికారులు, 93,905 మంది పోలింగ్ సిబ్బంది ఉన్నారు. అలాగే ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు 2,489 మైక్రో ఆబ్జర్వర్లను నియమించారు. పారదర్శకత కోసం 3,461 పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 45,086 బ్యాలెట్ బాక్సులు వినియోగించనున్నారు. ఓటర్ సౌలభ్యం దృష్ట్యా 99 శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తయ్యిందని కమిషనర్ వెల్లడించారు. మిగతా ఓటర్లు 'టీఎస్ ఈ–పోల్ మొబైల్ యాప్' ద్వారా డా తమ ఓటర్ స్లిప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. అలాగే ఓటింగ్ ◌ంద్రం తెలుసుకునేందుకు అదే యాప్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఇప్పటివరకు 3,214 ఎఫ్ఐఆర్లు నమోదు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా.. 31,428 మందిని బైండోవర్ చేసినట్లు, 902 లైసెన్స్డ్ ఆయుధాల డిపాజిట్, రూ.7.54 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్, విలువైన లోహాల స్వాధీనం చేసినట్లు రాణి కుముదిని వెల్లడించారు. నిన్న సాయంత్రం నుంచే మద్యం దుకాణాలు మూసివేశామని




ఆమె తెలిపారు. భద్రతా చర్యలలో భాగంగా 31 జిల్లాల అధికారులకు మేజిస్టేటర్ పవర్స్ ఇచ్చామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్, రెవెన్యూ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందన్నారు. ఎన్నికల ప్రచారం డా మంగళవారం సాయంత్రం 5 గంటలతో ముగిసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ, భయ భ్రాంతులు లేకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య బలోపేతంలో ఓటు కీలకమని పేర్కొంటూ, గ్రామాల భవిష్యత్తు నిర్ణయంలో ఓటు శక్తిని గుర్తించాలని ఆమె అన్నారు. అబ్జర్వర్లు, మైక్రో అబ్జర్వర్లతో ఈ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ ఎన్నికల విధుల్లో లక్ష మందికి పైగా సిబ్బంది పాల్గొనున్నారని వివరించారు. ఈ ఎన్నికల్లో ఓటర్లు 18 రకాల ఐడి కార్డులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఏ రకమైన ఐడి కార్డును పోలింగ్ బూత్ అధికారులకు చూపించిన ఓటు వేయవచ్చునన్నారు. ఇక మంగవారం నుంచి ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో వైన్ షాపులన్నీ మూసి వేసినట్లు చెప్పారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు మేజిస్ట్రియల్ పవర్స్ ఇస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్ఈసీ వివరించారు. బందోబస్తు, శాంతిభద్రతల అంశాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారని చెప్పారు. పోలింగ్ పూర్తికాగానే కౌంటింగ్ జరుగుతుందన్నారు.

# ఉస్మానియా వర్సిటీకి మహర్దశ

**మొదటి పేజీ తరువాయి**

రాష్ట్రంలో న్యాయం జరగలేదని తెలంగాణ ఉద్యమం వచ్చింది. ఉద్యమాన్ని ఉస్మానియా నుంచే విద్యార్థులు ప్రారంభించారు. గతంలో ఈ వేదిక నుంచే స్వరాష్ట్ర ఆకాంక్షను విద్యార్థులు బలంగా వినిపించారు. పోరాడి సాధించిన రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరాయా.. లేదా.. అని ఇక్కడే తెలుసుకోవాలని అనుకున్నానని అన్నారు. బుధవారం ఉస్మానియా వర్సిటీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఓయూకు రూ.1000 కోట్ల నిధులను సీఎం విడుదల చేశారు. ఈ నిధులను విద్యార్థులకు అంకితం చేశారు. అలాగే, ఓయూ అభివృద్ధికి రూ.45 లక్షల చెక్కు పూర్వ విద్యార్థులు అందజేశారు. అనంతరం ఆర్ట్స్ కాలేజీ భవనం దగ్గర 'సర్వం సిద్ధం' పేరుతో నిర్వహించిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా ఉస్మానియా యూనివర్సిటీ వినిపించిందని తెలిపారు. భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించడానికి ఓయూకు వచ్చానని వివరించారు. గతంలో ముఖ్యమంత్రులను అడ్డుకున్న చరిత్ర ఉందని ప్రస్తావించారు. మీరు ఎందుకు ఓయూకు వెళ్లే ధైర్యం చేస్తున్నారని కొంతమంది తనతో అన్నారని గుర్తుచేశారు. మీరిచ్చే సూచనలు, మేధావులు ఇచ్చే సలహాలతో ఓయూను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. విద్యార్థులకు తమ ప్రభుత్వం అండగా ఉండాలనే ఓ ఆలోచనతో ఇక్కడకు వచ్చానని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ధైర్యంతో కాదని.. విద్యార్థుల గుండెల నిండా ఉన్న అభిమానంతో ఆర్ట్స్ కాలేజీ వద్దకు వచ్చానని వ్యాఖ్యానించారు. తమ ప్రసంగాలు చదువుకొని కాదని.. తన మనసులో ఉన్నది చెప్పాలని ఇక్కడకు వచ్చానని చెప్పుకొచ్చారు. పురాతన యూనివర్సిటీలో ఉస్మానియా ఒకటని వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీకి గొప్ప చరిత్ర ఉందని అభివర్ణించారు. ఇక్కడకు రావాలంటే ధైర్యం కాదని.. అభిమానం కావాలని చెప్పుకొచ్చారు. తెలంగాణలో చదువు లేకున్నా ఆధిపత్యాన్ని సహించరని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



తెలంగాణ ప్రాంతానికి ఒక చైతన్యం, పౌరుషం ఉంది. ఎందరో ఓయూ విద్యార్థులు రాష్ట్రం కోసం ఆయుధాలతో అడవిబాట పట్టారు. గద్దర్, జార్జిరెడ్డి, పీవీ నరసింహారావు వంటి ఎంతోమంది ప్రముఖులను ఈ యూనివర్సిటీ ఇచ్చింది. బడికి వెళ్లని ఓ పేదింటి బిడ్డ అందెశ్రీ.. జయజయహే తెలంగాణ నినాదాన్ని అందించారు. సమాజానికి ఏ సమస్య వచ్చినా ఈ యూనివర్సిటీ విద్యార్థులు కదం తొక్కారు. రాష్ట్రం ఏర్పడ్డాక ఎవరి ఆస్తిలో వాటా అడగలేదు.. వలం స్వేచ్ఛ, సమాన అవకాశాలు మాత్రమే అడిగారు. మీరు ఎదిగేందుకు ఈ ప్రభుత్వం స్వేచ్ఛను ఇస్తుంది. ప్రపంచానికి మీరు ద్సిచిగా మారాలి. ఎవరి గురించీ రాజకీయ వ్యాఖ్యలు చేయాలనుకోవడం లేదు. కొందరు రెండేళ్లుగా మాట్లాడుతున్నారు. నేను గుంటూరులో చదువుకోలేదు.. గూడుపుఠాణీలు చేయలేను. గుంటూరులో చదువుకున్న వాళ్లు బెంజ్ కారులో వెళ్లి పేదరికం గురించి తెలుసుకుంటారు. గుంటూరు, పుణె, అమెరికాలో చదువుకున్నాం అని ఉపన్యాసాలు ఇవ్వడం ద్వారా ఏం చెప్పాలని అనుకుంటున్నారు? నాకు భాష సరిగా రాకపోవచ్చు.. కానీ పేదవాడిని అర్థం చేసుకునే భాష వచ్చు. పేదవాడి బిడ్డ చదువుకుంటే ఎలాంటి ప్రయోజనం ఉంటుందో నాకు తెలుసు. పేదలు, నిస్సహాయులకు అండగా ఉండేలా చర్యలు చేపడుతున్నాం. నేను ఫాంహౌస్లు కట్టించుకోలేదు.. సాధారణంగానే ఉన్నా. రాష్ట్ర ముఖ్యమంత్రిగా, మీ సోదరుడిగా ఈ ఆర్ట్స్ కాలేజీ ముందు నిలుచున్నా. చరిత్రలో సజీవంగా నిలబడే కార్యక్రమాలు చేయాలని అనుకుంటున్నా. జయజయహే తెలంగాణ గీతం, తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకున్నాం. వర్గీకరణ ద్వారా దళితుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాం. జనగణనలో కులగణన చేపట్టి వందేళ్ల సమస్యను పరిష్కరించాం. ప్రభుత్వం దగ్గర పంచేందుకు డబ్బు లేదు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామన్నారు.. గత పదేళ్లలో ఎవరికైనా ఇచ్చారా? భూములు ఉన్న ఆసాములు డా వెనుకబాటుతనంతో బాధపడు తున్నారు. దాన్ని నిర్మూలించాలంటే ప్రతి గ్రామంలో విద్యావకాశాలు పెంచాలి. నాణ్యమైన విద్య, స్కిల్స్‌ను అందించేందుకు కృషి చేస్తున్నాం. విద్య ఒక్కటే మన ఆత్మగౌరవాన్ని పెంచుతుందన్నారు.
విద్యాలయాల్లో కుల వివక్ష ఉండదదనే యంగ్ ఇండియా స్కూల్స్‌లో అందరూ కలిసి చదువుకునేలా చర్యలు చేపట్టాం. డబ్బు ఉన్నవాళ్లు ఎక్కడికి వెళ్లి అయినా చదువుకోగలరు. పేదింటి విద్యార్థులకు ఉస్మానియా యూనివర్సిటీ నాణ్యమైన విద్యను అందించాలి. మంజూరు చేసిన రూ.1000 కోట్లు డబ్బుగా కాదు.. భవిష్యత్తు తరాలకు పెట్టుబడిగా చూస్తున్నాం. ఉత్తుత్తి మాటలు చెప్పను.. మన చేనుకి చీడ పడితే ఏ మందు కొట్టాలో నాకు తెలుసు. నాకు ఇంగ్లీష్ రాదని వాళ్లు అనుకుంటున్నారు. చైనాకు డా ఆ భాష రాదు.. కానీ ఆ దేశం ప్రొడక్షన్ నిలిపివేస్తే అమెరికా డా విలవిలలాడుతుంది. భాష వలం కమ్యూనిషన్ కోసం మాత్రమే.. అది నాలెడ్జ్ కాదు. రాష్ట్రానికి ఓయూ గుండెకాయ లాంటిది. సమస్యల మీద కొట్లాడతానంటే నేను వద్దు అనను. రాజకీయ పార్టీల మోచేతినీళ్లు తాగాలని.. వాళ్ల జెండాలు మోయాలని అనుకోవద్దు. మీ స్వతంత్రతను నిలబెట్టుకోండని రేవంత్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి ప్రభుత్వం భారీగా నిధులు టాయించింది. రూ.వెయ్యి కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రూ.వెయ్యికోట్ల నిధుల విడుదల జీవోను విద్యార్థులకు అంకితం చేస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు.



## ప్రజల ఆకాంక్షల మేరకు పథకాల్లో మార్పులు, చేర్పులు

**మొదటి పేజీ తరువాయి**

తీసుకోవాల్సిన అంశాలు, అమలు ప్రణాళికపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని దిశానిర్దేశం చేశారు.
''అనంతపురం వేరుశనగ రైతులకు దేశంలోనే తొలిసారి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాం. ఆ జిల్లాలో కరవు తీర్చేందుకు ఇజ్రాయెల్ సాంకేతికతను పరిశీలించాం. రాయలసీమలో పశువులకు గడ్డి కూడా దొరకని పరిస్థితి ఉండేది. అనంతపురం జిల్లాలో నాణ్యమైన వేరుశనగ పండేలా చర్యలు చేపట్టాం. అన్నా హజారే, రాజేంద్రసింగ్ స్ఫూర్తితో జలసంరక్షణ చేపట్టాం. రాయలసీమలో ఇప్పుడు భూగర్భ జలాలు పైకి వచ్చాయి. భూగర్భజలాలు 3 మీటర్లకు చేరితే ఖర్చుపెట్టే బడ్జెట్ తగ్గుతుంది. సౌరశక్తి వినియోగించుకుంటే విద్యుత్ డిమాండ్ బాగా తగ్గుతుంది. ఈ ఏడాది కరెంట్ ఛార్జీలు పెంచం. దేశంలో ఇండస్ట్రియల్ పార్కులు ఎక్కువగా ఉన్న రాష్ట్రం మనదే'' అని చంద్రబాబు అన్నారు.

## గ్లోబల్ సమ్మిట్ పేరుతో రియల్ దోపిడీ ప్లాన్

**మొదటి పేజీ తరువాయి**

గ్లోబల్ సమ్మిట్ డా అట్టర్ ప్లాప్ షో అయ్యిందంటూ కామెంట్స్ చేశారు. పెట్టుబడుల కట్టు కథలు చెప్పి, కోట్లు ఖర్చు చేసి గ్లోబల్ సమ్మిట్‌ను అట్టర్ ఫ్లాప్ చేశారంటూ ఫైర్ అయ్యారు. గ్లోబల్ సమ్మిట్ పేరిట రియల్ ఎస్టేట్ స్కాంకు తెరతీశారంటూ మాజీ మంత్రి సంచలన ట్వీట్ చేశారు. 'విజన్ డాక్యుమెంట్‌లో విజన్ లేదు, దాన్ని చేరుకునే మిషన్ లేదు, విజన్ డాక్యుమెంట్ కాదు.. 'విజన్ లెస్' డాక్యుమెంట్. ఫ్యూర్, రేర్ అంటూ అంటున్న రేవంత్ రెడ్డి.. తెలంగాణను కొల్లగొడుతున్న చోర్. గ్లోబల్ సమ్మిట్‌లో ఎంవోయూల వెనుక చీకటి ఒప్పందాలు, అంకెల గారడీ తప్ప ప్రజలకు పనికొచ్చే పనులు ఏవీ లేవు. రెండేళ్లుగా కోట్లు ఖర్చు చేసి తిరిగిన దేశాలు, నిర్వహించిన సమ్మిట్స్ ద్వారా మొత్తం ఎన్ని కోట్ల పెట్టుబడులు వచ్చాయి? అందులో ఎన్ని కంపెనీలు గ్రౌండ్ అయ్యాయి? ఎంత మంది తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయి.. దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్. సీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి గురించి గ్లోబల్ సమ్మిట్ వేదికగా టోనీ బ్లెయిర్, సుబ్బారావు ఇచ్చిన కితాబు రేవంత్ రెడ్డికి చెంపపెట్టు. రేవంత్ రెడ్డి నిర్వహించింది గ్లోబల్ సమ్మిట్ లాగా లేదు, భూములు అమ్మకునేందుకు ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ సమ్మిట్' అంటూ హరీష్ రావు ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

## సెంట్రల్ ప్యానల్ చీఫ్‌ల ఎంపిక

పారదర్శక సంస్థలకు నియామకాలను ఖరారు చేయడానికి బుధవారం ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత హోదాలో రాహుల్ పాల్గొన్నారు. సమావేశం అనంతరం అత్యున్నత పదవులకు ప్రభుత్వం ప్రతిపాదించిన పేర్లతో విభేదిస్తున్నట్లు పేర్కొంటూ.. లిఖిత పూర్వక అసమ్మతి నోట్‌ను అందజేశారు. అయితే సెంట్రల్ ప్యానళ్ల చీఫ్‌ల ఎంపికలో షార్ట్‌లిస్ట్ చేసిన అధికారులకు సంబంధించిన వివరాలు వెల్లడించలేదు. మంగళవారం లోక్‌సభ సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ..దేశ మూలాలనే దెబ్బతీసేలా ఓటుచోరీ జరుగుతోందని, భారత ప్రజాస్వామ్యానికి భంగం కలిగేలా ఈసీని భాజపా వాడుకుంటోందని ఆరోపించిన విషయం తెలిసిందే. తన ప్రసంగానికి సంబంధించిన వీడియోను రాహుల్ బుధవారం సోషల్ మీడియాలో షేర్‌చేశారు. ఎన్నికల్లో అవకతవకలపై లోక్‌సభలో తాను కేంద్రాన్ని అడిగిన మూడు ప్రశ్నలకు సమాధానం ఒకటేనని పేర్కొన్నారు. అది ఓట్ల చోరీకి భాజపా ఎన్నికల కమిషన్‌ను ఓ సాధనంగా వాడుకోవడమేనని రాసుకొచ్చారు

## 'పూర్తి డేటాతో రండి'

ఇటీవలి పరిణామాలకు సంబంధించిన పూర్తి డేటాతో ఈ నెల 11న డీజీసీఏ కార్యాలయానికి రావాలని ఓ ప్రకటనలో తెలిపింది.
''ఇండిగో సీఈవో, సంబంధిత విభాగాల సీనియర్ అధికారులు గురువారం మధ్యాహ్నం 3 గంటలకు డీజీసీఏ కార్యాలయంలో నిర్వహించనున్న సమావేశానికి హాజరు కావాలి. ఇటీవలి అంతరాయాలకు సంబంధించిన సమగ్ర డేటా, అప్‌డేట్‌లు, పూర్తి నివేదికతో రావాలి'' అని డీజీసీఏ ఆదేశించింది. విమాన సర్వీసుల పునరుద్ధరణ; పైలట్లు, సిబ్బంది నియామకాల ప్రణాళిక; పైలట్లు, క్యాబిన్ సిబ్బంది సంఖ్య వివరాలు; రద్దయిన విమానాల సంఖ్య; రీఫండ్‌లు తదితర పూర్తి సమాచారాన్ని అందజేయాలని సూచించింది.
ఇండిగో వ్యవహారంపై దర్యాప్తు కోసం డీజీసీఏ ఇప్పటికే నలుగురు సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఇటీవలి అంతరాయాలకు దారితీసిన కారణాలను గుర్తించడంతోపాటు భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఈ కమిటీ సిఫార్సులు చేయనుంది. కమిటీ నివేదిక ఆధారంగా తగు చర్యలు తీసుకుంటామని పౌర విమానయాన శాఖ ఇప్పటికే వెల్లడించింది. డీజీసీఏ ఇప్పటికే ఓసారి ఇండిగో సీఈవోకు షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ తీసుకుంది. కచ్చితమైన కారణాలను గుర్తించేందుకు మరికొంత సమయం కావాలని విమానయాన సంస్థ కోరింది.



## యూనివర్సిటీల్లో 'ఇంక్యూబేషన్' సెంటర్లు

**మొదటి పేజీ తరువాయి**

సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు వినూత్న పరిష్కారాలు అందిస్తూ... కొత్త ఉద్యోగాలను సృష్టించే 'ఎకనామిక్ ఇంజిన్స్'గా చూస్తున్నామన్నారు. 2024 లో ఇక్కడి స్టార్టప్‌లు 571 మిలియన్ డాలర్ల నిధులను సమీకరించాయన్నారు. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఇది 160 శాతం అధికమని వివరించారు. ముఖ్యంగా హెల్త్ టెక్ రంగంలో 2,139 శాతం వృద్ధి నమోదయ్యిందన్నారు. మహిళా నేతృత్వంలోని స్టార్టప్‌లలో హైదరాబాద్ దేశంలోనే ఆరో స్థానంలో ఉందన్నారు. 531 వుమెన్ లెడ్ స్టార్టప్ లు 417 మిలియన్ డాలర్ల నిధులను సమీకరించాయన్నారు. ఇవి కేవలం గణాంకాలు మాత్రమే కాదని, తమ ప్రభుత్వ పనితీరుకు, ప్రగతిశీల విధానాలకు నిలువెత్తు నిదర్శనమన్నారు. తమ ప్రభుత్వం టెక్నాలజీని కేవలం టూల్ గా మాత్రమే చూడటం లేదని, ఒక సమానత్వ సాధనంగా చూస్తోందన్నారు. టెక్నాలజీ ఫలాలను రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ అందేలా చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. స్టార్టప్ లు, కొత్త ఆలోచనలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు రూ.వేయి కోట్లతో 'ఫండ్ ఆఫ్ ఫండ్'ను అందుబాటులోకి తెస్తామన్నారు. కొత్త ఆలోచనలకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని యువ ఆవిష్కర్తలకు హామీ ఇచ్చారు.

## దీపావళికి యునెస్కో గుర్తింపు

దిల్లీలోని ఎర్రకోట వద్ద నిర్వహించిన సమావేశంలో యునెస్కో ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో భారత్‌కు చెందిన 15 అంశాలు యునెస్కో వారసత్వ గుర్తింపు పొందాయి. వీటిలో కుంభమేళా, కోల్‌కతా దుర్గా పూజ, గర్బా నృత్యం, యోగా, వేద పఠన సంప్రదాయం, రామాయణ గాథను ప్రదర్శించే రామ్‌లీల మొదలైనవి ఉన్నాయి. వీటిని రక్షించుకోవాల్సి ఉందని యునెస్కో ప్రతినిధులు వెల్లడించారు. యునెస్కో 20వ సదస్సు ఈనెల 13 వరకూ దిల్లీలోని ఎర్రకోటలో జరుగుతోంది. యునెస్కో ఇన్‌టాంజిబుల్ కల్చరల్ హెరిటేజ్ సమావేశం భారత్‌లో జరగడం ఇదే తొలిసారి. యునెస్కో గుర్తింపు కోసం 80 దేశాలు సమర్పించిన 67 ప్రతిపాదనలను కమిటీ పరిశీలిస్తోంది. ఈ సదస్సులో పాల్గొనేందుకు వందల మంది ప్రతినిధులు వచ్చారు.




# నైపుణ్యాలు పెంచుకుంటేనే భవిష్యత్

## యువతకు సూచించిన మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, డిసెంబర్ 10 (నినాదం):** భవిష్యత్ అవసరాలకు తగిన నైపుణ్యాలు పెంచుకోగలిగితేనే యువత తాము కోరుకున్న ఉద్యోగాలను పొందగలుగుతారని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచించారు. కాలానుగుణంగా ఎదురయ్యే సవాళ్లను అధిగమించిన వారే తమ వృత్తులో నిలదొక్కుకోగలుతారని అన్నారు. బుధవారం నాడు టీ–వర్క్స్ ప్రాంగణంలో 'పాత్ వే టు తైవాన్' పేరుతో జరిగిన తైవాన్ లో ఉద్యోగాల కల్పనకు జరిగిన మొదటి రౌండ్ ఇంటర్వ్యూల కార్యక్రమాన్ని శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా టీ– వర్క్స్ సిఇఓ జోగిందర్ తనికెళ్ల, తైవాన్ ప్రభుత్వ సంస్థ టేలెంట్ తైవాన్ ప్రతినిధి ఈడెన్ లియెన్ లు మంత్రి సమక్షంలో ఉద్యోగాల కల్పన, ఉన్నత విద్యా కార్యక్రమాలకు సంబంధించిన అవగాహన ఒప్పందం( ఎంఓయు) పై సంతకాలు చేసారు. తైవాన్ కు చెందిన రియల్ టెక్, లాజిటెక్, మీడియాటెక్, విస్ట్రాన్, హిమాక్స్, కౌపాంగ్, ఐటిఆర్ ఐ దీని కోసం ముందుకొచ్చాయి. ఈ ప్రోగ్రాం ద్వారా ఇక్కడి విద్యార్థులను తైవాన్ కంపెనీలు మొదటి రౌండ్ ప్రాథమిక ఎంపిక ప్రక్రియ పూర్తి



చేసుకుని తదుపరి దశలో తైవాన్ ను ఆహ్వానిస్తాయి. మొదటి విడతగా 20 ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థులు తొలిదశ ఇంటర్వ్యూల కోసం హాజరయ్యారు. తైవాన్ కంపెనీలు ప్రతిభావంతుల వేటలో దేశం మొత్తం మీద తెలంగాణాను ఎంపిక చేసుకున్నందుకు శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలిపారు. తొలిదశ ఇంటర్వ్యూలు పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆరు నెలల పాటు ఇక్కడ (చైనీస్) మాండరిన్ భాషను నేర్చుకోవాల్సి ఉంటుంది. ఆతర్వాత మాండరిన్ భాష, సాంకేతిక పరిజ్ఞానాల ఆధారంగా తుది ఎంపిక జరుగుతుంది. ఎంపికైన విద్యార్థులకు తైవాన్ లో ఉద్యోగావకాశాలు కల్పిస్తారని ఆయన తెలిపారు. దీని కోసం 8 తైవాన్ కంపెనీలు ఇక్కడికి వచ్చినట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్ చల్లవర్ తమ పరివర్తన్ ఫండ్ కింద టీ–వర్క్స్ ఫౌండేషన్ కు రూ.1.5 కోట్ల నిధులను సమకూర్చనున్నట్టు శ్రీధర్ బాబు సమక్షంలో ప్రకటించారు. దీనిని పర్యావరణ అనుకూల విధానాల్లో వస్తూత్పత్తి, ఆవిష్కరణలు చేసే అంకుర సంస్థలకు సహాయనిధిగా అందజేస్తారు. కేవలం 2.2 కోట్ల జనాభా ఉన్న తైవాన్ చిప్ ల తయారీ, టెక్నాలజీ రంగాల్లో ప్రపంచమంతా ఆధారపడే స్థాయికి ఎదిగింది. భవిష్యత్తు టెక్నాలజీల గురించి తైవాన్ ముందు చూపు, శ్రమించే తత్వాన్ని తెలంగాణా యువత ఆదర్శంగా తీసుకోవాలని శ్రీధర్ బాబు సూచించారు. ప్రపంచ అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా అనువర్తనం చెందడం వల్లే తైవాన్ కు ఇదంతా సాధ్యమైందని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో తైవానీస్ యూనివర్సిటీలు తమ విద్యాసంస్థల ప్రాముఖ్యతను వివరించే స్టాళ్లను ఏర్పాటు చేసాయి. 12 వ తరగతి, డిగ్రీలు పూర్తి చేసిన విద్యార్థులు తమ యూనివర్సిటీల్లో చేరితే వారికి ఉద్యోగావకాశాలు పెరుగుతాయని యూనివర్సిటీల ప్రతినిధులు వివరించారు.కార్యక్రమంలో టీ హబ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లెఫ్టినెంట్ కల్నల్ టి.ఎం. ప్రవీణ్ కుమార్, తైవాన్ ప్రభుత్వ సంస్థ టేలెంట్ తైవాన్ సిఇఓ జోనాథన్ లియావో, ప్రతినిధులు టెర్రా లిన్, ఇడెన్ లియెన్, హైదరాబాద్ ఐఐటీ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొ. శివరామ కృష్ణ వంజరి తదితరులు పాల్గొన్నారు.

## మీ డబ్బు.. మీ హక్కు

**మొదటి పేజీ తరువాయి**

కోట్లు క్లెయిమ్ చేయ కుండా ఉన్నాయని చెప్పారు. ఇటువంటి ఆస్తుల గురించి తెలుసుకునేందుకు సంబంధిత వెబ్‌సైట్లను ఆయన పంచుకున్నారు. ప్రతి పౌరుడు తనకు చెందిన సొమ్మును తిరిగి పొందేందు ఈ మూమెంట్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. మర్చిపోయిన ఆస్తులను కొత్త అవకాశంగా మార్చుకోండి. ఈ మూమెంట్‌లో భాగం కండి. ఈ ఆస్తుల వివరాలు ప్రజలను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఏదిఏమైనప్పటికీ.. ఇవన్నీ ఎన్నో కుటుంబాలు కష్టపడి డబెట్టిన పొదుపు, పెట్టుబడులను సూచిస్తున్నాయని ప్రధాని తన పోస్టులో రాసుకొచ్చారు. ఇప్పటి రూ.2వేల కోట్ల విలువైన ఆర్థిక ఆస్తులను ఈ ఏడాది అక్టోబరు, నవంబరుల్లో అర్హులైన హక్కుదార్లకు అందించామని చెప్పారు. అనేక కారణాల వల్ల క్లెయిమ్ చేసుకోకుండా ఉన్న బ్యాంకు డిపాజిట్లు, బీమా, డివిడెండ్లు, షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, పింఛన్ లాంటి ఆర్థిక ఆస్తులను సంబంధిత హక్కుదారులకు, చట్టబద్ధ వారసులకు అందించాలన్న లక్ష్యంతో 'యువర్ మనీ, యువర్ రైట్' కార్యక్రమాన్ని అక్టోబరు 4న దేశవ్యాప్తంగా ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులోభాగంగా ప్రజాప్రతినిధులు, జిల్లా పాలనా అధికారులు, ఆర్థిక సేవల అధికారులతో అక్టోబరు నుంచి డిసెంబరు 5 వరకు 477 జిల్లాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి.. ప్రజలకు అవగాహన కల్పించినట్లు రాజ్యసభలో ◌ంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీ ఇప్పటి వెల్లడించారు. ఆర్థిక సంస్థల్లో ఉండిపోయిన తమ ఆర్థిక ఆస్తులను పొందేందుకు అనుసరించాల్సిన విధివిధానాలను తెలిపి, సందేహాలను పరిష్కరించడంతో పాటు పలు అంశాలపై అవగాహన కల్పించే విషయాలను ప్రధాన ప్రాంతీయభాషల్లోనే అందించామని వెల్లడించారు. తక్కువ సమయం నిడివితో వీడియో సందేశాల ద్వారా విస్తృతంగా ప్రచారం కల్పించామని మంత్రి తెలిపారు. ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్ఆర్‌డీఏ, ఐఈపీఎఫ్ఏ లాంటి ఆర్థిక రంగ నియంత్రణ సంస్థలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నాయని వివరించారు. ప్రజలు తమ అన్‌క్లెయిమ్డ్ ఆర్థిక ఆస్తులను కనుగొనడంలో ఆర్‌బీఐ 'ఉద్గమ్', ఐఆర్‌డీఏఐ 'బీమా భరోసా', సెబీ 'మిత్రా' సమర్థంగా ఉపయోగపడుతున్నాయని మంత్రి తెలిపారు.

## గ్లోబల్ సమ్మిట్‌తో ఊహించని పెట్టుబడులు

**మొదటి పేజీ తరువాయి**

తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ము తమకు మాత్రమే ఉందని పేర్కొన్నారు. శ్వేతపత్రం అంటే బీఆర్ఎస్కు భయమని ఎద్దేవా చేశారు మహేశ్ కుమార్ గౌడ్. ఫ్యూచర్ సిటీ భవిష్యత్‌లో గొప్పగా ఉంటుందని తెలిపారు. త్వరలో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్‌లు భర్తీ చేస్తామని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. టీపీసీసీ నియామకం జరిగిన రోజే డీసీసీలతో మినహా అన్ని పోస్టులు రద్దు అవుతాయని తెలిపారు. ఈనెల చివరి నాటికి కార్పొరేషన్ చైర్మన్‌లు, డైరెక్టర్ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పుకొచ్చారు. లంబాడాలకు నాలుగు జిల్లాలకు అధ్యక్షులను నియమించామని తెలిపారు. ఎస్టీలకు కాంగ్రెస్ పార్టీలో తగిన ప్రాధాన్యం ఉంటుందని వివరించారు. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్ చూడలేక మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. లావాదేవీలలో భాగంగానే కవిత – బీఆర్ఎస్ నేతల మధ్య విమర్శలు చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కవిత కారణంగా బీఆర్ఎస్ కబ్జాలు అన్ని బయటకు వస్తున్నాయని విమర్శించారు. కవిత ఆరోపణలపై విచారణ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తాను టీపీసీసీగా చాలా సంతృప్తిగా ఉన్నానని స్పష్టం చేశారు. ఆర్గనైజేషన్ అంటే తనకు ఇష్టమని చెప్పుకొచ్చారు. మీడియాలోనే తనకు డిప్యూటీ సీఎం పదవి ఇస్తున్నారని చెబుతున్నారని.. అప్పుడే మంత్రి పదవి ఇస్తున్నారంటూ డా ఊహాగానాలు వస్తున్నాయని తెలిపారు. లోక్‌సభలో ప్రియాంక గాంధీ చాలా బాగా మాట్లాడారని ప్రశంసించారు మహేశ్ కుమార్ గౌడ్. పశ్చిమ బెంగాల్ ఎలక్షన్ కోసం వందేమాతరాన్ని బీజేపీ తెరపైకి తెచ్చిందని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జవాహర్ లాల్ నెహ్రూను విమర్శిస్తూ జీవితంలో అతిపెద్ద పొరపాటు చేశారని మండిపడ్డారు. నెహ్రూ వల్లే దేశం వెనకబడిందని బీజేపీ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి సీఆర్ ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వెళ్లాలంటే బయపడ్డారని ఎద్దేవా చేశారు. 1965లో ఇందిరాగాంధీ ఆర్ట్స్ కాలేజీకి వచ్చారని... 60 సంవత్సరాల తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి ఆర్ట్స్ కాలేజీకి వెళ్లడం చరిత్రగా నిలిచిందని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## సీఎం సహాయనిధి పంపిణీలో కొత్త రికార్డు

**మొదటి పేజీ తరువాయి**

లబ్దిదారులకు రూ.1,685.79 కోట్ల సహాయం అందజేశారు. గతంలో 2014 నుంచి 2024 వరకు సంవత్సరానికి సగటున రూ.450 కోట్లు మాత్రమే సహాయ నిధి ద్వారా పంపిణీ కాగా, ప్రస్తుత ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో సగటున సంవత్సరానికి రూ.850 కోట్ల మేర నిధులు వెచ్చించడం గమనార్హం.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలకు రెండు విధాలుగా వైద్య సహాయం అందుతోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స కోసం ముందుగానే ఖర్చు భరించే లెటర్ ఆఫ్ క్రెడిట్ విధానం ద్వారా 27,421 మంది లబ్దిదారులకు రూ.533.69 కోట్ల సహాయం అందింది. నిమ్స్, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి, ప్రభుత్వ ఈఎన్‌టీ ఆసుపత్రి వంటి వైద్య ◌ంద్రాల్లో ఈ సహాయం నేరుగా చికిత్స ఖర్చులకు ఉపయోగపడింది. మరోవైపు ప్రైవేటు లేదా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారు ఖర్చులు చెల్లించిన అనంతరం తిరిగి పొందే రీయింబర్స్‌మెంట్ విధానం ద్వారా 3,48,952 మందికి రూ.1,152.10 కోట్లు అందజేశారు. ప్రజలు ఆర్థిక భారం లేకుండా నాణ్యమైన వైద్యం పొందేలా ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. ముఖ్యంగా నిమ్స్‌లో ఎక్కువగా లెటర్ ఆఫ్ క్రెడిట్ సులు మంజూరవడం ద్వారా పేదలకు అత్యాధునిక చికిత్స అందుబాటులోకి వచ్చింది. ఈ మొత్తం ప్రక్రియలో దళారీల పాత్ర లేకుండా దరఖాస్తులను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో స్వీకరిస్తున్నారు. ఆధార్ ధృవీకరణ తర్వాత లబ్ధిదారుడి పేరు, బ్యాంక్ ఖాతా వివరాలతో చెక్కులు జారీ చేస్తుండటంతో పారదర్శకత మరింత పెరిగింది.తెలంగాణ రాష్ట్ర నివాసితులు, సాధారణంగా సంవత్సరానికి రూ.1.60 లక్షల లోపు కుటుంబ ఆదాయం ఉన్నవారు ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్హులు. ప్రజాప్రతినిధుల సిఫారసుతో అధికారిక అఫీషియల్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ఆరోగ్యశ్రీ పథకానికి అదనంగా పనిచేస్తున్న ఈ సహాయ నిధి, అనారోగ్యం కారణంగా ఆర్థికంగా కుంగిపోయే కుటుంబాలకు పెద్ద భరోసాగా మారింది. గతంతో పోలిస్తే నాలుగింతల స్థాయిలో నిధులు వెచ్చించడం ద్వారా ప్రజల ఆరోగ్యం ప్రభుత్వం కోసం ఎంత కీలకమో ఈ గణాంకాలే స్పష్టంగా చూపిస్తున్నాయి.

## వెండి బంగారమవుతోంది

**మొదటి పేజీ తరువాయి**

దీన్ని అనుసరించి దేశీయంగానూ వెండి ధర భారీగా పెరిగింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం రూ.1.92 లక్షలు పలుకుతోంది. సరిగ్గా ఏడాదిక్రితం తొలిసారి రూ.లక్ష మార్కును దాటిన వెండి.. ఇప్పుడు రూ.2 లక్షల మార్కు దిశగా దూసుకెళుతోంది. అంతర్జాతీయ విపణిలో గత కొన్ని రోజులుగా 50 డాలర్లు పైన ట్రేడయిన వెండి ఒక్కసారిగా దాదాపు 5 శాతం మేర పెరిగింది. అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు, సరఫరాలో అంతరాలు దీనికి కారణమని అనలిస్టులు పేర్కొంటు న్నారు. ఫెడ్ వడ్డీ రేట్లను పావు శాతం మేర తగ్గిస్తుందన్న అంచనాలు ఈసారి బలంగా ఉన్నాయి. రేట్ల కోత చేపట్టినప్పుడు సాధారణంగా బంగారం, వెండి వంటి లోహాలకు డిమాండ్ పెరుగుతుంది. వడ్డీ రేట్ల కోత ప్రకటించాక వీటి రేట్లు మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఒకప్పుడు వలం ఇంట్లో వస్తువులు, ఆభరణాలకు మాత్రమే వెండిని వినియోగించేవారు. కానీ, పారిశ్రామికంగానూ వెండి అవసరం పెరుగుతుండడంతో దీనికి డిమాండ్ ఏర్పడింది. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, సోలార్ ప్యానెల్స్, ఈవీ కాంపోనెంట్స్‌లో దీని వినియోగం పెరిగింది. అవసరాలకు అనుగుణంగా వెండి ఉత్పత్తి పెరగకపోవడంతో ఈ లోహానికి డిమాండ్ ఏర్పడింది. ఈ క్రమంలోనే గతంలో బంగారం ధర 59 శాతం మేర పెరగ్గా.. వెండి ధర ఏకంగా 107 శాతం మేర పైకెగిసింది. ఇక హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి కిలో వెండి రూ.1.92 లక్షల వద్ద ఉంది. 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1.32 లక్షలు పలుకుతుండగా.. ఆర్నమెంట్‌కు వినియోగించే 22 క్యారెట్ల పసిడి ధర రూ.1.20 లక్షల వద్ద ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ఔన్సు 4,207 డాలర్ల వద్ద ట్రేడవుతోండగా.. వెండి ఔన్సు 61.49 డాలర్లు వద్ద కొనసాగుతోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో వెండి, బంగారానికి డిమాండ్ కొనసాగుతోంది. వెండి రికార్డు గరిష్టాలకు చేరుకుంది.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE – CUM- CHIEF JUDICIAL MAGISTRATE, AT MALKAJGIRI**
**S.O.P. No. 44 OF 2025**

Between:
**RV Sai Jyothi** .. Petitioners
**And**
**1. Aviva Life Insurance Company India Limited**, Represented by its Authorised Officer, # Office Premises No. 6/3/907 to 912, Ist Floor, Challa Chambers, Kapadia Lane, Raj Bhavan Road, Somajiguda, Hyderabad-500082.
**2. All Concerned** .... Respondents
To,
**All Concerned ...R2**

Take notice that the petitioners filed the above SOP seeking Succession Certificate declaring the petitioners as the only surviving legal heirs to the Late RV Mohan Rao (father), who died on 14.02.2024 and Late Smt. RV Nagamani Rajendra(mother) who died on 28.02.2024 as entitled to succeed to the Life Insurance claim sum amount of Rs. 20,00,000/- (Rupees twenty lakh) together with followed by admissible interest which stood in the name of Smt Venkata Nagamani Rajendra, Vide Policy No. **10506703**, stood with the **"Aviva Life Insurance Company India Limited"** together with constitutional benefits. The hon'ble court directed the petitioners to take out publication to serve notice against all concerned for appearance on **29.12.2025 at 10:30 am** either in person or through counsel, duly instructed, who are interested to oppose or support the claim of the petitioners else, the matter will be heard on merits and decided based on the material available on record.

**( BY ORDER OF THE COURT )**
**M/s CHINDAM MALLESH**
**B. VIKRAM, Advocates,**
**Hyderabad. Cell: 9701495396**

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT AT: KUSHAIGUDA**
**OS. 605 Of 2025**

Between:-
Sistla Bhavani Jyothi Shastry and others ...**Plaintiffs**
**And**
1.The Tahsildar,Uppal Tahsildar Office, Medchal Malkajgiri District.
2. All Concerned ...**Defendants**

**Sir/Madam,**
Whereas the above named Plaintiffs have filed the above suit seeking the declaration as legal heirs of Late Shashidher Shastry Sistla who died on 12.01.2025. Therefore, all concerned are hereby requested to appear before the Hon'ble court at 10.30 A.M. on 16-12-2025 either in person or through Counsel duly instructed if you have any objection. Otherwise the matter will be heard and decided ex-parte in your absence.

All that Piece and Parcel Plot No. 146, H.No; 17-127/146, in Sy. No's. 817 to 822&824 to 826, admeasuring 244 Sq yards or 204 sq.mts, situated at Raghavendra Nagar Colony, Uppal Kalan Village, Uppal Mandal and Municipality, Uppal, Medchal Malkajgiri District, Telangana and Bounded by:- NORTH: 20" Wide Road, SOUTH: H.No. 17-128/C, on plot No.145, EAST : 25" Wide Road..., WEST : H.No. 17-127/C, on plot No.136

**(By order of the Court)**
**M/s BA-LAW & ASSOCIATES**
**M Balasubramanyam**
(Advocate)
Flat No.301, Vishnu Nest Apartments, VIP Hills Colony, Image garden road, Opp. Image gardens, Madhapur-81
Ph No- 9618809091

# ఓయూలో 70 ఏళ్ల బస్తీల సమస్యలు సీఎం దృష్టికి

**తార్నాక అభివృద్ధికి రూ.25 కోట్ల బడ్జెట్ డిమాండ్**
**డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి**



హైదరాబాద్, (నినాదం): బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు శోభన్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి యూనివర్సిటీలో ఘనంగా స్వాగతించి వేదికపైకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, తార్నాక డివిజన్ ప్రజల తరఫున పలు కీలక సమస్యలపై ముఖ్యమంత్రికి సమగ్రంగా వివరించి, వాటి పరిష్కారానికి సంబంధించిన విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో గత 70 ఏళ్లలో సుమారు తొమ్మిది బస్తీల్లో వేలాది కుటుంబాలు నివసిస్తూ వస్తున్నాయని తెలిపారు. సుమారు 90 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ బస్తీలు, మౌలిక సదుపాయాల లేమి, గత ప్రభుత్వాల నిర్లక్ష్యం, యూనివర్సిటీ యాజమాన్యం అవసరమైన సౌకర్యాలను నిలిపివేయడం వంటి కారణాల వల్ల తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, ఆయా బస్తీల ప్రజలకు శాశ్వత పునరావాసం కల్పించే దిశగా ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోనే 20ఎకరాల భూమిని కేటాయించి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రిని వినయపూర్వకంగా కోరారు. ఈ ప్రతిపాదన అమలుతో యూనివర్సిటీ యాజమాన్యానికి సుమారు 70 ఎకరాల భూమి స్వేచ్ఛగా లభిస్తుందని, ఇది పరస్పర ప్రయోజనకరమన్నారు. అలాగే, గత ఎంపీ ఎన్నికల సందర్భంగా మాణికేశ్వరనగర్‌లో 50 పడకల ఆస్పత్రి నిర్మాణానికి హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆ హామీ మేరకు ఆస్పత్రి నిర్మాణ ప్రతిపాదనను తక్షణమే మంజూరు చేయాలని కోరారు. తార్నాక డివిజన్ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధచూపాలని, రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు, పార్కులు తదితర మౌలిక వసతుల అభివృద్ధి కోసం రూ.25 కోట్ల ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని ముఖ్యమంత్రివర్యులను విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి, ఈ అంశాలపై వెంటనే వైస్ ఛాన్సలర్‌తో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda**
**బ్యాంక్ ఆఫ్ బరోడా**
ప్రాంతీయ కార్యాలయం: 3-6-262/6, 3వ అంతస్తు, తిరుమల ఎస్టేట్, హిమాయత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500029.

**బంగారం వేలము ప్రకటన**

దిగువ తెలిపిన రుణ గ్రహీతలకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా, మీ మీ లోన్ ఖాతాలలో గల బకాయిలను సకాలంలో చెల్లించడంలో మీరు విఫలమయ్యారు. ఈ విషయమై పోస్ట్ ద్వారా మీకు పంపిన నోటీసులు మీకు అందినవి/బ్యాంకుకు తిరిగి పంపబడినాయి. కనుక, మీరు మీ రుణ ఖాతాలలోని బకాయిలు మరియు ఇతర సంబంధిత ఛార్జీలను తక్షణమే చెల్లించి, తాకట్టు పెట్టిన భద్రతా ఆస్తులను **28.12.2025 (తేది)**న లేదా ఆలోగా విడిపించుకోవలసిందిగా విజ్ఞప్తి. తదుపరి ఎటువంటి నోటీసు లేకుండా, బ్యాంకు విచక్షణ మేరకు నిర్దేశించిన **తేది 29.12.2025న (ఉ. 11.00 గం॥లకు)** లేదా ఆ తరువాత ఏదైనా అనుకూలమైన తేదీన బ్యాంకు కార్యాలయ ప్రాంగణంలో బహిరంగ వేలం ద్వారా ఆ భద్రతా ఆస్తులను రుణగ్రహీతల యొక్క ఖర్చులపై విక్రయించడం జరుగుతుందని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణము తేది | రుణము నంబరు | రుణగ్రహీత పేరు మరియు చిరునామా | వేలం ప్రదేశం (బ్రాంచ్ చిరునామా మరియు ఫోన్ నెంబరు |
|---|---|---|---|---|
| 1. | 01-06-2023<br>19-06-2023 | 75780600002996<br>75780600003048 | శ్రీ రమేష్ వాద్యా, నివాసం: ఇంటి నెం. 8 2 293 82, బిబిఎన్ 5, బద్దం బాల్‌రెడ్డి నగర్, ఫిలింనగర్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ 500096. | ఫిల్మ్ నగర్ బ్రాంచ్ ఇంటి నెం. ఎ-33, ఫిల్మ్ నగర్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్-500096. ఫోన్ నెం. 7000573131 VJJUBI@bankofbaroda.com |
| 2. | 07-07-2024 | 75540600004555 | శ్రీ కె హరికాంత్, నివాసం: ఇంటి నెం. 12-1-649, గాంధీ విగ్రహం దగ్గర, ఆసిఫ్ నగర్, హైదరాబాద్ 500028. | విజయనగర్ బ్రాంచ్ ఇంటి నెం. 10/3/677, పోస్టాఫీస్ ఎదురుగా, హైదరాబాద్-500057. ఫోన్ నెం. 7581925510 VJVCHY@bankofbaroda.com |
| 3. | 19-01-2023 | 75540600002941 | శ్రీమతి జొన్నాడ శోభ, నివాసం: ఇంటి నెం. 3-2-89/ఎ, హైదర్‌గూడ, హనుమాన్ టెంపుల్, హైదరాబాద్ 500048. | |
| 4. | 25-09-2024 | 09390600005114 | శ్రీ అంబ్లేకర్ కమలాకర్, నివాసం: 23-6-120, షాలిబండ, హరి బౌలి, కమాన్ షాలిబండ, హైదరాబాద్- 500053. | చార్మినార్ బ్రాంచ్ ఇంటి నెం. 22-7-294, పోస్టాఫీసు నిజాంబాగ్, జూబ్లీ దేవాన్ దేవ్డీ దగ్గర, చార్మినార్, హైదరాబాద్-500002. ఫోన్ నెం. 7993316541 CHARMI@bankofbaroda.com |
| 5. | 23-04-2024 | 09390600004750 | శ్రీ మొహమ్మద్ అబ్దుర్ రహీం, నివాసం: ఇంటి నెం. 18 12 419 522, హఫీజ్ బాబా నగర్, హైదరాబాద్-500058. | |
| 6. | 07-12-2024 | 05110600004199 | శ్రీమతి సుబ్బరాయుడు మీనాక్షి కేరాఫ్ సుబ్బరాయుడు గంధరోల్లు, నివాసం: 4-1-196, 2వ అంతస్తు, హనుమాన్ టెక్డి, హైదరాబాద్ జిపి, తురుబ్ బజార్, నాంపల్లి, హైదరాబాద్-500001. | అబిడ్స్ మెయిన్ బ్రాంచ్ ఇంటి నెం. 1/4/1936, సర్కిల్, హనుమాన్ టెక్డి, జయ ఇంటర్నేషనల్ హోటల్ పక్కన, అబిడ్స్, హైదరాబాద్-500001. ఫోన్ నెం. 7349457779 HYDERA@bankofbaroda.com |
| 7. | 07-12-2024 | 05110600004138 | శ్రీ జి సుబ్బరాయుడు, నివాసం: 5 4 790, ఎకె 1, నాంపల్లి, అబిడ్స్, హైదరాబాద్-500001. | |

తేది: 10.12.2025,
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

**बैंक ऑफ़ इंडिया Bank of India BOI**
**లింగంపల్లి బ్రాంచ్**
ప్లాట్ నెం. 10, మారీగోల్డ్, హుడా ట్రేడ్ సెంటర్, నల్లగండ్ల రోడ్డు, లింగంపల్లి, హైదరాబాద్-500019, ఫోన్ నెం. 040-23032689, ఇ-మెయిల్: Lingampally.Telangana@bankofindia.co.in

**Ref. No.: LMP: ADV:2025-26: 234** **Date: 27.11.2025**

**రీకాల్ నోటీసు**

**దిగువవారికి,**
**శ్రీమతి టి. దుర్గ**, డి.నెం. 20-1935, పాపిరెడ్డి కాలనీ, పాఠశాల దగ్గర, లింగంపల్లి, రంగారెడ్డి, తెలంగాణ-500019.
**మేడమ్ గారికి,**
మీ బంగారం రుణ ఖాతా నెం. **565377610004549**
మంజూరైన మొత్తం: **రూ. 50,000/-**
తేదీ నాటికి రావలసిన బకాయి: **రూ. 53,037.37** (ప్లస్ లెక్కించని వడ్డీ చార్జీలు అదనము)
బంగారు ఆభరణములు/నగలు/కాయిన్స్‌ల తనఖాకు సంబంధించి తేది: 14.06.2024న మా బ్రాంచ్ ద్వారా మీకు మంజూరైన మొత్తం రూ. 50,000/- (రూపాయలు యాభై వేలు మాత్రమే)గా గమనించగలరు.
**తనఖా పెట్టిన ఆభరణముల వివరణ:**

| ఆభరణముల వివరణ | గరిష్ట బరువు |
|---|---|
| హారము-1 | 18.60 గ్రాములు |

మీఖాతాలో పైన తెలిపిన రుణము మరియు వడ్డీకి సంబంధించి **రూ. 53,037.37** (ప్లస్ వడ్డీ మరియు చార్జీలు) లతో ప్రస్తుతం చెల్లించవలసియున్నది. కావున **12.12.2025**న లేదా ఆలోగా బ్యాంకు బకాయిలు తిరిగి చెల్లించమని కోరుతూ, విఫలమైనచో తనఖా పెట్టిన ఆభరణములు/ నగలు/కాయిన్స్ లేదా వాటికి సరిపడ విభాగములతో బ్యాంకు వారి బకాయిలు తీర్చుకొనుటకు వాటిని అమ్మబడును మరియు సేల్ ప్రొసీడ్స్ ద్వారా ధరలు/అనుషంగిక ఖర్చులు లేదా అమ్మకం జరుపుటకు అయిన వ్యయములతో వాటిని మినహాయించగా ఇంకనూ బ్యాంకు వారికి మీ నుండి రావలసిన బకాయిలు మినహాయించినచో ఇంకనూ మీరు చెల్లించవలసిన మొత్తములు ఏవైన ఉన్నచో బ్యాంకు వారు వాటిని వసూలు చేయబడును. ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా తేది: **20.01.2026**న లేదా ఏదైన ఇతర తేదీన సదరు ప్రయోజనార్ధం నిర్ణయించినచో అట్టి తేదీన బ్యాంకు ద్వారా బంగారు నగలు/ కాయిన్స్/ఆభరణములను అమ్మబడును.

తేది: 10.12.2025
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ ఇండియా

**बैंक ऑफ़ इंडिया Bank of India BOI**
**లింగంపల్లి బ్రాంచ్**
ప్లాట్ నెం. 10, మారీగోల్డ్, హుడా ట్రేడ్ సెంటర్, నల్లగండ్ల రోడ్డు, లింగంపల్లి, హైదరాబాద్-500019, ఫోన్ నెం. 040-23032689, ఇ-మెయిల్: Lingampally.Telangana@bankofindia.co.in

**Ref. No.: LMP: ADV:2025-26: 237** **Date: 27.11.2025**

**రీకాల్ నోటీసు**

**దిగువవారికి,**
శ్రీమతి శివంగి కుమారి రజాక్, ఇంటి నెం. 18/12, జుగసలై, డిస్పెన్సరీ రోడ్డు, గురుద్వార దగ్గర, జంషెడ్‌పూర్, జార్ఖండ్-831006.
**మేడమ్ గారికి,**
మీ బంగారం రుణ ఖాతా నెం. 565377610004087
మంజూరైన మొత్తం: **రూ. 72,000/-**
తేదీ నాటికి రావలసిన బకాయి: **రూ. 79,969/-** (ప్లస్ లెక్కించని వడ్డీ చార్జీలు అదనము)
బంగారు ఆభరణములు/నగలు/కాయిన్స్‌ల తనఖాకు సంబంధించి తేది: 19.03.2024న మా బ్రాంచ్ ద్వారా మీకు మంజూరైన మొత్తం రూ. 72,000/- (రూపాయలు డెబ్బై రెండు వేలు మాత్రమే)గా గమనించగలరు.
**తనఖా పెట్టిన ఆభరణముల వివరణ:**

| ఆభరణముల వివరణ | గరిష్ట బరువు |
|---|---|
| టాప్స్: 2, గాజులు: 2, రింగు: 1 | 28.30 గ్రాములు |

మీఖాతాలో పైన తెలిపిన రుణము మరియు వడ్డీకి సంబంధించి **రూ. 79,969/-** (ప్లస్ వడ్డీ మరియు చార్జీలు) లతో ప్రస్తుతం చెల్లించవలసియున్నది. కావున **12.12.2025**న లేదా ఆలోగా బ్యాంకు బకాయిలు తిరిగి చెల్లించమని కోరుతూ, విఫలమైనచో తనఖా పెట్టిన ఆభరణములు/నగలు/కాయిన్స్ లేదా వాటికి సరిపడ విభాగములతో బ్యాంకు వారి బకాయిలు తీర్చుకొనుటకు వాటిని అమ్మబడును మరియు సేల్ ప్రొసీడ్స్ ద్వారా ధరలు/అనుషంగిక ఖర్చులు లేదా అమ్మకం జరుపుటకు అయిన వ్యయములతో వాటిని మినహాయించగా ఇంకనూ బ్యాంకు వారికి మీ నుండి రావలసిన బకాయిలు మినహాయించినచో ఇంకనూ మీరు చెల్లించవలసిన మొత్తములు ఏవైన ఉన్నచో బ్యాంకు వారు వాటిని వసూలు చేయబడును. ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా తేది: **20.01.2026**న లేదా ఏదైన ఇతర తేదీన సదరు ప్రయోజనార్ధం నిర్ణయించినచో అట్టి తేదీన బ్యాంకు ద్వారా బంగారు నగలు/ కాయిన్స్/ఆభరణములను అమ్మబడును.

తేది: 10.12.2025
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ ఇండియా

**बैंक ऑफ़ इंडिया Bank of India BOI**
**లింగంపల్లి బ్రాంచ్**
ప్లాట్ నెం. 10, మారీగోల్డ్, హుడా ట్రేడ్ సెంటర్, నల్లగండ్ల రోడ్డు, లింగంపల్లి, హైదరాబాద్-500019, ఫోన్ నెం. 040-23032689, ఇ-మెయిల్: Lingampally.Telangana@bankofindia.co.in

**Ref. No.: LMP: ADV:2025-26: 236** **Date: 27.11.2025**

**రీకాల్ నోటీసు**

**దిగువవారికి,**
**శ్రీమతి ఉమ గెహ్లోట్**, డి.నెం. 3-6216/2ఎ, తారా నగర్, బాలాజీ దేవాలయం ప్రక్కన, రంగారెడ్డి, తెలంగాణ-500019.
**మేడమ్ గారికి,**
మీ బంగారం రుణ ఖాతా నెం. 565377610005314
మంజూరైన మొత్తం: **రూ. 1,50,000/-**
తేదీ నాటికి రావలసిన బకాయి: **రూ. 1,61,022/-** (ప్లస్ లెక్కించని వడ్డీ చార్జీలు అదనము)
బంగారు ఆభరణములు/నగలు/కాయిన్స్‌ల తనఖాకు సంబంధించి తేది: 17.01.2025న మా బ్రాంచ్ ద్వారా మీకు మంజూరైన మొత్తం రూ. 1,50,000/- (రూపాయలు ఒక లక్షల యాభై వేలు మాత్రమే)గా గమనించగలరు.
**తనఖా పెట్టిన ఆభరణముల వివరణ:**

| ఆభరణముల వివరణ | గరిష్ట బరువు |
|---|---|
| 2 లైన్ రుద్రాక్ష-1 & చైన్-1 | 51.50 గ్రాములు |

మీఖాతాలో పైన తెలిపిన రుణము మరియు వడ్డీకి సంబంధించి **రూ. 1,61,022/-** (ప్లస్ వడ్డీ మరియు చార్జీలు) లతో ప్రస్తుతం చెల్లించవలసియున్నది. కావున **12.12.2025**న లేదా ఆలోగా బ్యాంకు బకాయిలు తిరిగి చెల్లించమని కోరుతూ, విఫలమైనచో తనఖా పెట్టిన ఆభరణములు/ నగలు/కాయిన్స్ లేదా వాటికి సరిపడ విభాగములతో బ్యాంకు వారి బకాయిలు తీర్చుకొనుటకు వాటిని అమ్మబడును మరియు సేల్ ప్రొసీడ్స్ ద్వారా ధరలు/అనుషంగిక ఖర్చులు లేదా అమ్మకం జరుపుటకు అయిన వ్యయములతో వాటిని మినహాయించగా ఇంకనూ బ్యాంకు వారికి మీ నుండి రావలసిన బకాయిలు మినహాయించినచో ఇంకనూ మీరు చెల్లించవలసిన మొత్తములు ఏవైన ఉన్నచో బ్యాంకు వారు వాటిని వసూలు చేయబడును. ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా తేది: **20.01.2026**న లేదా ఏదైన ఇతర తేదీన సదరు ప్రయోజనార్ధం నిర్ణయించినచో అట్టి తేదీన బ్యాంకు ద్వారా బంగారు నగలు/ కాయిన్స్/ఆభరణములను అమ్మబడును.

తేది: 10.12.2025
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ ఇండియా

# ‘ఆల్ ఇండియా ఎస్‌బీఐ ఇంటర్ సర్కిల్ కబడ్డీ’ టోర్నమెంట్ ప్రారంభం

హైదరాబాద్ (నినాదం): యూసుఫ్‌గూడలో బుధవారం సాయంత్రం 6 గంటలకు కోట్ల విజయభాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియంలో టోర్నమెంట్ లాంఛనంగా ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రముఖులలో పన్నంబళం మురుగన్, చీఫ్ జనరల్ మేనేజర్ (హెచ్‌ఆర్), కార్పొరేట్ సెంటర్‌బీ రవి కుమార్ వర్మ, జనరల్ మేనేజర్, ఎన్.డబ్ల్యూ-1బీ సతీష్ కుమార్, జనరల్ మేనేజర్, ఎన్.డబ్ల్యూ-2బీ ప్రియదర్శి పంకజ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ మరియు సి.డి.ఓబీ. కె. చంద్రశేఖర్, జనరల్ సెక్రటరీ, ఎ.ఐ.ఎస్.బి.ఐ.ఎస్.ఎఫ్‌బీ హెచ్. శంకర్, ప్రెసిడెంట్, ఎస్.బి.ఐ.ఓ.ఎ, హైదరాబాద్ సర్కిల్‌బీ కె. ఆంజనేయ ప్రసాద్, జనరల్ సెక్రటరీ, ఎస్.బి.ఐ.ఓ.ఎ, హైదరాబాద్ సర్కిల్,కె.ఎస్. సందీల్య, సి.డబ్ల్యూ.సి సెక్రటరీ, జనరల్ సెక్రటరీ, ఎస్‌బీఐ స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ ఉన్నారు. ఈ కార్యక్రమం ఉల్లాసభరితమైన సాంస్కృతిక ప్రదర్శనతో మొదలైంది, ఆ తర్వాత ప్రముఖులను లాంఛనంగా వేదికపైకి ఆహ్వానించారు. వక్తలు క్రీడా కార్యకలాపాలు, జట్టు స్ఫూర్తిని,



శారీరక దృఢత్వాన్ని ,ఉద్యోగుల మధ్య స్నేహాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. సి.జి.ఎం (హెచ్‌ఆర్) పన్నంబళం మురుగన్ స్ఫూర్తిదాయక ప్రసంగం చేస్తూ, పోటీల్లో పాల్గొనే అన్ని జట్లకు గొప్ప విజయాన్ని ఆకాంక్షించారు. టోర్నమెంట్ అంతటా క్రీడాస్ఫూర్తిని




నిలబెట్టాలని ప్రోత్సహించారు. ప్రసంగాల తర్వాత, పన్నంబళం మురుగన్‌ను జట్టు కెప్టెన్లందరికీ పరిచయం చేశారు. ఆ తర్వాత పాల్గొనే క్రీడాకారులతో గ్రూప్ ఫోటో సెషన్ జరిగింది. ఎ.జీ.ఎం (హెచ్‌ఆర్) ధన్యవాదాలు చెప్పడంతో కార్యక్రమం ముగిసింది. టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్ హైదరాబాద్ సర్కిల్ , కోల్‌కతా సర్కిల్ మధ్య జరిగింది. ఈ పోటీకి ఉత్తేజకరమైన ఆరంభాన్ని ఇస్తూ, హైదరాబాద్ సర్కిల్ కోల్‌కతా సర్కిల్‌పై ఘన విజయం సాధించింది.

# వైకుంఠధామంలో చికెన్ వేస్టేజ్ డంపింగ్‌పై కఠిన చర్యలు తీసుకోండి

**కమిషనర్ సాబేర్ అలీని ఆదేశించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10 (నినాదం) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ లోని వైకుంఠధామంలో మౌలిక వసతుల కల్పనపై బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మున్సిపల్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఫర్ ఏ బెటర్ సొసైటీ సభ్యులు వైకుంఠధామంలో కనీస వసతులు కల్పించకుండా కొందరు వ్యక్తులు వైకుంఠధామం అభివృద్ధి కమిటీ పేరిట వైకుంఠధామాన్ని ఎటువంటి అభివృద్ధి చేయకపోగా, అక్రమ చికెన్ వేస్టేజ్ డంపింగ్ యార్డ్ గా వైకుంఠధామాన్ని మారుస్తున్నారని ఎమ్మెల్యే కు విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకుంఠ దామం అనేది ప్రతి వ్యక్తి జీవితంలో గౌరవప్రదమైన చివరి మజిలీ అన్నారు. అలాంటి వైకుంఠధామంలో మౌలిక వసతులకు తక్షణమే నిధులు కేటాయించి స్నానపు గదులు, నీటి సరఫరాతో పాటు బోర్ మోటార్ ను బిగించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. వైకుంఠధామం ప్రవేశ ద్వారం వద్ద శివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. వైకుంఠధామం లో చికెన్ వేస్టేజ్ డంపింగ్ కు పాల్పడుతున్న వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వెంటనే వారిపై క్రిమినల్ కేసుల నమోదు చేయాలని కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, నిజాంపేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ బాలాజీ నాయక్, డివిజన్ అధ్యక్షులు ఉప్పు జశ్వంత్, శ్రీకర్ గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు అర్పితా ప్రకాష్, నాయకులు విజయ్ కుమార్, వై. ఎస్, రిషి, సాయికుమార్, నారాయణ గుప్తా, లలితా రెడ్డి, ఉప్పు శిల్ప, కాలనీవాసులు మోహన్ రెడ్డి, భరద్వాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల అటవీ హక్కుల చట్టం అమలు చేయాలి

**ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక**
**పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్**



**జవహర్ నగర్, డిసెంబర్10 (నినాదం):** ప్రభుత్వాలు ఆదివాసీలకు అడవులపై ఉన్న అధికారాలు, హక్కుల చట్టాన్ని అమలు చేయాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సామ్రాజ్యవాదుల సంస్థలకు సహజ వనరులను కట్టబెట్ట డానికే ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై మరణ హోమాన్ని సృష్టించడం తగదని ప్రజాస్వామ్యంలో అణచివేతకు మరణం లేదని ఆదివాసీలపై బూటకపు ఎన్కౌంటర్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసి హక్కుల సంఘీ భావ వేదిక హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జవహర్ నగర్ పురపాలక సంఘం చంద్రపురి కాలనీలోని కమ్యూనిటీ హాలులో బుధవారం అంతర్జాతీయ పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ఆదివాసీలకు అడవి నుండి వెళ్లగొట్టేందుకు కేంద్రం కుట్ర పన్నడం తగదని బుయ్యబట్టారు. ప్రశ్నించి పోరాడే మేధావులు నాయకులను బహిరంగ బెదిరింపులతో గురిచేయడం రాజ్యాంగ విరుద్ధ మని పేర్కొన్నారు. కార్పొరేట్ ప్రయోజనాల కోసం చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకోవా లన్నారు. అనంతరం "మహిళలేని చరిత్ర లేదు" అనే పుస్తకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో పిఓడబ్ల్యూ ఝాన్సీ, ఐఎఫ్టీయూ షేక్షావలి, జయ, సదానందం, కుమార్, ముత్తన్న, రాము, మమత, విజయ్ పాషా మియా, రాజనర్సింహ, గోపాల్, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల నిర్మాణ పనులను వేగవంతం చేయండి

**మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశం**



**మేడ్చల్ మల్కాజిగిరి/కలెక్టరేట్, డిసెంబర్10 (నినాదం):** జిల్లా లోని జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని ఆయా సమస్యలను పరి ష్కరించాలని సంబంధిత శాఖాధికారులకు జిల్లా కలెక్టర్ మను చౌదరి సూచించారు.బుధవారం కలెక్టరేట్ విసి హాలులో జాతీయ రహదారుల నిర్మాణాల పై నిర్వహించిన సమీక్ష సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు.ఈ సమావేశంలో ఎన్ హెచ్ ఎఐ పిడి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సమస్యలను కలెక్టర్ కు



వివరిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణాలకు సంబంధించి రోడ్డు విస్తరణ పై ఉన్న సమస్యలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పరిశీలించారు. రోడ్డు విస్తర ణకు సంబంధించిన కోర్టు కేసులను వివరంగా అడిగి తెలుసు కున్నారు. కలెక్టర్ రోడ్డు విస్తరణకు ఎదురవుతున్న సమస్యలను పరిశీలించి ప్రతి కేసు పూర్వపరాలు తెలుసుకొని, తీసుకోవలసిన చర్యల పై అధికారులకు అవసరమైన సలహాలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, సంబం ధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొంతమంది పని కట్టుకొని నాపై తప్పుడు కేసులు పెట్టారు

**చిత్రపురి కాలనీ మాజీ అధ్యక్షులు వల్లభనేని అనిల్ కూమార్**

**రాజేంద్రనగర్ డిసెంబర్ 10 నినాదం :** కొంతమంది వ్యక్తులు పని కట్టుకొని నాపై తప్పుడు కేసులు పెట్టించి, తప్పుడు ప్రచారం చేస్తూ తనను, సొసైటీని ఇబ్బంది పెట్టేందుకే కుట్రలు చేశారని చిత్రపురి కాలనీ మాజీ అధ్యక్షులు వల్లభనేని అనిల్ కూమార్ విమర్శించారు. బుధవారం చిత్రపురి కాలనీలో తెలుగు సినీ వర్కర్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ కార్యాలయంలో మాజీ అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్, మాజీ కార్యదర్శి పిఎస్ఎన్ దొర, కోశాధికారి టి. లలిత, కమిటీ సభ్యులతో కలిసి ప్రెస్ మీట్ లో వల్లభనేని అనిల్ కుమార్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల క్రితం 2020 డిసెంబర్ 10వతేదీన జరిగిన సొసైటీ ఎన్నికల్లో గెలుపొంది ఐదు సంవత్సరాలు పూర్తి కావడంతో కమిటీ గడువు ముగిసిందన్నారు. ఎన్నో ఓడి దుడుకుల మధ్య మేము మా కమిటీ సభ్యులు గెలుపొంది ఎన్నో సమస్యలను పరిష్కరించామన్నారు. చిత్రపురి కాలనీ లో 5000 కుటుంబాలు నివసిస్తున్నాయి. సొసైటీ ఏర్పడిన నాటికి ఒక్క రూపాయి కూడా మా వద్ద లేదని, ఎస్ బి ఐ బ్యాంక్ లో ఉన్న అప్పు తీర్చడం కోసం చెదల వాడ శ్రీనివాసరావు వద్దనుంచి అప్పు తీసుకోని తిరిగి అప్పు తీర్చడం జరిగిందన్నారు. ఈ అప్పును కోపరేట్ రూల్స్ ప్రకారం అప్పు తీసుకున్నమన్నారు. కాలనీ లో మేము ఎంతో కష్టపడి ముందుకు తీసుకెళ్లామని, 67 ఎకరాలు చిత్రపురి కాలనీని ఐదు సంవత్సరాల నుండి సమస్యలతో నెట్టుకొస్తున్నమన్నారు. ఐదు సంవత్సరాలు చిత్రపురిలో నీటి సమస్య లేకుండా 24 గంటలపాటు మంజీరా మంచినీటి సరఫరా చేస్తూ నీటి సమస్య లేకుండా చేశామన్నారు. చిత్రపురి కమిటీని రద్దుచేసి స్పెషల్ ఆఫీసర్ పాలన పెట్టాలని 112 కేసులు పెట్టారని ఆయన మండిపడ్డారు. 336 అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించానని తనపై వేసిన కేసు కోర్టు కొట్టేసిందన్నారు. అటువంటప్పుడు మరి నేను చిన్న తప్పేంటోనని ఆయన ప్రశ్నించారు. నిజమైన సినీ కార్మికులు ఎవరు అనేది నాకు పూర్తిగా తెలుసని ప్రభాకర్ రెడ్డి చనిపోతే వారి కుటుంబానికి ఇల్లు



కేటాయిస్తే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. డూప్లెక్స్ రో హౌజ్ ల మీద అమౌంట్ పెంచి పనులు పూర్తి చేసామన్నారు. 1500 వందల మందికి రిజిస్ట్రేషన్ చేశాము. 2023 లో రిజిస్ట్రేషన్ ఆగిపోయిన డబ్బులు తీసుకొని వచ్చి పనులు పూర్తి చేసాము. జనరల్ బాడీ సర్వసభ సమావేశం లో ఎంత అప్పు ఉందొ చెప్పన్నాము.కొంతమంది కావాలనే జనరల్ బాడీ మీటింగ్ ని కోర్ట్ కి వెళ్లి అడ్డుకుంటున్నరని విమర్శించారు. కమిటీ సభ్యులు ఏదైనా తప్పు చేసి వుంటే ఆధారాలతో ఇవ్వాలలి, కమిటీ ఏ తప్పులు చేసిందో చెప్పాలని,90శాంత నిజమైన సినీ కార్మికులకు మాత్రమే రిజిస్ట్రేషన్ చేశామన్నారు. 5000 కుటుంబాలు ఇక్కడ నివసిస్తున్నాయి. చిత్రపురి కాలనీ అభివృద్ధి కొసం ఎవరు పాటుపడుతున్నారో వారిని ఎన్నుకోవాలన్నారు. త్వరలో జరగనున్న చిత్రపురి ఎన్నికలలో మా ప్యానల్ ని గెలిపిస్తే ఉన్న 400 కోట్ల ప్రాజెక్ట్ లను పూర్తి చేస్తామన్నారు పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికైనా తనపై సొసైటీ పై అభియోగాలు మానుకొని చిత్రపురి కాలనీ అభివృద్ధికి పాటుపడాలని లేనిచో చిత్రపురి కాలనీ సినీ కార్మికులు వారికి తగిన గుణపాఠం చెబుతారని అనిల్ కుమార్ హెచ్చరించారు. ఈ ప్రెస్ మీట్ యందు మాజీ కార్యదర్శి పి ఎస్ ఎన్ దొర, కోశాధికారి టి లలిత, అలహరి వివి ప్రసాద్ రావు, కొంగర రామకృష్ణ? ప్రసాద్,బత్తుల రఘు, వేణుగోపాలరావు, డి.రమేష్ బాబు అనిత నిమ్మగడ్డ తదితరులు పాల్గొన్నారు.

**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda**
**ఇసిఐఎల్ బ్రాంచ్,**
ఇసిఐఎల్ క్రాస్ రోడ్, శ్రీ యస్ టవర్స్, కుషాయిగూడ మెయిన్ రోడ్, తెలంగాణ-500056, ఫోన్: 040-27121442, టి: 8367788256, ఇమెయిల్: vjecil@@bankofbaroda.com

**స్వాధీనత ప్రకటన**
**(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు **తేది: 03.09.2025న** జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము **రుణగ్రహీత, 1. శ్రీ రుద్రారపు దుర్గా ప్రసాద్ (రుణగ్రహీత), 2. శ్రీమతి రుద్రారపు సుజాత (సహ-రుణగ్రహీత)** వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తము **రూ. 48,90,612.45 (రూపాయలు నలభై ఎనిమిది లక్షల తొంభై వేల ఆరు వందల పన్నెండు మరియు పైసలు నలభై ఐదు మాత్రమే) + వర్తించని వడ్డీ మరియు ఇతర చార్జీలు** వర్తించని వడ్డీ ఇతర చార్జీలు మరియు చెల్లింపు తేదీ వరకు ఒప్పంద రేటు వంతున దానిపై తదుపరి వడ్డీ, వ్యయాలు, చార్జీలు, ఖర్చులతో పాటు సదరు నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని **05 డిసెంబర్, 2025న స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

**సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.**

కావున ప్రత్యేకించి రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులను మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులపై ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇసిఐఎల్ క్రాస్ రోడ్ బ్రాంచ్** వారికి చెందవలసిన రుణబకాయి మొత్తం **రూ. 48,90,612.45 (రూపాయలు నలభై ఎనిమిది లక్షల తొంభై వేల ఆరు వందల పన్నెండు మరియు పైసలు నలభై ఐదు మాత్రమే)** + వర్తించని వడ్డీ ఇతర చార్జీలు మరియు చెల్లింపు తేదీ వరకు ఒప్పంద రేటు వంతున దానిపై తదుపరి వడ్డీ, వ్యయాలు, చార్జీలు, ఖర్చుల క్రింద వర్తించును.

**స్థిరాస్తి యొక్క వివరణ**

ఎస్ఆర్ఓ ఉప్పల్ క్రింద, తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ మం॥, జిహెచ్ఎంసి హిమాయత్ నగర్ సర్కిల్ క్రింద, నాగోల్ గ్రా॥, వెంకట రమణ కాలనీ వద్ద సర్వే నెం. 3 & 4 లలో 150 చ॥గ॥లు లేదా 125.4 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 29 పై గల గ్రౌండ్ ఫ్లోర్ (ఆర్‌సిసి) లో 731 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో కూడిన ఇంటి నెం. 2-1-110 ఆస్తి యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 30, **దక్షిణం:** ప్లాట్ నెం. 28, **ఉత్తరం:** 25 అడుగుల రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 21.

తేది: 05.12.2025
ప్రదేశం: హైదరాబాద్
సం/- చీఫ్ మేనేజర్/అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

# ఎన్ ఆర్ ఎస్ అకాడమీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఐఐటీ రామయ్య



**కోదాడ (నినాదం):** కోదాడ పట్టణంలోని ఎన్ ఆర్ ఎస్ ఐ ఐటి మెడికల్ అకాడమీ రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య (ఐ ఐ టి రామయ్య) బుధవారం హైద రాబాద్ లో ఆవిష్కరిం చారు. రామయ్య 100 వ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా అకాడమీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి ఆధ్వర్యంలో యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు ఆయనను ఘనంగా సన్మానించి ఆయన ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా చుక్కా రామయ్య మాట్లాడు తూ కోదాడ వంటి ప్రాంతాలలో ఐ ఐ టీ స్థాయిలో విద్యార్థులకు ఉత్తమ బోధన అందిస్తున్నందుకు అకాడమీ యాజమాన్యాన్ని అభినందించారు. అకాడమీ భవిష్యత్తు లో కూడా మంచి ఫలితాలను సాధించాలనీ ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమాలు అకాడమీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాల్ రావు, అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య, ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ( జీ వీ), వైస్ ప్రిన్సిపాల్ పీ ఎస్ ఆర్, పీ ఆర్ వో మల్లికార్జున్, ఇతర సిబ్బంది పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టుల్లో ఉద్యోగ అవకాశాలు

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 10 (నినాదం):** ఫాస్ట్‌ట్రాక్ స్పెషల్ కోర్టుల్లో తాత్కాలిక విధుల్లో పనిచేసేందుకు అర్హు లైన అభ్యర్థులు ఈ నెల 20 లోపు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ తెలిపారు. ఈ మేరకు ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులలో చేపట్టనున్న నియామకాలపై ఆయన పత్రికా ప్ర కటన విడుదల చేశారు. చిన్న పిల్లలపై జరిగే అఘాయిత్యాలు, పోక్సో కేసులను వేగంగా పరిష్కరించే ఉద్దేశంతో మార్చి%--%2026 వరకు తాత్కాలిక పద్ధతిలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులో పనిచేయడానికి సీనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డి నేట్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వా నిస్తున్నట్లు పేర్కొన్నారు. సీనియర్ అసిస్టెంట్‌కు నెలకు రూ.22,750/-,ఆఫీస్ సబార్డినేట్‌కు నెలకు రూ. 15,600/- వేతనం చెల్లించనున్న ట్లు తెలిపారు.రిటైర్డ్ జ్యుడీషియల్ సిబ్బంది, తెలంగాణ మినిస్టీరియల్ సర్వీసుల నుంచి పదవీ విరమణ పొందిన అర్హులైన ఉద్యోగులు కాం ట్రాక్ట్ పద్ధతిలో దరఖాస్తు చేసుకోవ చ్చని చెప్పారు.రిటైర్డ్ ఉద్యోగుల వయస్సు 65 సంవత్సరాలు మిం చరాదని స్పష్టం చేశారు.రిటైర్డ్ సిబ్బంది లభించని పక్షంలో జనర ల్ అభ్యర్థులకు అవకాశం కల్పించ నున్నట్లు పేర్కొన్నారు.జనరల్ అభ్యర్థుల వయస్సు 18 నుంచి 34 సంవత్సరాల లోపు ఉండాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదు సంవత్సరాలు, దివ్యాంగ అభ్యర్థులకు పది సంవ త్సరాల వయోసడలింపు వర్తిస్తుం దని తెలిపారు. సీనియర్ అసిస్టెంట్ పోస్టుకు ఏదైనా విశ్వవిద్యాలయం నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండా లని, ఆఫీస్ సబార్డినేట్ పోస్టుకు 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్హత అవసరమన్నా రు. 10వ తరగతికి మించిన విద్యా ర్హత కలిగిన వారిని ఎంపిక చేయ రని వెల్లడించారు.డ్రైవింగ్, ఎలక్ట్రి కల్, ప్లంబింగ్, కుకింగ్ వంటి నైపు ణ్యాలు ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. బయట అభ్యర్థుల నుంచి 20 కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చిన పక్షంలో మెరి ట్ ఆధారంగా షార్ట్ లిస్ట్ చేసి రాత పరీక్ష లేదా ఇంటర్వ్యూ ద్వారా ఎం పిక ప్రక్రియ చేపడతామని చెప్పా రు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ నెల 20 సాయంత్రం ఐదు గంట లలోపు దరఖాస్తులు సమర్పిం చా లని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మోటాపురంలో విస్తృత ప్రచారం



**పాలేరు, డిసెంబర్ 10 (నినాదం):** నేలకొండపల్లి మండలం లోని మోటాపురంలో కూటమి అభ్యర్థి ఏలూరి రామారావు విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.భారీ ర్యాలీ నిర్వహించారు.ఇంటింటా మహిళలు బొట్టు పెట్టి ఓట్లు ను అడుగుతున్నారు. పొలాలు,భవన నిర్మాణ పనుల వద్దకు వెళ్లి ఓట్లును అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ నాయకులు భాగం హేమంతరావు మాట్లాడారు.కూటమి అభ్యర్థి విజయంతోనే గ్రామాభివ ృద్ధి జరుగుతుందని అన్నారు.నిత్యం ప్రజల మధ్య ఉండే నాయకుడు ను ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మందుల లక్ష్మయ్య,శ్యామిలేటి శ్రీనివాసరావు,నామవరపు శివ,తాళ్లపల్లి వెంకన్న, శ్యామిలేటి క ృష?,రావెళ్ల క ృషా?రావు.బెల్లం వాసు,చావా కిరణ్,రవికుమార్,బెల్లం పుల్లయ్య,భాగం మురళీ,ఇంటూరి ఆశోక్,గుగులోత్ వీరు, రంగారావు,రామయ్య పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకే ఓటు వేయాలి

**నాగర్‌కర్నూల్ బీసీ జేఏసీ నాయకులు కుంభం మల్లేష్ గౌడ్**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 10 (నినాదం):** ఈనెల 11న జరిగే మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో బీసీల ఓట్లు బీసీలకే వేసు కొని బీసీలు రాజ్యాధి కారం దిశగా అడుగులు వేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా జేఏసీ నాయకులు కుంభం మల్లేష్ గౌడ్ బీసీ ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని రాజకీయ పార్టీలు గల్లీలో మద్దతు ఇచ్చి ఢిల్లీలో మద్దతు కూడగట్టలేకపోయాయని అన్నారు రాజకీయ పార్టీలు బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని హామీలు ఇచ్చి మోసం చేశాయని గ్రామాలలో ఐదు శాతం లేని వారు కూడా సర్పంచ్‌లుగా ఎన్నికైతు న్నారని బీసీలంతా ఐకమత్యంగా ఉండి బీసీల ఓట్లు బీసీలు వేసుకొని ఆత్మగౌరవంతో సర్పంచ్ లు కావాలని, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు కూడా జనరల్ స్థానాల్లో బరిలో నిలిచిన బీసీలకు మద్దతు పలకాలని మల్లేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# గ్రామం కోసం కష్టపడతానని ప్రమాణం చేయండి..

**అందరికీ దండం పెట్టి బ్రతిమిలాడండి..**

**ఖమ్మం ఎంపి రాంసహాయం రఘురాం రెడ్డి**

**చుంచుపల్లి మండలంలో ఎంపి విస్తృత పర్యటన**





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్10(నినాదం):** గ్రామం కోసం కష్టపడతానని అవసరమైతే ప్రమాణం చేయాలని, అందరికీ దండం పెట్టి బ్రతిమలాడాలని, ప్రతి గడపకూ వెళ్లి అభ్యర్థించాలని, అవతల పార్టీ వాళ్లను కూడా ఓట్లు అడగాలని ఖమ్మం ఎంపి రాంసహాయం రఘురాం రెడ్డి అన్నారు. చుంచుపల్లి మండల పరిధిలోని నంద తండా, చుంచుపల్లి తండా, రామాంజనేయ కాలనీ తదితర గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ముమ్మర ప్రచార నిర్వహించారు. ఈ ప్రచారంలో ఖమ్మం ఎంపీ రాంసహాయం రఘురాం రెడ్డి హాజరై అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ గడపగడపకూ తిరిగి అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ ఎన్నికలు ఎంపీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీకి సంబంధించినవి కాదని ఇది మీ ఊరికి సంబంధించిన ఎన్నికలు అని అన్నారు. ఏ పథకం కావాలన్నా కాంగ్రెస్ అధికారంలో ఉన్నది కాబట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా సర్పంచిగా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే అర్హులందరికీ పథకాలు త్వరితగతిన అందుతాయన్నారు.

ఇందిర ఇండ్లు, సన్న బియ్యం, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు, రైతులకు బోనస్, రుణమాఫీ వంటి ఎన్నో విప్లవాత్మక పథకాలు అమలు చేస్తున్నామని, ఎవరు ఎన్ని మాటలు చెప్పినా ఇచ్చేది మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు రాని వారికి రెండో దఫాలో అందేలా చూస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పంతాలకు పోయి ఆగం కావద్దని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే సంక్షేమ పథకాలు విస్త ృతంగా అందుతాయని, అభ్యర్థులంతా ఓటర్లను అవసరమైతే దండం పెట్టి బ్రతిమిలాడాలని, గ్రామం కోసం కష్టపడతానని ప్రమాణం చేయాలని ప్రతి గడపకు వెళ్లి అవతల పార్టీ వాళ్ళను కూడా ఓట్లు అభ్యర్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, డిసిసి ప్రెసిడెంట్ తోట దేవి ప్రసన్న, టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, జేబీ శౌరి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జేవిఎస్ చౌదరి, ఊకంటి గోపాలరావు, బానోతు విజయాబాయి, మండల నాయకులు ఆరీఫ్ ఖాన్ , రెహమాన్, మందా హనుమంతు, ఆంథోటి పాల్, ఖలీల్, పట్టణ అధ్యక్షులు ఎండి గౌస్ మోహినుద్దీన్, అల్లాడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**మొదటి విడత గ్రామ పంచాయతీ పోలింగ్‌కు సర్వం సిద్ధం**

**ఉదయం 7 గంటల నుండి ఒంటి గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్**

**రఘునాథపాలెం రైతు వేదికలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు**

**తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ అనుదీప్**



**ఖమ్మం, డిసెంబర్ 10(నినాదం):** మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే గ్రామాల్లో పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేశామని, ప్రజలు ఎటువంటి ఒత్తిళ్లు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపు నిచ్చారు. డిసెంబర్ 11న మొదటి విడతలో నిర్వహించే గ్రామ పంచాయతీల ఎన్నికల సందర్భంగా రఘునాథపాలెం మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణం నందు ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించి, పోలింగ్ సిబ్బందితో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పలు సూచనలు చేస్తూ, ఓటర్ లకు బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పివో డైరీ నింపడం, అన్ని ఫార్మ్స్ ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ తీసుకోవడం, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీలింగ్, ఓట్ల కౌంటింగ్, సర్పంచ్ నియామక పత్రాలు ఇవ్వడం, ఉప సర్పంచ్ ఎన్నిక తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులు నిర్వహించే వారు, వారికి ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డిసెంబర్ 11 గురువారం మొదటి విడతలో జిల్లా నందు ఏడు మండలాలలో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని, ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ నిర్వహించి, ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి చేసి ఫలితాలను వెల్లడిస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక ద ృష్టి పెట్టి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లోకేషన్స్ గుర్తించి క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతర పర్యవేక్షిస్తామని, సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.

గ్రామ పంచాయతీ పోలింగ్‌లో ప్రజలు ఎటువంటి ఒత్తిడులు, భయాందోళనలు లేకుండా తమ ప్రజాస్వామ్యమైన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు. గ్రామంలో ప్రతి ఓటు విలువైనదని, ఓటర్లు అందరూ నిర్ణీత సమయానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చి, ఎవరి ప్రభావానికి లోను కాకుండా స్వేఛగా ఓటు వేయాలని కలెక్టర్ కోరారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో పూర్తి అయ్యే వరకు గ్రామాలలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని, మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు, ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమా వళిని ఉల్లంఘించరాదని, ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నరసింహారావు, రఘునాధపాలెం తహసీల్దారు శ్వేత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన**

## మండల ప్రత్యేక అధికారి డీఈఓ రమేష్ కుమార్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 10 (నినాదం) :** ఈనెల 14వ తేదీన రెండవ దశ గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లను జిల్లా విద్యాశాఖ అధికారి మండల ప్రత్యేక అధికారి ఎ రమేష్ కుమార్ పరిశీలించారు. బుధవారం తిమ్మాజీపేట మండల పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ సామాగ్రి పంపిణీకి అవసరమయ్యే ఏర్పాట్లను తిమ్మాజీపేట మండల కేంద్రంలోని గుడ్ షేపుడు ప్రైవేట్ పాఠశాలల లో ఈనెల 13వ తేదీన ఎన్నికల సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ చేసే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాట్లను ఆయన ఎంపీడీవో తో కలిసి పర్యవేక్షించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ అత్యంత బాధ్యతాయుతమైన ప్రక్రియ అని, ఈ ప్రక్రియలో పాల్గొనే ప్రతి ఉద్యోగి నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఎన్నికల సామాగ్రిని ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా బ్యాలెట్ పంపిణీ, స్వీకరణ జరగాలన్నారు. ప్రతి బండిల్‌పై సీల్, సంతకాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఎన్నికల సామగ్రి పంపిణీ డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన కౌంటర్లు ఎన్నికల సామాగ్రి సరఫరా వ్యవస్థ, రిసెప్షన్ రూమ్ కార్యకలాపాలను పరిశీలించారు.సామగ్రి పంపిణీ సమయంలో ప్రతి పోలింగ్ బ ృందానికి అవసరమైన సామాగ్రి సమయానికి అందించేందుకు ప్రత్యేక డెస్కులు ఏర్పాటు చేయాలన్నారు. బ ృందాలు వచ్చిన క్రమానుసారం రిజిస్ట్రేషన్ నుంచి మెటీరియల్ పంపిణీ వరకూ మార్గదర్శకాలు పాటించాలన్నారు. ఎక్కడ ఆలసత్వం, అయోమయం తలెత్తకుండా తగిన సూచిక బోర్డులు, సహాయక కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా భద్రత, సీసీ కెమెరా పర్యవేక్షణ, పోలింగ్ సిబ్బందికి త్రాగునీరు, విశ్రాంతి గదులు, వైద్య అత్యవసర సదుపాయాల లభ్యతపై అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు డిఈఓ రమేష్ కుమార్ మండల పరిధిలోని మరికల్ తిమ్మాజీపేట ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను డిఇఓ పరిశీలించారు. డీఈఓ వెంట జిల్లా టెక్స్ట్ బుక్ మేనేజర్ నరసింహులు ఉన్నారు.

## ఈవీయం ద్వారా ఓటింగ్ విధానాన్ని రద్దు చేయాలి

**• టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు**




**పాలేరు, డిసెంబర్ 10 ( నినాదం):** నేలకొండపల్లి ఈవీఎం ద్వారా ఓటింగ్ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు డిమాండ్ చేశారు.మండలం లోని కొత్తకొత్తూరు లో బుధవారం విలేకర్ల సమావేశంను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ ఎన్నికల విధానం వలన నేరగాళ్లు, సంఘ,విద్రోహకరశక్తులు, చట్టసభలకు ఎన్నికయ్యే విధంగా వాటిని ఉపయోగించుకుంటున్నారని అన్నారు. బ్యాలెట్ పద్ధతి ద్వారా ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు.బీహార్. మహారాష్ట్ర ఎన్నికలలో మొత్తం ట్యాంపరింగ్ చేశారని ఆరోపించారు. ఎన్నికల సంఘం కేంద్రం పాలకుల చేతిలో కీలు బొమ్మగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఈవీఎయం వద్దు.బ్యాలెట్ ముద్దు, అనే నినాదంతో క్షేత్రస్థాయి నుంచి ఆందోళన చేస్తామని సూచించారు.మహారాష్ట్ర ఎన్నికలలో మొత్తం ట్యాంపరింగ్ చేశారని ఆరోపించారు.ఎన్నికల సంఘం కేంద్రం పాలకుల చేతిలో కీలుబొమ్మగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఈవీఎయం వద్దు.బ్యాలెట్ ముద్దు అనే నినాదంతో క్షేత్రస్థాయి నుంచి ఆందోళన చేస్తామని సూచించారు.స్వఛమైన పాలన అందించాలంటే బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. త్వరలోనే ఖమ్మం లో బ్యాలెట్.పేపర్ తో ఎన్నికలు నిర్వహించాలని రౌండ్‌టేబుల్ సమావేశంను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు,గడ్డం వెంకటరెడ్డి ఉన్నారు.

## కేంద్ర మంత్రులను కలిసిన ఎంపీ అర్వింద్

**పలు సమస్యలపై వినతులు**

**సానుకూలంగా స్పందించిన మంత్రులు**



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 10 (నినాదం) :** నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి బుధవారం ఢిల్లీలోని పార్లమెంట్ కార్యాలయంలో కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, అశ్విని వైష్ణవ్ లను బుధవారం వేర్వేరుగా కలిశారు. ఈ సందర్భంగా నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు సంబంధించి పలు విజ్ఞప్తులను అందజేశారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలిసి నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో కలిసి నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో పిట్ లైన్ ల ఏర్పాటు, పార్లమెంట్ పరిధి గుండా పలు రైళ్ల పొడగింపులు, వందే భారత్ సహా పలు నూతన రైళ్ల మంజూరు, అయ్యప్ప స్వాముల కొరకు కొల్లాంకు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. అదేవిధంగా కేంద్ర జాతీయ రహదారులు, రవాణా శాఖ మంత్రి గడ్కరీ ని కలిసి జగిత్యాల జిల్లాలో ఎన్ హెచ్ 61,63 లలో హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణం, అంబారీపేట అంతర్గాం గ్రామాల వద్ద ఫ్లైఓవర్లు, అండర్ పాసుల నిర్మాణాలు చేపట్టాల్సిందిగా కోరారు. మంజూరుకు తక్షణమే మౌఖికంగా హామీ ఇచ్చి, సాంకేతికంగా సాంకేతికంగా మంజూరుకు తక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం కేంద్ర గిరిజన శాఖ సహాయ మంత్రి దుర్గా దాస్ ఉయికే ను సైతం కలిసిన ఎంపీ జగిత్యాల జిల్లాలో బోర్నపల్లి నుండి జగన్నాథపురం వరకు హై లెవెల్ బ్రిడ్జిని చేపట్టాలని కోరగా, గిరిజన మంత్రిత్వ శాఖ ద్వారా నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మంత్రి అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రజాపంథా అభ్యర్థులను గెలిపించండి

**గుండాల పంచాయతీ అభ్యర్థి ఈసం శ్రీను (శంకరన్న**

**ముత్తాపురం పంచాయతీ అభ్యర్థి పూనేం రమాదేవి**

**లింగగూడెం పంచాయతీ అభ్యర్థి కల్తి ప్రశాంత్**



**గుండాల, డిసెంబర్ 10 (నినాదం) :** డిసెంబర్ 17వ తారీకు జరగనున్న ఎన్నికల్లో సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మండల కేంద్రంలో బుధవారం సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకులు చంద్ర అరుణ మాచర్ల సత్యం కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ఈసం శ్రీను(శంకరన్న) మాట్లాడుతూ గతంలో పనిచేసిన పార్టీ ప్రజాప్రతినిధులు బాటన్న గుమ్మడి నరసయ్య స్ఫూర్తితో నిజాయితీగా ప్రజా అభివృద్ధి కోసం పనిచేస్తానని వారన్నారు కాలక్రమంగా రాజకీయాలు వ్యాపారాలుగా మారుతున్నాయని ఎన్నికల్లో ధన ప్రవాహం డబ్బు తొ పాటు అనేక ప్రలోభాలు శాసిస్తున్నాయని ఇటువంటి సందర్భంలో ప్రజల పక్షాన పోరాడే పార్టీలకు బాధితులకు అండగా నిలబడి కొట్లాడే ప్రజాపంథా పార్టీ అభ్యర్థులను ఆదరించాలని అత్యధిక మెజారిటీతో గెలిపించి తగు మద్దతును ఇవ్వాలని వారు మండల ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు ఈ ప్రాంతంలో వందలాది ఎకరాలు పోడు భూములు కొట్టించిన ఘనత ప్రజాపంథా పార్టీ దేనని అనేక చెరువులను కుంటలను పోయించి బీడు భూములను సశ్యశ్యామలం చేశామని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి తలలో నాలుకలాగా ఉన్నామని స్పష్టం చేశారు ఇంకా గుండాల మండలంలో అనేక ఇరిగేషన్ సమస్యలు ఉన్నాయని మండలంలో బస్టాండ్ ఏర్పాటు ఆసుపత్రిని ముప్పై పడకలుగా మార్చడం డయాలసిస్ సెంటర్ లైబ్రరీ వంటి ప్రధాన సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజాపంథా గుండాల పంచాయితీ అభ్యర్థి ఈసం శ్రీను(శంకరన్న) ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీలలో సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డులలో పోటీలో ఉన్న ప్రజాపంథా అభ్యర్థులను గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా ప్రజాపంథా అభ్యర్థులకు తెలుగుదేశం పార్టీ గుండాల మండల కమిటీ సంపూర్ణ మద్దతును ప్రకటించడం యూత్ మద్దతు హర్షనీయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డివిజన్ కార్యదర్శి శంకరన్న, గుండాల మండల కార్యదర్శి కొమరం శాంతయ్య, ఊకే బాబు, తోలెం సాంబయ్య, ఇల్లందుల అప్పారావు, పూణేం లక్ష్మన్న, ఇల్లందుల నరసింహులు, ఈసం చంద్రన్న, తెల్లం రాజు, కే జగన్, అరెం రాంబాయి యూత్ నాయకులు ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అఫిషియల్ అభ్యర్థి జయరాం

**డిక్లేర్ చేసిన జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

**నందాతండా పంచాయతీలో విస్తృత ప్రచారం**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్10(నినాదం):** స్వరాష్ట్ర సాధనలో ఉద్యమకారుడిగా, బిఆర్ఎస్ పార్టీ నిర్మాణంలో ఆది నుండి ఉన్న మూడు జయరాం నాయక్ బిఆర్ఎస్ పార్టీ అఫీషియల్ అభ్యర్థి అని, ఆయన్ను పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు డిక్లేర్ చేశారని, కొత్తగూడెం నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి, ఎంపి వద్దిరాజు రవిచంద్ర ఆశీస్సులు కూడా ఆయనకే ఉన్నాయని మాజీ జిల్లా అధ్యక్షులు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ స్పష్టం చేశారు. నందతండా గ్రామ పంచాయతీకి జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా మూడు జయరాం విజయాన్ని కాంక్షిస్తూ హౌసింగ్ బోర్డ్ నందు విస్త ృత ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పాల్గొన్న దిండిగల రాజేందర్ ఫుట్బాల్ గుర్తుపై ఓటు వేసి టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని గ్రామస్తులను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ కాలంలో తమతోపాటు మూడు జయరాం కలిసి పనిచేశారని, సౌమ్యుడిగా, యువకుడిగా, గ్రామ సమస్యల పట్ల స్పష్టమైన అవగాహన ఉన్న జయరాంను గెలిపించాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, కొత్తగూడెం నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆశీస్సులు జయరాంకు ఉన్నాయని, సంక్షేమ పాలన కావాలంటే టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. మూడు జయరాం మాత్రమే బిఆర్ఎస్ పార్టీ అఫీషియల్ అభ్యర్థి అని, మిగతా అభ్యర్థులు బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన వారు కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి మూడు జయరాం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీవీపీని రద్దు చేయాలి



**పాలేరు, డిసెంబర్ 10 ( నినాదం):** వైద్య విధాన పరిషత్ (వీవీపీ) ని రద్దు చేయాలని నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. బుధవారం వివిధ డిమాండ్లతో కూడిన వినతి ్రతం ను డాక్టర్.రాజేష్ కు అందించారు.ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు మాట్లాడారు.వీవీపీ నుంచి తొలిగించి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ ను ఏర్పాటు చేయాలని కోరారు.ఉద్యోగులకు 010 అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.సెకండరీ హెల్త్ సర్వీసెస్ బలోపేతానికి అవసరమైన సిబ్బంది ని వెంటనే నియమించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు వరకుమారి, ఇందిరా,మాధవి,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనులు ప్రారంభం



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 10 (నినాదం) :** నగరంలోని 35వ డివిజన్ లోని నాందేవ్ వాడలోని పలు ప్రాంతాల్లో బీటీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. బుధవారం డివిజన్ లో ప్రారంభమైన బీటీ రోడ్డు పనులకు స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ ఎర్రం సుధీర్ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. డివిజన్ లో సీసీ రోడ్డు లేని ప్రాంతాల్లో బీటీ రోడ్డులు వేయించారు. డివిజన్ లో బీటీ రోడ్డు వేయడంతో కాలనీలో రోడ్లు సుందరంగా మారాయి. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

# పల్లెలే దేశానికి వెన్నెముక

**అధికారుల పనితీరుతోపే గ్రామాల పటిష్టం**

**ఏపీలో అనేక సంస్కరణలు తీసుకువస్తున్నా**

**ప్రతిభ ఆధారంగా పంచాయితీరాజ్ ఉద్యోగుల ప్రమోషన్లు**

**ఆదాయ వనరులు పెంచడంలోనూ ఉద్యోగులే కీలకం**

**పంచాయితీరాజ్ ఉద్యోగుల సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్**



**అమరావతి, డిసెంబర్10(నినాదం):** పల్లెలే దేశానికి వెన్నెముక అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పల్లెల కోసమే పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నా. పదేపదే సమీక్షలు నిర్వహించి సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నా అని అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ సహకారం, సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నామని.. అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇప్పుడు సంస్కరణల ద్వారా పదోన్నతలు ఎలా వచ్చాయో అందరికీ బాగా తెలుసన్నారు. మంగళగిరిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉద్యోగులతో ఆయన మాటామంతీ నిర్వహించారు. ఉద్యోగులు శాఖాపరమైన సమస్యలను పవన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడారు. పంచాయతీరాజ్ శాఖలో పదోన్నతులు ఇవ్వకపోవడం సరికాదనిపించింది. గత ప్రభుత్వంలో ప్రతి పోస్టుకు, బదిలీకి ఓ రేటు పెట్టారు. ఈ పద్ధతిని పూర్తిగా నిర్మూలించాలని చెప్పాను. పనులు చేసిన కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లుల చెల్లింపు చేయాలని ఆదేశించానని వెల్లడించారు. పంచాయతీరాజ్ అనుబంధ శాఖల్లో 2లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. సీనియారిటీ, సిన్సియారిటీ, పనితీరు ఆధారంగా పదోన్నతులు ఇవ్వాలని అధికారులకు చెప్పా. మంత్రులు, ఎమ్మెల్యేలు సిఫార్సులు కూడా ఆ పరిధిలో ఉంటేనే చెప్పాలని సూచించాను. 10 వేల మందికి పదోన్నతు లు కల్పించాం. పదోన్నతి వచ్చిన ఉద్యోగి ఇంట్లో పండుగ వాతావరణం ఉంటుంది. జీతాలు ఇంకా పెరగాలంటే రాష్ట్ర ఆదాయం పెరగాలి. ఆదాయం పెంపుపై అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. శశిభూషణ్‌కుమార్, కృష్ణతేజ, వెంకటకృష్ణ వంటి అధికారుల కృషి ప్రశంసనీయం. నా తండ్రి కూడా ప్రభుత్వ ఉద్యోగే.. అందుకే ఉద్యోగులపై సానుకూల భావన ఉందని పవన్ అన్నారు. కొన్ని సందర్భాల్లో నిర్ణయం తీసుకుంటే తప్పు.. తీసుకోకుంటే ఒప్పు అయిన పరిస్థితులు ఎదురయ్యాయని చెప్పుకొచ్చారు. అయినా కూడా తన పని తాను చూసుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. డిప్యూటీ సీఎంగా తన సొంత తెలివి తేటలు ఏమీ కూడా వాడడంలేదన్నారు. బలమైన అధికారులు తనతో ఉన్నారని.. రిఫామ్స్ తీసుకువచ్చి పనిచేశారని అన్నారు. గతంలో చాలా అంశాల్లో పారదర్శకత లేదని తన దృష్టికి తీసుకు వచ్చారని.. సమీక్షల సమయాల్లో చిన్న చిన్న మార్పులు తీసుకువచ్చి పని చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించామని తెలిపారు. తన తండ్రి ఒక ప్రభుత్వ ఉద్యోగి అని.. తనకు ఉద్యోగులంటే ఎనలేని గౌరవం ఉందని పేర్కొన్నారు. ఇంట్లో, ఆఫీసుల్లో ఉద్యోగులకు ఉండే సాధక బాధకాలపై తనకు అవగాహన ఉందని చెప్పుకొచ్చారు. ఉద్యోగులకు ఏమి చేయాలని ఆలోచన చేస్తే.. రిఫామ్స్ తేవాలని అధికారులు చెప్పారని అన్నారు. కష్టపడి పని చేసే వారికి ఎదుగుదల ఎంతో ముఖ్యమని భావించి అమలు చేశామని డిప్యూటీ సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో రోడ్లు, మౌలిక వసతులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. వారు ఉద్యోగుల ఇబ్బందులను కూడా కనీసం పట్టించుకోలేదన్నారు. తాము ఉద్యోగుల ఇబ్బందులు, గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రణాళికలు అమలు చేశామని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖలో దాదాపు రెండు లక్షల మంది అవుట్ సోర్సింగ్‌లో ఉన్నారని.. వీరికి పదోన్నతలు ఎలా చేయాలనే అంశంపై మాట్లాడితే వెంకటకృష్ణ వెన్నెముకలాగా పనిచేశారని తెలిపారు. నేటికి మన దగ్గర వ్యవస్థలు బలంగా ఉన్నాయంటే వెంకట కృష్ణ, శశిభూషణ్ లాంటి అధికారులు ఉండటమే కారణమని చెప్పారు. ఇదంతా ఒక్కరు చేసింది కాదని.. అందరూ సమిష్టిగా అధికారుల సమూహం పని చేయడం ద్వారానే ఈ ఫలితాలు వచ్చాయన్నారు. తాను ఎక్కడా జోక్యం చేసుకోలేదని.. క్లీన్ గవర్నెన్స్ కావాలని మాత్రమే అధికారులకు చెప్పానని తెలిపారు. తన తండ్రి తాలూకా అనుభవం తనకు పని చేసింది కాబట్టే.. సీనియారిటీ, క్యాపబులిటీ చూడాలని మాత్రమే చెప్పానన్నారు. బదిలీలు, పదోన్నతులపై అనేక మంది మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా సిఫార్సు లెటర్లు ఇచ్చారని.. అయితే వారు సిఫార్సు చేసిన అధికారికి అర్హత ఉంటేనే చేయాలని స్పష్టంగా చెప్పామన్నారు. ఉమ్మడి ఏపీలో కూడా ఈ విధానం అమలు కాలేదని.. ఈ కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం అయ్యిందని పవన్ చెప్పారు. పూర్తి పార్శదర్శకంగా పదోన్నతలు చేశామన్నారు. ఇదే స్ఫూర్తితో గ్రామాలలో మంచి సేవలు అందించాలని కోరుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ కూడా సంపదను పెంచిన తర్వాత హక్కుల గురించి, జీతాల పెంపు గురించి మాట్లాడాలని ఉద్యోగులకు తెలిపారు. ఆర్థిక వ్యవస్థ గాడిన పడకుండా.. అన్నీ ఒకేసారి చేయలేం అనేది గుర్తించాలని పవన్ అన్నారు. గ్రూప్ 1 ద్వారా ఎంపీడీఓలు, డీడీలుగా పదోన్నతిని చట్టబద్ధంగా అమలు చేశామని అన్నారు. సీఎం చంద్రబాబు సహకారం వల్లే నేడు ఇంతమందికి పదోన్నతులు కల్పించకలిగామన్నారు. పంచాయతీ కార్యదర్శి పేరును.. పంచాయతీ డెవలప్ మెంట్ ఆఫీసర్‌గా మార్చామని.. 73వ రాజ్యాంగ సూర్తితో గ్రామాలలో డీడీఓ కార్యాలయాలను ప్రారంభించా మన్నారు. ఎంపీడీఓ కార్యాలయాల్లో పూర్తిస్థాయి సిబ్బందితో పని చేసేలా చేశామని చెప్పారు. అన్ని స్థాయిల ఉద్యోగులు ఒకే చోట నుంచి పని చేసేలా సౌకర్యాలు కల్పించామన్నారు. మహిళలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వేధింపులు రాకుండా చూడాలని సూచించారు. ఉద్యోగులపై దాడి జరిగితే మాత్రం క్షమించేది లేదని.. వారి రక్షణ చాలా ముఖ్యమని స్పష్టం చేశారు. అది ప్రజాప్రతినిధి అయినా, రాజకీయ నేత అయినా చర్యలు తీసుకుంటామని అన్నారు. తన శాఖ పరిధిలో ఉన్న అధికారిని దూషిస్తే.. చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఉద్యోగులు, సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని పవన్ తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో ఉద్యోగులదే కీలక బాధ్యత అని.. మరింత విస్తృతంగా సేవలు అందించాలని అన్నారు. ప్రస్తుతం తీసుకు వచ్చిన సంస్కరణలు నేడు ఆరంభం మాత్రమే అని.. ముందు ముందు చట్టబద్ధంగా మరిన్ని సంస్కరణలు చేస్తామని వెల్లడించారు.

'ప్రతి ఉద్యోగి నా శాఖల్లో నా కుటుంబ సభ్యుడే.. ప్రజలకు సేవలు చేయడం మీ వంతు.. మిమ్మల్ని మంచిగా చూడటం మా బాధ్యత. మీకు ప్రమోషన్లు వస్తే ఎంత ఆనందం చూపారో.. మీ వద్దకు వచ్చే పౌరుడు కూడా మీ సేవలు ద్వారా అంతే ఆనందం పొందాలి. తప్పు చేస్తే నాతో సహా ఎవరైనా శిక్షార్హులే అనేది అందరూ గుర్తుంచుకోండి. పంచాయతీరాజ్ శాఖలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదించాలని కమిషనర్‌ను కోరుతున్నాను' అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## పరకామణి చోరీ కేసులో చట్టప్రకారం చర్యలు

**ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు.. విచారణ 16కు వాయిదా**



**అమరావతి, డిసెంబర్10(నినాదం):** తిరుమల పరకామణి చోరీ కేసులో ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. చోరీ కేసులో ఎన్వీఆర్ నమోదు చేసి చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకొనేందుకు సీఐడీ, ఏసీబీ డీజీలకు హైకోర్టు వెసులుబాటు కల్పించింది. చోరీ కేసు లోక్ అదాలత్ వద్ద రాజీ వ్యవహారంతో పాటు నిందితుడు రవికుమార్ ఆస్తులపై దర్యాప్తు కొనసాగించాలని సీఐడీ, ఏసీబీ డీజీలకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసేందుకు సేకరించిన సమాచారాన్ని పరస్పరం పంచుకోవాలని సీఐడీ, ఏసీబీ డీజీలకు సూచించింది. టీటీడీ అప్పటి ఏవీఎస్వో వై. సతీష్ కుమార్ పోస్టుమార్టం సర్టిఫికేట్‌ను సీల్డ్ కవర్లో రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు అందజేయాలని సీఐడీని ఆదేశించింది. కేసు దర్యాప్తులో భాగంగా సేకరించిన సమాచారాన్ని అవసరమైన మేరకు ఇన్‌కమ్‌ట్యాక్స్ డిపార్ట్‌మెంట్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌తో పంచుకోవాలని స్పష్టీకరించింది. సీఐడీ, ఏసీబీ డీజీలు దాఖలు చేసిన నివేదికలను పరిశీలించిన అనంతరం హైకోర్టు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం ఈనెల 16కు వాయిదా వేసింది.

## తిరుమలలో దుపట్టా మోసం

**దర్యాప్తు ప్రారంభించిన ఎసిబి**

**విరుద్ధంగా వ్యవహరించిన నాటి మండలి**

**మండిపడ్డ డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్**

**తిరుపతి, డిసెంబర్10(నినాదం):** తిరుమల దేవస్థానంలో రూ.54 కోట్ల నకిలీ పట్టు దుపట్టా మోసం బయటపడింది. ఈ విషయమై ఏసీబీ దర్యాప్తు ప్రారంభించింది. దీంతో త్వరలోనే మరిన్ని వివరాలు బయటపడనున్నాయి. అయితే, తాజాగా దీనిపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఓ జాతీయ మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. 'ఏదైనా దేవస్థానంలోకి వెళితే.. మీకు కొంత దుష్ప్రవర్తన కనిపిస్తుంది. పరకామణి విషయంలోనూ చాలా మంది చట్ట విరుద్ధంగా వ్యవహరించారు. టీటీడీలో ఎప్పటినుంచో కొంతమంది ఇష్టమెచ్చినట్లుగా చేశారు. ఈ మోసం ఇప్పుడు వెలుగులోకి రావడానికి ఏకైక కారణం.. మనకు బలమైన టీటీడీ బోర్డు, ప్రభుత్వం ఉండటమే. నేడు మనందరికీ ముఖ్యమంత్రి నుంచి మార్గదర్శకత్వం ఉంది. సరైన ప్రణాళికలతో ముందుకు సాగుతున్నాం. గతంలో మేము పుకార్లను మాత్రమే విన్నాం. ఇప్పుడు అక్కడ ఏం జరిగింది, ఏం చేశారో నిజాలు తెలుస్తున్నాయి. భారతదేశంలోని ఇతర మతాలతో పోలిస్తే.. ప్రభుత్వ చర్యలు, బహిరంగ ప్రకటనలకు సంబంధించి హిందువులను అవమానంగా చూస్తున్నారు. నేను గతంలో చెప్పినట్లుగా హిందువులను లక్ష్యంగా చేసుకుని నిలదీస్తున్నారు' అని ఉప ముఖ్యమంత్రి పవన్ చెప్పారు.

## విశాఖలో జెన్ జెడ్ పోస్టాఫీస్



**విశాఖపట్నం, డిసెంబర్10(నినాదం):** నేటి తరం యువతను పోస్టాఫీస్‌కు కనెక్ట్ చేసేలా విశాఖలోని ఏయూలో జెన్ జెడ్ పేరుతో పోస్ట్ ఆఫీస్ ప్రారంభమైంది. జెన్ జెడ్‌లో ఫ్రీ వైఫై సౌకర్యం, టెలివిజన్, సృజనాత్మకమైన ఆలోచనలు వ్యక్తం చేసేలా రూపకల్పన చేశారు. పోస్టాఫీస్ సేవలను క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి సులభంగా తెలుసుకోవచ్చు. నేటితరం యువతకు మరింత చేరువకావాలనే ఉద్దేశంతో జెన్ జెడ్ పోస్టాఫీస్‌ను ఏర్పాటు చేశామని పోస్టుమాస్టర్ సతీష్ వెల్లడించారు.

## ఇంటికో పారిశ్రామిక వేత్తకాదు..
## ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తల సబ్సిడీ చెల్లించండి

**దీక్షా శిబిరం వద్ద సిపిఎం**

**రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు**



**గుంటూరు, డిసెంబర్10(నినాదం):** ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తల సబ్సిడీ విడుదలపై ప్రభుత్వం వెంటనే కళ్ళు తెరవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మంగళగిరి ఏపీఐఐసీ భవనం గేటు వద్ద రాష్ట్రవ్యాప్తంగా 8,000 మంది ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు 100 శాతం సబ్సిడీ చెల్లించాలని ఏపీ జేఏసీ ఆధ్వర్యంలోనిరవధిక ధర్నా చేపట్టారు. ఈ శిబిరాన్ని సందర్శించిన శ్రీనివాసరావు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఇంటికొక పారిశ్రామిక వేత్తను చేస్తానని చంద్రబాబు నాయుడు చెప్పటం బాగానే ఉందని, ఉన్న ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఇవ్వవలసిన సబ్సిడీలను విడు దల చేయాలని అన్నారు. విడుదల చేయకపోవడం వలన పారిశ్రామికవేత్తలు వీధుల బయట తిరుగుతూ ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని తెలి పారు. ఏ రకమైన సహాయ సహకారాలనైనా అంది స్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సబ్సిడీలు చెల్లిస్తారని ఆశపడ్డారని? కానీ క్రమక్రమంగా అవి ఆవిరై పోయాయని తెలిపారు. దీంతో పారిశ్రామికవేత్తలుగా ఉన్న ఎస్సీ ఎస్టీ మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి దుర్భర పరిస్థితి ప్రభుత్వం కల్పించిందని విమర్శించారు. చంటి పిల్లలతో ఇక్కడకు వచ్చి ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణమన్నారు. గత ఐదు సంవత్సరాలుగా రావలసిన చెల్లింపులు రాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇక్కడకు వచ్చినవారిని వాష్ రూములకు కూడా పోనివ్వకుండా అధికారులు వారి పై జులుం ప్రదర్శించడం దారుణమన్నారు. కుల వివక్ష చూపుతున్నారని విమర్శించారు. కనీసం మం చినీటి సౌకర్యం కల్పించకపోవడం దారుణమన్నారు. ఇక్కడ కూర్చొని అన్నం తింటున్న ప్లేట్లను విసిరి వేయడం దారుణమైన చర్య అన్నారు. కనీసం మానవ హక్కుల కూడా లేకుండా ఇక్కడ అధికారి యంత్రాంగం ఉందని ధ్వజమెత్తారు. వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం పోలీస్ స్టేషన్లో కేసు పెట్టాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. ఇక్కడ ఉన్నది ప్రజాస్వామ్య ప్రభుత్వమా? అగ్రవర్ణ ప్రభుత్వమా అని ప్రశ్నించారు. పెద్ద కంపెనీలకు వందల కోట్ల రూపాయలను పూర్తిగా చెల్లించడం జరిగిందని అన్నారు. దీన్ని బట్టి చూస్తే సామాజికంగా అణిచివేసేందుకు ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. 600 కోట్ల రూపాయలు చెల్లించడానికి డబ్బులు లేకపోవడం దారుణమన్నారు. గూగుల్ కు 22 వేల కోట్ల రూపాయలు ఇవ్వడానికి ఎక్కడ నుంచి వచ్చాయని ఆయన ప్రశ్నించారు. రాజకీయాలకు అతీతంగా పరిపాలన చేస్తున్నామని చెప్పే రాష్ట్ర ప్రభుత్వం పార్టీ లాగా చూడడం దారుణమని అన్నారు. నెల్లూరులో పెంచలయ్యను హత్య చేసినా ఖండించలేని పరిస్థితిలో హోం మంత్రి ఉన్నారని అన్నారు. అలాంటి హోం మంత్రి ఇక్కడ మహిళలను అవమానపరుస్తున్నప్పటికీ పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. ఈ సమస్యను సామాజికంగా అణగారిన ప్రజల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తెలియజేస్తుందని అన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్రా మాల్యాద్రి మాట్లాడుతూ ?. ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు 100 శాతం రాయితీలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలోనే కెవిపిఎస్ తరఫున ఈ శాఖ ఉన్నతాధికారులకు లేఖలు కూడా రాయడం జరిగిందని అన్నారు. సిపిఎం నాయకులు కూడా లేఖలు రాశారని అన్నారు. అయినప్పటికీ ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. రాయితీలు విడుదల చేసే వరకు ఇక్కడే ఉండి సాధించుకోవాలని వి.శ్రీనివాసరావు కోరారు.

## ప్రజల ఆకాంక్షల మేరకు పథకాల్లో మార్పులు

**అప్పల రీ షెడ్యూల్‌తో వడ్డీ భారం తగ్గే ఛాన్స్**

**వృద్ధిరేటు పెంచేందుకు అవసరమైన చర్యలు**

**ఉన్నతాధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు**



**అమరావతి, డిసెంబర్10(నినాదం):** ప్రజల ఆకాంక్షల మేరకు పథకాల్లో మార్పులు, చేర్పులు జరగాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి శాఖ చేసిన పనులన్నీ తన వద్ద రికార్డు రూపంలో ఉన్నాయని చెప్పారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌వోడీల సదస్సు నిర్వహించారు. వృద్ధిరేటు పెంపునకు తీసుకోవాల్సిన అంశాలు, అమలు ప్రణాళికపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని దిశానిర్దేశర చేశారు. అధిక వడ్డీలతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని.. అప్పులు రీ షెడ్యూల్ అయితే వడ్డీ భారత తగ్గుందని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏడాదికి రూ. 7 వేల కోట్లు ఆదా అవుతుందని ఆయన వివరించారు. కేంద్ర నిధులను ఖర్చు పెట్టండి.. యూసీలు ఇవ్వండని వారిని కోరారు. ఫైళ్లళ్లను పెండింగులో పెట్టొద్దని మంత్రులు, ఉన్నతాధికారులకు సూచించారు. పని తీరు మెరుగు పరచుకోవాలంటూ వారికి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశంచేశారు. అనంతపురం వేరుశనగ రైతులకు దేశంలోనే తొలిసారి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాం. ఆ జిల్లాలో కరవు తీర్చేందుకు ఇజ్రాయెల్ సాంకేతికతను పరిశీలించాం. రాయలసీమలో పశువులకు గడ్డి కూడా దొరకని పరిస్థితి ఉండేది. అనంతపురం జిల్లాలో నాణ్యమైన వేరుశనగ పండేలా చర్యలు చేపట్టాం. అన్నా హజారే, రాజేంద్రసింగ్ స్ఫూర్తితో జలసంరక్షణ చేపట్టాం. రాయలసీమలో ఇప్పుడు భూగర్భజలాలు పైకి వచ్చాయి. భూగర్భజలాలు 3 మీటర్లకు చేరితే ఖర్చుపెట్టే బ్జడెట్ తగ్గుతుంది. సౌరశక్తి వినియోగించుకుంటే విద్యుత్ డిమాండ్ బాగా తగ్గుతుంది. ఈ ఏడాది కరెంట్ ఛార్జీలు పెంచం. దేశంలో ఇండస్ట్రియల్ పార్కులు ఎక్కువగా ఉన్న రాష్ట్రం మనదే' అని చంద్రబాబు అన్నారు.మరోవైపు ధాన్యం కొనుగోళ్లపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. 23 జిల్లాల్లో ఇప్పటి వరకూ 18.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారులు వివరించారు. గతేడాదితో పోలిస్తే 32 శాతం మేర ధాన్యం కొనుగోళ్లు పెరిగాయని ఈ సందర్భంగా తెలిపారు. మొత్తం 2,606 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రొక్యూర్‌మెంట్ ప్రక్రియ జరుగుతున్నదని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల వద్ద 7.89 కోట్ల గోనె సంచులను రైతులకు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలోనే రూ.4,085 కోట్ల మేర చెల్లింపులు జరిపినట్లు పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు వివరించారు. ఈ ఏడాది మొత్తంగా 50.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్న ఈ సమీక్షా సమావేశంలో వివరించారు. ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తోపాటు వ్యవసాయ, పౌరసరఫరాలు, ఆర్థిక శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఈ సమావేశంలో వివిధ శాఖలపై ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు, కార్యదర్శులు, పలు విభాగాల అధిపతుల పాల్గొన్నారు.

## పంచాయితీ అధివృద్ధి అధికారిగా కార్యదర్శులు

**డిప్యూటి సిఎం పవన్‌కు ఉద్యోగుల కృతజ్ఞతలు**

**అమరావతి, డిసెంబర్10(నినాదం):** పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగులతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శాఖాపరమైన సమస్యలను ఉద్యోగులు, అధికారులు పవన్‌కు వివరించారు. పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ అభివృద్ధి అధికారులుగా మార్చడంపై వారు కృతజ్ఞతలు తెలిపారు. డీడీవో వ్యవస్థ ఏర్పాటును స్వాగతించారు. చాలాకాలంగా ఎదురుచూస్తున్న పదోన్నతులు లభించడంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శులను సొంత మండలంలో పనిచేసే అవకాశం కల్పించాలని కోరారు. గ్రామ సచివాలయ ఉద్యోగులను పంచాయతీ విభాగం నుంచి వేరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీరాజ్‌శాఖలోనే డిపార్ట్‌మెంటల్ పరీక్షలు పెట్టడం సరికాదని పవన్ దృష్టికి తీసుకెళ్లారు. జోనల్ వ్యవస్థలో కొన్ని ఉద్యోగాల పదోన్నతులకు ఎదురవుతున్న ఇబ్బందులను ఆయన ముందు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు శశిభూషణ్‌కుమార్, కృష్ణతేజ, రేవు ముత్యాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సర్పంచ్‌ల ఇష్టానుసారం : చర్యలకు డిప్యూటి సిఎం ఆదేశం


**అమరావతి, డిసెంబర్10(నినాదం):** పంచాయతీరాజ్ సిబ్బంది విషయంలో పలువురు సర్పంచ్‌లు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారంపంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు సిబ్బందితో మాటా మాంతీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారంటూ పవన్ దృష్టికి పంచాయతీ రాజ్ సిబ్బంది తీసుకెళ్లారు. నెలంతా కష్టపడి పని చేసినా జీతాలు, బిల్లుల విషయంలో కొన్ని చోట్ల సర్పంచ్‌లు ఇబ్బందులు పెడుతున్నారని.. సకాలంలో సంతకాలు చేయకపోవడంతో జీతాలు కూడా అందడం లేదని తెలియజేశారు. సర్పంచ్‌లు చెప్పిన విధంగా పంచాయతీ సెక్రటరీలు పని చేస్తూ సిబ్బందిని, కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని పంచాయతీ రాజ్ సిబ్బంది పవన్‌కు తెలిపారు. దీనిపై వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం.. నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్న సర్పంచ్‌ల జాబితా సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇక నుంచి పని చేసిన వారికి ఎక్కడా జీతాలు ఆగకుండా సకాలంలో అందేలా చర్యలు ఉంటాయని హామీ ఇచ్చారు. హెచ్చరికలు చేసిన తరువాత కూడా సర్పంచ్‌లు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## గుడివాడలో ప్రత్యక్షమైన కొడాలి నాని

**18 నెలల విరామం తరువాత ప్రత్యక్ష రాజకీయాల్లోకి**

**వైకాపా కోటి సంతకాల**

**సేకరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే**



**విజయవాడ, డిసెంబర్10(నినాదం):** సుదీర్ఘ విరామం తర్వాత క్రియాశీల గుడివాడ రాజకీయాల్లో మాజీ మంత్రి కొడాలి నాని ప్రత్యక్షమయ్యారు. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో ఆయన పాల్గొన్నారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత పార్టీ కార్యక్రమంలో తొలిసారి పాల్గొన్నారు కొడాలి. ఎన్నికల్లో ఓటమి, అనారోగ్య సమస్యలతో దాదాపు 18 నెలలుగా ప్రత్యక్ష రాజకీయాలకు మాజీ మంత్రి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న కొడాలి నాని.. గవర్నర్‌కు అందించే వినతిపత్రంలో సంతకం చేశారు. ఆపై వినతి పత్రాలను జిల్లా కమిటీకి అందించే పార్టీ శ్రేణుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ శ్రేణులతో కొడాలి నాని ఉత్సాహంగా మాట్లాడారు. రాష్ట్రంలోని పేద విద్యార్థులకు వైద్య విద్య అందాలనే మంచి సంకల్పంతో మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలో ఏర్పాటుకు పునుకున్నారని కొడాలి నాని అన్నారు. వైసీపీ పాలనలో ఐదు కళాశాలలు పూర్తి చేయగా... మరో ఐదు కళాశాలల నిర్మాణం తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. పేద ప్రజలు, విద్యార్థులకు ఉపయోగపడే ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, హాస్పిటల్స్ ప్రైవేటీకరణ దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ కుట్రను అడ్డుకునేందుకు మాజీ సీఎం జగన్ ప్రజలతో కలిసి పోరాటాన్ని మొదలుపెట్టారన్నారు. ఈూము తలపెట్టిన ఉద్యమానికి ప్రజల నుంచి చక్కటి స్పందన వచ్చిందని చెప్పారు. ప్రజల విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకొని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాభిష్టానికి అనుకూలంగా వ్యవహరించాలని కేంద్రాన్ని కోరనున్నట్లు తెలిపారు. ఉద్యమంలో తాము సేకరించిన వినతి పత్రాలను వైసీపీ అధినేత జగన్ నాయకత్వంలో గవర్నర్‌కు అందజేయనున్నట్లు మాజీ మంత్రి కొడాలి నాని పేర్కొన్నారు.

## వడ్డమానులో రెండోవిడత ల్యాండ్ పూలింగ్

**మంత్రి నారాయణకు**

**రైతుల అంగీకారం**



**అమరావతి, డిసెంబర్10(నినాదం):** రాజధాని అమరావతిలోని తుళ్ళూరు మండలంలో మంత్రి నారాయణ బుధవారం పర్యటించారు. వడ్డమాను గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుళ్లూరు మండలం వడ్డమాను గ్రామంలో రెండో విడత ల్యాండ్ పూలింగ్‌కు రైతులు అంగీకారం తెలిపారు. అయితే కౌలు ప్యాకేజీ పెంచాలని మంత్రికి రైతులు వినతి చేశారు. గ్రామానికి చెందిన ముగ్గురు రైతులు తమ పాసుపుస్తకాలను మంత్రి నారాయణకు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఏడు గ్రామాల్లో 16.666 వేల పైచిలుకు భూమి అవసరమన్నారు. 2014 -19 లో రాజధాని రైతుల సలహాలతో పాలసీ నిర్ణయించామని.. అదే విధంగా రైతులతో చర్చించి వారి నిర్ణయాల ప్రకారం ముందుకు వెళ్తామని చెప్పారు. ప్రభుత్వం మారటం వలన గత ప్రభుత్వం కేసుల వల్ల జాప్యం జరిగిందన్నారు. తమ పరిధిలో చేయగలిగిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రోడ్లు, డ్రైన్లు సరి చేయమని రైతులు కోరారని.. అది పూర్తి చేస్తామని చెప్పారు. 29 గ్రామాలను అభివృద్ధి చేయడానికి రూ.900 కోట్లు అవసరమని తెలిపారు. ఆరు నెలల్లో తొమ్మిది గ్రామాలను అభివృద్ధి చేయడానికి ఆదేశాలు ఇచ్చామన్నారు. వడ్డమాను గ్రామాన్ని కూడా అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రైతులు ఏ విధంగా అడిగితే అలా అభివృద్ధి చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.





# రాహుల్ కన్నా ప్రియాంక బెటర్!

**లోక్‌సభలో రెండు రోజుల పాటు రెండు అంశాలపై జరిగిన చర్చలో..విపక్ష సభ్యులు మాట్లాడిన తీరును పరిశీలిస్తే.. రాహుల్ తన అపరిపక్వతను మరోమారు బయట పెట్టుకున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంకా వాద్రా మాత్రం పరిణతి చెందిన రాజకీయ నేతగా రాణించారు. వందేమాతరంపై చర్చలో ప్రియాంక ఓ రకంగా మోడీని అడ్డుకుని తీరారనే చెప్పాలి. నెహ్రూ ద్రోహం గురించి మోడీ మాట్లాడిన సందర్భంలో ఆమె గట్టిగానే ఎదుర్కొన్నారు. ఇవాళ జరుగుతున్న అభివృద్ధికి అంతా నెహ్రూ వేసిన పునాది అని గట్టిగా చెప్పగలిగారు. అలాగే వందేమాతరం ప్రస్తావన ద్వారా నెహ్రూను ఎండగట్టాలన్న తీరును కూడా తప్పు పట్టారు. ఒకవేళ నెహ్రూ గురించి అయితే ఓ రోజంతా చర్చిద్దామని, తిరిగి మళ్లీ నెహ్రూ జోలికి వెళ్లవద్దని అన్నారు. అయితే ఆమె మాట్లాడిన తీరు పరిణతి చెందిన రాజకీయ నేతగా కనిపించారు. సమస్యలను లోతుగా ఎత్తిచూపి మాట్లాడే సత్తా ఉన్న నేతగా కనిపించారు. రాహుల్‌తో పోలిస్తే ఆమె చాలా మెరుగైన నాయకత్వ లక్షణాలను కనబర్చారు.**

ఎడిటోరియల్

రాజకీయంగా మోడీని లేదా బిజెపిని ఎదుర్కొనే విషయంలో ఆమె సందర్భోచితంగా మాట్లాడ కలుగుతున్నారు. ఈ లెక్కన కాంగ్రెస్‌కు ఆమె సరైన నేతగా దారి చూపగల రని భావించవచ్చు. ఎందుకంటే రాహుల్ కేవలం ఓట్ చోరీ అని నిందించడం తప్ప ఆధారాలను సమర్పించే ప్రయత్నం ఇప్పటి వరకు చేయలేదు. బీహార్‌లో ఇదే నినాదంతో పోయి బొక్కబోర్లా పడ్డారు. అయినా ఆయనలో మార్పు కనిపించడం లేదు. ఎందుకంటే పార్లమెంటులో కూడా మళ్లీ ఇదే విధంగా తన పాతపాటనే పాడారు. ఓట్ల తొలగింపు ప్రక్రియ సర్‌ను తప్పుపట్టడమే పెద్ద తప్పు. రాజ్యాంగ వ్యవస్థను పనిచేయకుండా అడ్డుకున్నట్లేనని గురించడ లేదు. ఓట్ల తొలగింపు ద్వారా అర్హులైన ఓటర్లను గుర్తించ కేసు వేయించివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడిరచేది. సుప్రీం కూడా ఇదే కోరింది. కానీ రాహుల్ అది చేయలేదు. తాజాగా పార్లమెంటులోమంగళవారం సర్ ప్రక్రియపై రాహుల్ మాటలు పేలవంగా ఉన్నాయి. ప్రజలను ఆకట్టుకునేలా ప్రసంగం లేదు. అలాగే తప్పులను ఎత్తిచూపే విధంగానూ లేదు. కేవలం ఆర్‌ఎస్‌ఎస్‌ను దుమ్మెత్తి పోయడం ద్వారా మైనార్టీ ఓటు బ్యాంక్‌ను పదిల పర్చుకునే ఎత్తుగడ ప్రదర్శించారు. ఓటుచోరీ అనేది అతిపెద్ద దేశద్రోహమని, ఎన్నికల సంఘంతో కలిసి భాజపా దానికి పాల్పడుతోందని రాహుల్‌గాంధీ మరోసారి ఆరోపించారు. ఎన్నికల సంస్కరణలపై మంగళవారం లోక్‌సభలో ప్రత్యేక చర్చలో ఆయన తన పాత మాటలనే రికార్డుగా వినిపించారు. దేశ మూలాలనే దెబ్బతీసేలా ఓటుచోరీ జరుగుతోందని, సంస్థాగత వ్యవస్థ మొత్తాన్ని ఆరెస్సెస్ టోకుగా గుప్పిట పట్టిందని చెప్పడం ద్వారా వ్యవస్థను తప్పు పట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఎన్నికల సంఘం ఇదే చేసేది. భారత ప్రజాస్వామ్యానికి భంగం కలిగేలా ఎన్నికల సంఘాన్ని భాజపా వాడుకుంటోందని ఆరోపించడం ద్వారా ప్రజలల్లో తనకు ఇమేజ్ లేదని చెప్పుకున్నారు. ఎన్నికలకు నెల ముందు మెషీన్ రీడబుల్ నమూనాలో అన్ని పార్టీలకూ ఓటర్ల జాబితాలు ఇవ్వండని అడగడంలో తప్పు లేదు. కానీ నేతలు నిష్పాక్షికంగా ఉన్నప్పుడే ఎన్నికల సంస్కరణలు సాధ్యమవుతాయని గుర్తించాలి. కాంగ్రెస దేశంలో దశాబ్దాల పాటు పాలన చేసింది. దీనికి ఓట్ చోరీ కారణమని అనుకోవాలా అన్నది రాహుల్ చెప్పాలి. ఎన్నికలవ్యవస్థపై దాడిచేసే బదులు నిర్మాణాత్మక విమర్శలు,సూచనలు చేసివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడిరచేది. అందుకే ప్రియాంకతో పోలిస్తే రాహుల్‌కు విషయ పరిజ్ఞానం తక్కువని తేలిపోయింది. నిజానికి బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును పరిశీలిస్తే విపక్షం పట్ల ప్రజల విముఖత ప్రతిబింబించింది. లాలూ కుటుంబంతో పాటు, రాహుల్ తీరుపై అంటే కాంగ్రెస్‌పై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా ప్రతిబింబించింది. ఈ ప్రజాతీర్పును ప్రజలంతా అంగీకరించి నా, రాహుల్ మాత్రం అంగీకరించడం లేదు. ఓట్ చోరీ మాయలో పడ్డ ఆయన మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. సర్ ప్రక్రియను కూడా తప్పు పట్టడం రాజ్యాంగ వ్యవస్థల పనితీరును ప్రశ్నించడం తప్ప మరోటి కాదు. రాహుల్ పరిణతి రాజకీయాలు అవలంబించాలి. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజలు నిరంతరం ఎదుర్కొం టున్న ప్రధాన విషయాలను ప్రస్తావించడం లో రాహుల్ విఫలం అయ్యారు. పార్లమెంటులో అనేక సమస్యలను ప్రస్తావించి చర్చించడంలో విపక్షనేతగా విఫలం అయ్యారు. విపక్షాల పట్ల ప్రజల్లో ఒక ప్రగాఢ ఆకాంక్షను నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. బిహార్‌లో మాత్రమే ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టింది. ఇప్పుడు బెంగాల్ సహా అనేక రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ మొదలయ్యింది. బెంగాల్లో మమతా బెనర్జీ కూడా మొత్తం ప్రక్రియనే వ్యతిరేకిస్తోంది. ఇది ఎంతవరకు సబబో ఆలోచించాలి. ప్రజలు ఏం సమస్యలు ఎదుర్కొంటున్నారో..పార్లమెంట్ వేదికగా వాటికి ఎలాంటి పరిష్కారం చూపాలో అన్నది వపక్ష పార్టీల బాధ్యత. కేవలం ఓట్ చోరీ నినాదాలతో ముందుకు నడవలేరు. పార్లమెంటులో ఆయా అంశాలపై చర్చ జరక్క పోవడానికి కారణం ఇదే. అందుకు విపక్ష పార్టీలదే బాధ్యత. కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు ప్రియాంకను విపక్ష నేతగా చేస్తే మంచిది. ఆమెను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి. అప్పుడు ఆమె రాటుదేలుతుందనడంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు.

### సమాజ సంస్కరణలో అజరామర ఘట్టం

# 1891 రాజమండ్రి పునర్వివాహ ప్రస్థానం

**అంధకారాన్ని చీల్చిన వెలుగు: తెలుగునాట.. తొలి వితంతు పునర్వివాహం**

1891, డిసెంబర్ 11...తెలుగునాట మొట్టమొదటి వితంతు పునర్వివాహం కందుకూరి వీరేశలింగం పంతులు ఆధ్వర్యంలో, రాజమండ్రిలో జరిగిన దినం

తెలుగు సమాజంలో 19వ శతాబ్దం రెండో భాగం సంస్కరణల మేలుకొలుపు కాలం. విద్వేషపు, వెనుకబాటు ఆచారాల కాటుకు చిక్కుకున్న సమాజాన్ని వెలిగించేందుకు కొంతమంది దూరదృష్టి గల మేధావులు ముందుకు వచ్చి స్త్రీ పురుషుల హక్కుల సమానత్వంపై ప్రగతిశీల చైతన్యం నింపారు. ఆలోచనల ఆరంభంలోనే వితంతువుల దుస్థితి అత్యంత భయంకరంగా నిలిచింది. ఆ కాలంలో వితంతువుల సంఖ్య పెరుగుతున్నా, వారిలో 85 శాతం మందికి పైగా జీవనోపాధి లేకుండా, కుటుంబ అవమానాలతో, సామాజిక అడ్డంకులతో బాధితులై ఉన్నట్లు 19వ శతాబ్దం చివరన బ్రిటీష్ రికార్డులు నమోదు చేశాయి. వితంతువు సంప్రదాయ పునర్వివాహం అనేది అప్పుడు ఒక కల్పనలా కనిపించింది. ఈ నేపథ్యాన్ని ఛేదించిన మహోన్నతుడు కందుకూరి వీరేశలింగం పంతులు.

కందుకూరి వీరేశలింగం పంతులు అప్పటికే విద్యోదయం, స్త్రీ విముక్తి, బాల్యవివాహాల నిర్మూలన వంటి విషయాల్లో పురోగామి రచనలు చేస్తున్న కాలం. రాజమండ్రి విద్యా సంస్థల్లో గురువుగా పనిచేస్తూ, గ్రంథాల ద్వారా





జ్ఞానోదయం వెలుగు విస్తరించే ప్రయత్నం చేశారు. వితంతువుల పునర్వివాహం అనేది కేవలం సమాజ సంస్కరణ కాదు; మహిళా జీవన హక్కులను తిరిగి సమాజంలో స్థాపించేందుకు చేసిన సాహసోపేత పునాదిరాయి. 1856లో హిందూ వితంతు పునర్వివాహ చట్టం బ్రిటీష్ పాలనలో అమల్లోకి వచ్చినా, దక్షిణ భారతదేశంలో, ముఖ్యంగా తెలుగు ప్రాంతాల్లో, ఆ చట్టం కాగితాల మీద మాత్రమే నిలిచిపోయింది. 30 సంవత్సరాల పాటు ఒక్క వితంతు వివాహం కూడా ప్రాక్టికల్‌గా నమోదు కాలేదంటే సమాజ ప్రతిఘటన తీవ్రత అర్థమవుతుంది.

అలాంటి ఘడియలో, 1891 డిసెంబర్ 11 న రాజమండ్రిలో కందుకూరి వీరేశలింగం పంతులు ఆధ్వర్యంలో మొట్టమొదటి వితంతు పునర్వివాహం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమం కోసం ఆయన పొందిన వ్యతిరేకత, విమర్శలు, బెదిరింపులు అసాధారణమైనవి. సంస్కార వాదులు, సంప్రదాయ ధర్మ గురువులు, స్థానిక సామాజిక వర్గాలు అన్నివైపులా ఒత్తిడి పెంచినా, ఆయన వెనక్కి తగ్గలేదు. పునర్వివాహానికి ముందుగా వధూవరుల భద్రత కోసం పోలీసు రక్షణను కూడా ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. రికార్డుల ప్రకారం, ఆ సమయంలో రాజమండ్రిలో 400కి పైగా ప్రజలు ఈ వివాహానికి సాక్షులయ్యారు. ఈ సంఘటన తరువాత కేవలం ఐదేళ్ల వ్యవధిలో ఆంధ్ర ప్రాంతంలో 20కి పైగా వితంతు పునర్వివాహాలు నమోదవడం ఈ చారిత్రక ఘట్టం తెచ్చిన ప్రభావానికి నిదర్శనం.

ఈ వివాహాన్ని కందుకూరి 'మానవధర్మ యజ్ఞం'గా స్వయంగా పిలుస్తారు. సమాజాన్ని బిగించిపట్టిన మూఢాచారాలను విరిచి, కొత్త ఆలోచనలకు మార్గం వేసిన ఈ చర్య వలన ఆలోచనా సంస్కరణలు వేగం పుంజుకున్నాయి. ఆ కాలంలోని పత్రికలు, ముఖ్యంగా వివేకవార్త, హితవాది, సత్యవాది వంటి సంస్కరణ ప్రచురణలు ఈ ఘట్టాన్ని భారతీయ సామాజిక పునరుజ్జీవనంలో ముఖ్య మైలురాయిగా వర్ణించాయి. వితంతువుల పట్ల తగిన గౌరవం, విద్య, జీవన భద్రత అనే మూడు ప్రధాన సూత్రాలను పంతులు ప్రతిపాదించగా, వాటిని తరువాతి దశాబ్దాల్లో స్త్రీ సాధికారత ఉద్యమాలు మరింత విస్తరించాయి.

ఈ చారిత్రక కార్యక్రమం తర్వాత కందుకూరి వీరేశలింగం పంతులుకు తెలుగు సమాజంలో ఆలోచనా విప్లవకారుడనే బిరుదు స్థిరపడింది. ఆయన కృషి ఫలితంగా 20వ శతాబ్దం ఆరంభానికి రాగానే ఆంధ్ర ప్రాంతంలో వితంతు విద్యాలయాలు, స్త్రీ శిక్షణ కేంద్రాలు స్థాపితమవగా, 1910 నాటికి బ్రిటీష్ గెజిట్ ప్రకారం 150కి పైగా వితంతు పునర్వివాహాలు నమోదైనట్లు రికార్డులు తెలియజేస్తున్నాయి.

మన సమాజ చరిత్రలో 1891 రాజమండ్రి వితంతు పునర్వివాహం ఒక సాహసఘట్టం మాత్రమే కాదు; అది మానవత్వానికి, న్యాయం–సమానత్వాలకు ప్రతీక. ఒకే ఒక్క సంఘటన పునర్వ్యవస్థీకరణ శక్తిగా మారి ఎలా తరాల సామాజిక మానసికతను మార్చగలదో తెలుపుకొచ్చిన అద్భుత ఘట్టం. తెలుగు సమాజం ఈరోజు పొందుతున్న స్త్రీ స్వాతంత్ర్యం, విద్యావకాశాలు, న్యాయహక్కుల పునాది అచ్చంగా అక్కడే నిలుస్తుంది. కందుకూరి వీరేశలింగం పంతులు వెలిగించిన దీపం అప్పటి చీకటిని తొలగించినంత మాత్రమేకాక, ఆధునిక సమాజ నిర్మాణం వైపు తొలి వెలుగు కిరణంగా నిలిచింది.

- రామ కిష్టయ్య సంగన భట్ల

# పిల్లల జీవన ప్రమాణ పెంపునకు యునిసెఫ్ కృషి

**డిసెంబర్ 11... యునిసెఫ్ దినోత్సవం**

**అభివృద్ధి చెందుతున్న దేశాలలో పిల్లలు, వారి తల్లుల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి ఈ సంస్థ కృషి చేయడమే లక్ష్యంగా యునిసెఫ్ ఏర్పాటు జరిగింది. ఐక్య రాజ్య సమితి సంబంధిత అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి లేదా ఐక్య రాజ్య సమితి అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి- యునిసెఫ్ (UNICEF లేదా UNCF) - 1946 డిసెంబరు 11న సంస్థ ఏర్పాటైంది. ప్రధాన కార్యాలయం న్యూయార్క్ నగరంలో ఉంది. మొదట దీనిని ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ పిల్లల అత్యవసర నిధి (యునిసెఫ్) అని పిలిచారు. ప్రస్తుతం దీని పేరులో "అంతర్జాతీయ ", "అత్యవసర " అనే పేర్లను తొలగించి ఐక్య రాజ్య సమితి బాలల నిధి అని వ్యవహరిస్తున్నారు.**




రెండవ ప్రపంచ యుద్ధానంతరం 1946 నుండి 1950 వరకు, "అత్యవసర అవసరాల విధానం" అంటే పిల్లల ఆహారం, దుస్తులు, ఆరోగ్య అవసరాలను, ముఖ్యంగా ఐరోపాలో యునిసెఫ్ పన్నెండు దేశాలలో ఐదు మిలియన్ల పిల్లలకు వివిధ రకాల దుస్తులను పంపిణీ చేసింది. క్షయవ్యాధికి వ్యతిరేకంగా ఎనిమిది మిలియన్లకు టీకాలు వేసింది. పాల ప్రాసెసింగ్, పంపిణీ సౌకర్యాలను పునర్నిర్మించింది. ఐరోపాలో మిలియన్ల మంది పిల్లలకు రోజువారీ అనుబంధ భోజనాన్ని అందించింది. 1951–1960 మధ్య కాలంలో, యునిసెఫ్ అత్యవసర అవసరాలను తీర్చడం కొనసాగించింది. అదే సమయంలో దీర్ఘకాలిక ప్రాయోజిత కార్యక్రమాలకు చేపట్ట నిర్ణయించింది. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటానికి, యునిసెఫ్ క్షయ, కుష్టు వ్యాధి, మలేరియాకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించింది. పర్యావరణ పారిశుద్ధ్యం కోసం నిబంధనలు రూపొందించింది. తల్లి, పిల్లల ఆరోగ్య సంరక్షణ విద్యను ప్రోత్సహించింది. పిల్లలకు పోషక ప్రమాణాలను పెంచడానికి, యునిసెఫ్ దేశాలకు తక్కువ–ధర, అధిక ప్రోటీన్ కలిగిన ఆహార పదార్థాలను ఉత్పత్తి చేయడానికి, అలాగే పంపిణీ చేయడానికి సహాయపడింది. ప్రజలను వారి ఉపయోగంలో అవగాహన కల్పించడానికి ప్రోత్సహించింది. పిల్లల సాంఘిక సంక్షేమం కోసం, యునిసెఫ్ పిల్లల పెంపకం, గృహ మెరుగుదలపై తల్లులకు అనధికారిక శిక్షణ, డే కేర్, పొరుగు కేంద్రాలు, కుటుంబ సలహా, యువజన క్లబ్‌ల ద్వారా పిల్లలకు సహాయక సేవలను ఏర్పాటు చేసింది. 1961–1970 కాలంలో యునిసెఫ్ పిల్లలకు దేశ అభివృద్ధికి సహాయం చేసే భావనను పెంపొందించే కార్యక్రమాలకు అనుసరించింది. జాతీయ విధానం, పిల్లలకు సహాయపడే కార్యక్రమాల మధ్య పరస్పర సంబంధాన్ని గుర్తించి, "దేశం విధానం" అని పిలువబడే ఈ విధానం, యునిసెఫ్ పిల్లల అవసరాలను తీర్చడంలో ప్రతి దేశం తాను ఏర్పాటు చేసిన ప్రాధాన్యతలను తగిన మార్గాల్లో అమలు చేయడానికి అనుమతించింది. పర్యవసానంగా, పిల్లల మేధో, మానసిక, వృత్తిపరమైన అవసరాలతో పాటు వారి శారీరక అవసరాలను తీర్చడం, యునిసెఫ్ ఉపాధ్యాయ విద్య, పాఠ్యాంశాల సంస్కరణలకు సహాయం అందించింది, పూర్వ వృత్తి శిక్షణ కోసం నిధులు కేటాయించింది. సాంకేతికం విద్యను, సమాచారాన్ని ప్రోత్సహించింది. డెబ్బైల దశాబ్దంలో, యునిసెఫ్ అభివృద్ధి చెందుతున్న దేశాలలో పిల్లల జీవన ప్రమాణాలను పెంచడానికి ప్రయత్నించింది. దాని ప్రయత్నాలను సంబంధిత ప్రభుత్వాలతో సమన్వయం చేసింది. అంతర్జాతీయ, బహుళజాతి, ఆదాయ వనరుల సమ కూర్పుకు ప్రభుత్వేతర ఏజెన్సీల నుండి మద్దతును పొందాలని యునిసెఫ్ భావించి, తదనుగుణ చర్యలు చేపట్టింది.

యునిసెఫ్ 70 సంవత్సరాల చరిత్రకు సంబంధించిన గణాంకాలు సాధించిన నిర్మాణాత్మక పనిని స్పష్టం చేస్తుంది.

కోట్లాది మంది పిల్లలు పరీక్షించ బడ్డారు. చికిత్స పొందారు. చికిత్స కోసం పరీక్షించ బడ్డారు. క్షయవ్యాధికి నివారణ టీకాలు, మలేరియా, కుష్టు వ్యాధి నుండి అనేక మిలియన్ల మంది రక్షించ బడ్డారు.

గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, ప్రసూతి వార్డులు, ఉపాధ్యాయ శిక్షణా పాఠశాలలు, ప్రాథమిక మరియు మాధ్యమిక పాఠశాలలు, ప్రీ–వృత్తి శిక్షణా పాఠశాలలు, ప్రీ–వొకేషనల్ బోధకులకు శిక్షణ ఇవ్వడానికి పాఠశాలలు, ఆహార సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి పాఠశాలలు; పోషకాహార కేంద్రాలు మరియు కమ్యూనిటీ గార్డెన్స్, పాఠశాల తోటలు, క్యాంటీన్లు; డే కేర్ సెంటర్లు, మహిళా క్లబ్‌లు మరియు కమ్యూనిటీ సెంటర్లకు ఇచ్చిన పరికరాలు; బిలియన్లలో దుస్తు పంపిణీ, అనుబంధ భోజనం; వరదలు, భూకంపాలు, ఇతర ప్రకృతి వైపరీత్యాలకు గురైన లక్షలాది మందికి అత్యవసర సహాయం అందించబడింది.

యునిసెఫ్ పిల్లల ప్రదర్శనల కోసం సినిమాలను విడుదల చేసింది. ఈ చిత్రాలలో ఆంగ్లంలో నాలుగు ఉన్నాయి. పిల్లలను ప్రభావితం చేసే పట్టణీకరణ సమస్యలపై ఒక డాక్యుమెంటరీ, డిజైన్ నుండి అమ్మకం వరకు యునిసెఫ్ గ్రీటింగ్ కార్డ్ కథలో ఒకటి ఉన్నాయి.

2019 లో, యునిసెఫ్ యొక్క 137 ప్రభుత్వ భాగస్వాములతో పాటు, ఇంటర్ గవర్నమెంటల్ సంస్థలు, అంతర్–సంస్థాగత ఏర్పాట్ల ద్వారా 4.7 బిలియన్ల డాలర్లు అందించాయి. ప్రైవేటు రంగాలతో భాగస్వామ్యాలు ప్రాముఖ్యతను పెంచుకుంటూ, 1.5 బిలియన్ల డాలర్లను అందించాయి. కోవిడ్–19 మహమ్మారితో సహా అత్యవసర పరిస్థితుల్లో రెగ్యులర్ వనరుల నిధులతో ప్రపంచవ్యాప్త పిల్లలకు సహకరించింది.

యునిసెఫ్ వార్షిక నివేదిక 2019 ద్వారా 2019 చివరి నాటికి, యునిసెఫ్ యొక్క 2018–2021 వ్యూహాత్మక ప్రణాళిక మిడ్–టర్మ్ మార్క్, నిర్దేశించిన లక్ష్యాలలో 74 శాతం సాధించ బడింది.


ఇందులో 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న 307 మిలియన్ల మంది పిల్లలు పోషకాహార లోపాన్ని నివారించడానికి, 17 మిలియన్ల మంది పాఠశాల నుండి బయట పిల్లలు; నైపుణ్యాల అభివృద్ధితో 4 మిలియన్ల పిల్లలు, యువకులు లాభోక్తు లైనారు. సురక్షితమైన తాగునీరు 18.3 మిలియన్ల ప్రజలు; ప్రాథమిక పారిశుధ్య సేవలతో 15.5 మిలియన్లు, 96 దేశాలలో 281 అత్యవసర పరిస్థితుల్లో మానవతా సహాయం పొందారని నివేదిక స్పష్టం చేసింది.

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

# జీవనోపాధుల నెలవులు హిమనీనద పర్వత ప్రాంతాలు

## (11 డిసెంబర్ "అంతర్జాతీయ పర్వతాల దినం" సందర్భంగా)

**పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సకారాత్మక మార్పులు, పేదరిక నిర్మూలన, జీవవైవిధ్య సంరక్షణ, జీవ వ్యవస్థల నియంత్రణ లాంటి పలు ప్రయోజనాలకు పర్వతాలు ఎంతగానో సహకరిస్తున్నాయి. ప్రకృతి ప్రసాదించిన శాశ్వత, సుందర పర్వతాల పరిరక్షణ ప్రాధాన్యాన్ని అవగాహన పర్చడం, పర్వతాల పరిరక్షణ కారణాలను వివరించడం, సుస్థిరాభివృద్ధికి తోడ్పడడం లాంటి అంశాలను విస్తృతంగా చర్చించడానికి ప్రతి ఏట 11 డిసెంబర్ రోజున ఐరాస నేతృత్వంలో ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ పర్వతాల దినం (ఇంటర్నేషనల్ మౌంటేయిన్ డే)" పాటించుట జరుగుతున్నది. ఈ వేదికను పర్వత విజ్ఞానశాస్త్ర వినియమయం, ఉత్తమ నియంత్రణ మార్గాల చర్చ, సమైక్యంగా పర్వతాల పరిరక్షణ యజ్ఞాలను కొనసాగించడం లాంటి ప్రధాన అంశాలను తీసుకోవడం కొనసాగుతున్నది. ఐరాస నిర్ణయం ప్రకారం 2002 ఏడాదిని "అంతర్జాతీయ పర్వతాల సంవత్సరం"గా పాటించడం, 2003 నుంచి ప్రతి ఏట 11 డిసెంబర్ రోజును "అంతర్జాతీయ పర్వతాల దినం"గా వేడుకగా జరుపుకోవడం కొనసాగుతున్నది.**



**అంతర్జాతీయ పర్వతాల దినం-2025 ఇతివృత్తం:**

ఐరాస నిర్ణయం ప్రకారం 2025 ఏడాదిని "హిమనీనదాల పరిరక్షణకు అంతర్జాతీయ సంవత్సరం" అని నిర్ణయించడం జరిగింది. అదే క్రమంలో అంతర్జాతీయ పర్వతాల దినం–2025 ఇతివృత్తంగా "జలం, ఆహారం, జీవనోపాధులకు పర్వత ప్రాంత హిమానీనదాలు" అనబడే అంశాన్ని తీసుకోవడం జరిగింది. ఇన్నొవేషన్‌ను జోడిస్తూ పర్వతాల సంక్లిష్ట సమస్యలకు సమాధానాలు వెదకడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పర్వతాలను కాపాడుకోవటం, డిజిటల్ వేదికగా పర్వతాలను పర్యవేక్షణ చేయడం, సృజనశీల ఆలోచనలతో సమస్యలను పరిష్కరించడం, వాతావరణ మార్పులకు అనుగుణంగా నూతన వ్యవసాయ పద్ధతులను పాటించడం, పర్వతాల పరిరక్షణ నిర్వహణతో పాటు నిధులు ఏర్పాటు చేయడం కొనసాగడం నేటి కనీస అవసరమని భావిస్తున్నాయి ఐరాస సభ్యదేశాలు.

**పర్వతాల ప్రధాన ప్రయోజనాలు:**

పర్వతాల పరిరక్షణతో సంబంధం ఉన్న వాతావరణ సానుకూల మార్పులు, లింగ సమానత్వ సాధన, సామాజిన న్యాయం, ఆవిష్కరణలు, సాంస్కృతిక వికాసం, ఔషధాల కొలువులు, శక్తి వనరుల కేంద్రాలు, సమ్మిళిత అభివృద్ధి, పని కల్పన, ఉద్యోగ ఉపాధుల కల్పన, జీవనోపాధికి మార్గాలు, సుజల నిధుల భండాగారాలు, వ్యవసాయ నెలవులు, గిరిజన జాతులకు అమ్మ ఒడి, నేల కోతను అరికట్టడం, హరిత క్షేత్రాలుగా నిలవడం, ఆహార పదార్థాల కేంద్రాలు, ఔత్సాహికులను ప్రోత్సహించడం లాంటి లక్ష్యాలను తీసుకొని ప్రపంచ వ్యాప్త యువత సుస్థిరాభివృద్ధికి బాటలు వేయాలని ప్రపంచ మానవాళి కోరుకుంటున్నది. పర్వత ప్రదేశాలు 15 శాతం ప్రపంచ జనాభాకు ఆవాసాలుగా నీడనిస్తూ, దాదాపు 50 శాతం జీవవైవిధ్య కేంద్రాలుగా మహోన్నత సేవలు చేస్తున్నాయి. మహోన్నత పర్వతాలు 311 మిలియన్ల ప్రపంచ వ్యాప్త నిరు పేదల పుట్టినిళ్లు.

ప్రకృతి అంటేనే ఎత్తైన పర్వతాలు, జరజరా జారే జీవ నదులు, చల్లగా వచే శీతల పవనాలు, ధరిణి మాత చుట్టిన అందమైన హరిత చీరలు అని మనకు తెలుసు. నేడు పర్యాటకం అనేక రెట్లు పెరగడంతో పర్వత ప్రాంతాలు తమ సహజత్వాన్ని కోల్పోతూ, కార్బన్ కాలుష్య కూపాలు, హరిత ప్రాంతాల క్షీణత, నేల నాణ్యత పడిపోవడం లాంటి అవాంఛనీయ మార్పులు చోటు చేసుకోవడం విచారకరం. పర్వతాలను కాపాడకపోవడం అంటే మన ఉజ్వల భవిష్యత్తుకు మనమే పునాదులు వేసుకోవడమని తెలుసుకొని సన్మార్గంగా నడుద్దాం, పర్వతాలను ప్రేమతో ఆలింగనం చేసుకుందాం.

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# సైనస్ సమస్య ఉన్నవారు పాటించాల్సిన అద్భుతమైన చిట్కాలు

వాతావరణం చల్లగా ఉన్నప్పుడు లేదా చల్లని ఆహారాలను తీసుకున్నప్పుడు సైనస్ సమస్య ఉన్న వారికి తీవ్ర ఇబ్బందులు కలుగుతాయి. సైనస్ ఉంటే విపరీతమైన నొప్పి వస్తుంది. దీని వల్ల తీవ్రమైన అవస్థలను ఎదుర్కొంటారు. సైనస్ సమస్య ఉన్నవారు సహజంగానే వైద్యులు ఇచ్చే మందులను వాడుతారు. యాంటీ బయాటిక్స్‌తోపాటు నొప్పిని, కఫాన్ని తగ్గించే మందులను వాడుతారు. సైనస్ సమస్య వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. డస్ట్ అలర్జీ, రసాయనాలు లేదా ఇతర పదార్థాల వల్ల సైనస్ వస్తుంది. వాతావరణం చల్లగా ఉన్నప్పుడు లేదా చల్లని ద్రవాలను తాగినప్పుడు కూడా సైనస్‌ను ఎదుర్కొంటారు. ఈ క్రమంలో నాసికా మార్గాలు, శ్వాస నాళాలు వాపులకు గురవుతాయి. దీంతో ఇన్‌ఫెక్షన్ వస్తుంది. గొంతులో, తలలో నొప్పి, ముఖం నొప్పి, ముక్కు, చెవులు, దంతాల్లో నొప్పిగా ఉండడం, జ్వరం, ముఖం వాపులకు గురవడం, ముక్కు దిబ్బడ, దగ్గు వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే సైనస్ ఉన్నవారు డాక్టర్ల ఇచ్చే మందులను వాడడంతోపాటు పలు ఇంటి చిట్కాలను పాటించడం వల్ల ఎంతగానో ఉపయోగం ఉంటుంది.



**పుదీనా ఆకుల నీళ్లు..**

సైనస్ ఉన్నవారు చల్లని ద్రవాలను తాగకూడదు. చల్లని వాతావరణంలో ఉన్నప్పుడు ముక్కు, చెవులు, తల భాగాలను కవర్ చేసేలా క్యాప్‌లను ధరించాలి. వేపుళ్లు, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ తినకూడదు. విటమిన్ ఎ అధికంగా ఉండే ఆహారాలను తింటుంటే ఉపశమనం లభిస్తుంది. విటమిన్ ఎ ఎక్కువగా క్యారెట్లు, యాపిల్స్, టమాటా, బ్రోకలీ, పాలు, నారింజ, అవకాడో, పనీర్ వంటి ఆహారాల్లో లభిస్తుంది. వీటిని తినడం వల్ల సైనస్ ఉన్న వారికి ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. అలాగే సైనస్ ఉన్నవారు ద్రవాహారాన్ని ఎక్కువగా తీసుకోవాల్సి ఉంటుంది. శరీరంలో ద్రవాలను సమతుల్యంలో ఉండేలా చూసుకోవాలి. దీంతో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. తలనొప్పి, సైనస్ రాకుండా అడ్డుకోవచ్చు. ఇక సైనస్ సమస్య ఉన్నవారు పుదీనా ఆకుల నీళ్లను ఆవిరి పడుతుంటే ఎంతో ఉపశమనం లభిస్తుంది. ఒక పాత్రలో బాగా మరుగుతున్న నీటిని తీసుకుని అందులో కొన్ని పుదీనా ఆకులను వేయాలి. అనంతరం దాని నుంచి వచ్చే ఆవిరిని బాగా పీల్చాలి. ఇలా రోజుకు 2 సార్లు చేస్తుంటే ఫలితం ఉంటుంది.

**జలనేతి..**

సైనస్ ఉన్నవారు వేడి వేడి సూప్‌లను తరచూ తాగుతుండాలి. నాన్ వెజ్ తినేవారు అయితే చికెన్ సూప్ తాగాలి. వెజిటేరియన్లు వెజిటబుల్ సూప్‌ను తాగాలి. దీని వల్ల కఫం కరిగిపోతుంది. ముక్కు దిబ్బడ, తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. శ్వాస సరిగ్గా పీల్చుకుంటారు. ఇక సైనస్ ఉన్నవారు జలనేతి అనే ప్రక్రియను అనుసరించాలి. దీని వల్ల సైనస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. జలనేతి అనేది ఒక యోగా ప్రక్రియ. ఇందులో భాగంగా అర లీటరు నీటికి ఒక టీస్పూను సైంధవ లవణం గానీ అయోడిన్ లేని సముద్రపు ఉప్పును గానీ బాగా కలిపి బాగా మరిగించి గోరువెచ్చగా అయిన తరువాత జలనేతి కోసం ప్రత్యేకంగా తయారు చేసిన పరికరం (జల నేతి పోట్) ను ఉపయోగించి ముక్కులోని ఒక రంధ్రం ద్వారా నీటిని పంపితే ముక్కు మరొక రంధ్రం ద్వారా ఆనీరు బయటకు వచ్చేస్తుంది. దీంతో ముక్కులో ఉండే మలినాలన్నీ బయటకు వస్తాయి. శ్వాస ఇబ్బందులు తొలగిపోతాయి. సైనస్ నుంచి ఉపశమనం పొందుతారు. ముక్కు రెండు రంధ్రాలనూ ఇదే ప్రక్రియలో శుభ్రపరుచుకోవాలి. సాధారణంగా ముక్కు ద్వారా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలిగినపుడు, ముక్కు దిబ్బడ లేదా ఆస్తమాతో బాధ పడుతున్నప్పుడు, సైనసైటిస్ ఉన్నప్పుడు ఉపశమనం కోసం ఈ యోగా ప్రక్రియ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ ప్రక్రియను సాధన చేయడానికి ముందు గురువు వద్ద సలహాలు, సూచనలను తీసుకోవాలి.


**యాపిల్ సైడర్ వెనిగర్..**

ఇక సైనస్ సమస్యను తగ్గించడంలో యాపిల్ సైడర్ వెనిగర్ కూడా ఎంతగానో పనిచేస్తుంది. ఇది మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. సైనస్ నొప్పులను తగ్గించడంలో సహాయం చేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో అర టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ ను కలిపి తాగాలి. ఇలా రోజుకు ఒకసారి తాగుతుండాలి. దీని వల్ల సైనస్ నుంచి బయట పడవచ్చు. అల్లంతో తయారు చేసిన కషాయాన్ని రోజుకు 2 సార్లు తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. లేదా ఒక టీస్పూన్ అల్లం రసం, ఒక టీస్పూన్ తేనెను కలిపి రోజుకు 3 సార్లు తీసుకోవాలి. ఇది సైనస్ నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది. అలాగే కారం, మసాలాలు ఉన్న ఆహారాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. వారంలో కనీసం 2 సార్లు ఇలాంటి ఆహారాలను తీసుకోవాలి. దీని వల్ల కఫం అంతా కరిగిపోతుంది. సైనస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా ఆయా చిట్కాలను పాటిస్తుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది.

# రక్త నాళాల్లో రక్తం గడ్డ కట్టే సమస్య ఉందా..?

అవని

గాయాలు అయినప్పుడు ఎవరికైనా సరే సహజంగానే కాసేపట్లో రక్తం గడ్డకడుతుంది. ఇది శరీరం నిర్వర్తించే సహజసిద్ధమైన ప్రక్రియ. దీని వల్ల తీవ్ర రక్త స్రావం అవకుండా ప్రాణాంతకం అవకుండా శరీరం తనను తాను రక్షించుకుంటుంది. అయితే కొందరికి రక్త నాళాల్లో రక్తం గడ్డ కడుతుంది. ఇది తీవ్రమైన అనారోగ్య సమస్య అని చెప్పవచ్చు. రక్త నాళాల్లో రక్తం గడ్డ కట్టడాన్ని డీప్ వీన్ థ్రాంబోసిస్ అంటారు. ఈ సమస్య వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. హిమోగ్లోబిన్ స్థాయిలు అధికంగా ఉండడం, రక్తం లేదా ఎర్ర రక్త కణాలు మోతాదుకు మించి ఉత్పత్తి అవడం, కొవ్వు అధికంగా ఉండే ఆహారాలను అతిగా తినడం, శరీరం లోపల రక్త నాళాలకు గాయాలు అవడం వంటి కారణాల వల్ల రక్త నాళాల్లో రక్తం గడ్డ కడుతుంది. అయితే ఈ సమస్యకు వైద్యులు మందులను ఇస్తారు. వాటిని క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. రక్తాన్ని పలుచగా చేసే మందులను వైద్యులు ఇస్తారు. అయితే ఆ మందులతోపాటు ఆహారం విషయంలోనూ పలు మార్పులు చేసుకుంటే ఈ సమస్య నుంచి సురక్షితంగా ఉండవచ్చు. ఫలితంగా గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.



**పసుపు..** రక్త నాళాల్లో రక్తం గడ్డ కట్టే సమస్య ఉన్నవారు ఆహారాలను ఆచి తూచి తీసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలకు దూరంగా ఉండాలి, కొన్నింటిని తీసుకోవాల్సి ఉంటుంది. బ్లడ్ క్లాట్‌లను తగ్గించేందుకు పసుపు బాగా పనిచేస్తుంది. పసుపులో కర్‌క్యుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది రక్త నాళాల్లో రక్తం గడ్డ కట్టకుండా చూస్తుంది. పసుపు వల్ల రక్త నాళాల వాపులను సైతం తగ్గించుకోవచ్చు. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. పసుపులో యాంటీ థ్రాంబోటిక్, యాంటీ కో ఆగులంట్ లక్షణాలు ఉంటాయి. కనుక శరీరం లోపలి భాగంలో బ్లడ్ క్లాట్స్ ఏర్పడవు. పసుపును గోరు వెచ్చని నీటిలో కలిపి రోజుకు ఒకసారి తాగాలి. రాత్రి పూట ఇలా చేస్తుండాలి. దీని వల్ల ఎంతగానో ఫలితం ఉంటుంది.






**వెల్లుల్లి, ఎండు మిర్చి..**

రక్త నాళాల వాపులను తగ్గించడంతోపాటు రక్త నాళాల్లో బ్లడ్ క్లాట్స్‌ను కరిగించేందుకు గాను వెల్లుల్లి కూడా ఎంతగానో పనిచేస్తుంది. ఇందులో ఉండే సల్ఫర్ సమ్మేళనాలు బ్లడ్ క్లాట్స్‌ను కరిగిస్తాయి. రోజూ ఉదయం పరగడుపునే రెండు పచ్చి వెల్లుల్లి రెబ్బలను తింటుండాలి. దీని వల్ల బ్లడ్ క్లాట్స్ కరిగిపోతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. వెల్లుల్లిలో ఉండే ఔషధ గుణాలు రక్త నాళాలను వెడల్పుగా చేసి ప్రశాంతంగా మారేలా చేస్తాయి. దీని వల్ల హైబీపీ తగ్గుతుంది. రక్త సరఫరా మెరుగు పడి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా చూసుకోవచ్చు. అదేవిధంగా పండు మిర్చి లేదా ఎండు మిర్చిని కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిలోనూ రక్తాన్ని పలుచగా చేసే గుణాలు ఉంటాయి. వీటిల్లో సాలిసిలేట్స్ అధికంగా ఉంటాయి. ఇవి రక్తం గడ్డ కట్టకుండా చూస్తాయి. వీటిల్లో ఉండే క్యాప్సెయిసిన్ అనే సమ్మేళనం రక్త నాళాల్లోని క్లాట్స్‌ను కరిగించి రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తుంది. రక్త నాళాల్లో కొవ్వు చేరకుండా ఉంటుంది. దీంతో గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది.

**అర్జున చెట్టు బెరడు..**

రక్త నాళాల్లో రక్తం గడ్డ కట్టే సమస్య ఉన్నవారు అర్జున చెట్టు బెరడును ఉపయోగిస్తుంటే మేలు జరుగుతుంది. ఈ బెరడును కొద్దిగా తీసుకుని ఒక గ్లాస్ నీటిలో వేసి రాత్రంతా నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం పరగడుపునే ఆ నీళ్లను తాగాల్సి ఉంటుంది. ఇలా రోజూ చేస్తుండాలి. దీని వల్ల గుండె కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. వాపులు తగ్గిపోతాయి. రక్త నాళాల్లో ఉండే క్లాట్స్ కరుగుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అర్జున చెట్టు బెరడు మనకు మార్కెట్‌లో పొడి రూపంలోనూ లభిస్తుంది. దాన్ని కూడా ఉపయోగించవచ్చు. అలాగే రోజూ గుప్పెడు అవిసె గింజలను కాస్త పెనంపై వేయించి తింటున్నా ఉపయోగం ఉంటుంది. ఈ గింజల్లో అధికంగా ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా చూస్తాయి. రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా ఆయా ఆహారాలను తీసుకోవడం వల్ల రక్త నాళాల్లో బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా చూసుకోవచ్చు. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.




మార్కెట్

## లిస్టింగ్‌లో అదరగొట్టిన మీషో కంపెనీ.. 46 శాతం ప్రీమియంతో అరంగేట్రం



సాఫ్ట్‌బ్యాంక్ మద్దతు కలిగిన ఇ-కామర్స్ సంస్థ మీషో షేర్లు లిస్టింగ్‌లో అదరగొట్టాయి. బుధవారం 46 శాతం ప్రీమియంతో దలాల్‌స్ట్రీట్‌లోకి ఘనంగా ఎంట్రీ ఇచ్చాయి. ఇష్యూ ధర రూ.111తో పోలిస్తే.. ఎన్ఎస్ ఈలో రూ.162.5 వద్ద ట్రేడింగ్‌ను మొదలుపెట్టాయి. బీఎస్ఈలో రూ.161.2 లిస్ట్ అయ్యాయి. తర్వాత కూడా ఈ సంస్థ షేర్లు దూకుడు కొనసాగిస్తున్నాయి. ఉదయం 11 గంటల సమయంలో లిస్టింగ్ ధరతో పోలిస్తే.. 13 శాతం లాభపడ్డాయి. మీషో రూ.5,421 కోట్ల ఐపీఓ డిసెంబర్ 3 నుంచి 5 మధ్య సబ్‌స్క్రిప్షన్‌కు వచ్చింది. ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.105-111గా నిర?యించింది. పబ్లిక్ ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులను క్లౌడ్ ఇన్‌ఫ్రా, మార్కెటింగ్, ఇన్ ఆర్గానిక్ గ్రోత్ పెంచుకోవడం, వ్యూహాత్మక అవసరాల కోసం కంపెనీ వినియోగించనుంది. మరోవైపు 12.9 శాతం ప్రీమియంతో కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్ సంస్థ ఏక్వాస్ షేర్లు స్టాక్ మార్కెట్‌లోకి ఎంట్రీ ఇచ్చాయి. ఆ షేరు ఇష్యూ ధర రూ.124 కాగా.. ఎన్ఎస్ఈ, బీఎస్ఈలో రూ.140 వద్ద నమోదయ్యాయి. రూ.922 కోట్లు సమీకరించే లక్ష్యంతో ఈ సంస్థ ఐపీఓకు వచ్చింది.

## 2030 నాటికి భారత్‌లో అమెజాన్ 35 బిలియన్ డాలర్ల పెట్టుబడులు.. భారీగా ఉద్యోగాలు



ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ భారత్‌లో భారీ పెట్టుబడులు పెట్టనుంది. 2030 నాటికి దేశంలోని అన్ని వ్యాపారాల్లో 35 బిలియన్ డాలర్లకుపైగా పెట్టుబడులు పెట్టనుంది. ఈ విషయాన్ని కంపెనీ అధికారి ఒకరు తాజాగా వెల్లడించారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని భారత్ మండపంలో అమెజాన్ సంభవన్ 2025 నిర్వహిస్తోంది. ఇందులోనే భారతదేశంలో పెట్టుబడులకు సంబంధించి అమెజాన్ అధికారిక ప్రకటన చేసింది. 2030 నాటికి 35 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు అమెజాన్ సీనియర్ అధికారి అమిత్ అగర్వాల్ ప్రకటించారు. ఏఐ, ఉద్యోగాల కల్పన, వ్యాపార విస్తరణపై ఈ మొత్తాన్ని వెచ్చించనున్నట్లు తెలిపారు. ఈ పెట్టుబడులు కంపెనీ విస్తరణకే కాదు భారతదేశ అభివ ృద్ధికి ఉత్ప్రేరకంగా ఉపయోగపడతాయని అన్నారు. కాగా, 2010 నుంచి ఇప్పటివరకు అమెజాన్ భారతదేశంలో 40 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టింది. దీనికి అదనంగా వచ్చే ఐదేళ్లలో అంటే 2030 నాటికి మరో 35 బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేయనుంది. అంతేకాదు, 2030 నాటికి భారత్‌లో అమెజాన్ అదనంగా 1 మిలియన్ (10 లక్షల) ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను సృష్టించాలని యోచిస్తోంది. కేవలం ప్యాకేజింగ్, లాజిస్టిక్ విభాగాల్లోనే కాకుండా ఇతర విభాగాల్లోనూ ఉద్యోగాలను కల్పించనున్నట్లు అమెజాన్ వెల్లడించింది. భారతదేశంలో డిజిటల్ మౌలిక సదుపాయాల బలోపేతం, చిన్న మధ్య తరహా వ్యాపారాలకు మద్దతు ఇవ్వడం, ఉపాధి అవకాశాలను పెంపొందించడం వంటి లక్ష్యాలతో ఈ నిర?యం తీసుకున్నట్లు అమెజాన్ ప్రకటించింది.

## భారత్‌కు గూగుల్ 'ఏఐ ప్లస్'.. నెలవారీ ప్లాన్ ఎంతంటే?

ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్ 'ఏఐ ప్లస్' సేవలను భారత్‌లో అందుబాటులోకి తీసుకువచ్చింది. దీని నెలవారీ చందాను రూ.399గా ప్రకటించింది. కొత్తగా వచ్చిన చందాదారులు తొలి ఆరు నెలల పాటు ఈ సేవలను రూ.199కే ఆనందించొచ్చని తెలిపింది. ఈ ప్లాన్ ద్వారా గూగుల్ లేటెస్ట్ ఏఐ మోడళ్లను, ఫీచర్లను తక్కువ ధరకే పొందొచ్చని గూగుల్ ఓ ప్రకటనలో పేర్కొంది. ఏఐ ప్లస్ ప్లాన్ ద్వారా జెమినై యాప్‌లో జెమినై 3 ప్రో మోడల్‌ను యాక్సెస్ చేయొచ్చు. గూగుల్ ఇమేజ్ జనరేషన్, ఎడిటింగ్ మోడల్, నానో బనానా ప్రోనూ వాడుకోవచ్చు. వీడియో జనరేషన్‌తో పాటు ఫ్లో వంటి క్రియేటివ్ టూల్స్‌ను ఈ ప్లాన్ ద్వారా యాక్సెస్ చేయొచ్చని గూగుల్ తెలిపింది. జీమెయిల్, డాక్స్‌లో జెమినై సేవలు లభించనున్నాయి. రీసెర్చ్, అనాలసిస్ కోసం నోట్‌బుక్ ఎల్ఎం కూడా వాడుకోవచ్చు. దీంతో పాటు ఫొటోలు, డ్రైవ్, జీమెయిల్ కోసం 200 జీబీ స్టోరేజీని ఏఐ ప్లస్ ద్వారా ఉచితంగా పొందొచ్చని గూగుల్ తెలిపింది. ఏఐ ప్లస్‌ను తీసుకున్నవారు ఐదుగురు కుటుంబసభ్యులతో ఈ ప్లాన్‌ను పంచుకోవచ్చని పేర్కొంది.



## భారత్‌లో యాపిల్ ఐదో స్టోర్



భారత్‌లో తన కార్యకలాపాలు మరింతగా విస్తరిస్తోంది. ఐ-ఫోన్లు, ఇతర ఉత్పత్తులకు భారత్ బెస్ట్ మార్కెట్‌గా నిలిచిన నేపథ్యంలో ఇండియాలో తయారీ, విక్రయ కార్యకలాపాల్ని వేగంగా విస్తరిస్తోంది. ఇక ఢిల్లీ, ముంబై, బెంగళూరు, పూణెలో రిటైల్ స్టోర్లను తెరిచిన సంస్థ.. ఇప్పుడు మరో స్టోర్‌ను తెరిచేందుకు సిద్ధమైంది. డిసెంబర్ 11న అంటే రేపే నోయిడాలో కొత్త స్టోర్‌ను తెరవబోతోంది. ఇది నోయిడాలో తొలి రిటైల్ స్టోర్ కాగా దేశంలో ఐదోది నోయిడా సెక్టార్ 18లోని డీఎల్ఎఫ్ మాల్‌లో ఈ కొత్త స్టోర్ లొకేట్ అయ్యిఉంది. ఈ స్టోర్‌లో మొత్తం 80 మంది టీమ్‌మెంబర్స్ ఉంటారు. ఈ స్టోర్‌ను సందర్శించే కస్టమర్లు ఐఫోన్ 17 సిరీస్‌తో సహా కొత్త ఉత్పత్తి శ్రేణిని అన్వేషించవచ్చు. కొత్త ఫీచర్ల గురించి తెలుసుకోవచ్చు. దీని ద్వారా ఐఫోన్, మాక్, యాపిల్ వాచ్, ఐప్యాడ్ వంటి ఇతర యాపిల్ ఉత్పత్తులను కొనుగోలు చేయొచ్చు. కాగా, భారత్‌లో యాపిల్ తన తొలి రిటైల్ స్టోర్‌ను 2023 ఏప్రిల్‌లో ముంబై బీకేసీలో ప్రారంభించిన విషయం తెలిసిందే. భారతదేశంలో ఇదే అతిపెద్ద యాపిల్ స్టోర్. ఆ తర్వాత రెండో స్టోర్‌ను అదే ఏడాది ఢిల్లీ సాకేత్‌లో ఓపెన్ చేసింది. ఈ రెండు స్టోర్ల నుంచి తొలి ఏడాదే సంస్థకు దాదాపు రూ. 800 కోట్ల ఆదాయం వచ్చినట్లు సమాచారం. ఇక ఈ ఏడాది సెప్టెంబర్2వ తేదీన బెంగళూరు ఫీనిక్స్ మాల్‌లో మూడో స్టోర్, అదే నెల 4వ తేదీన పూణెలోని కోరెగావ్ పార్క్‌లో నాలుగో రిటైల్ స్టోర్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ నాలుగు యాపిల్ రిటైల్ స్టోర్లు ప్రతిరోజూ ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు కస్టమర్లకు సేవలు అందిస్తున్నాయి.

### ఢిల్లీ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిన ఇండిగో సంక్షోభం..

ఇండిగో సంక్షోభం కొనసాగుతోంది. వరుసగా పదోరోజూ వందలాది విమానాలు రద్దయ్యాయి. ఇక ఈ సంక్షోభం ఢిల్లీ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపింది. విమానాల రద్దు కారణంగా ఢిల్లీలో వ్యాపార, పర్యాటక, పారిశ్రామిక రంగాలకు భారీగా నష్టం వాటిల్లింది. దాదాపు రూ.1,000 కోట్ల నష్టం వాటిల్లినట్లు ది ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ వెల్లడించింది. విమాన రాకపోకల్లో అంతరాయం వల్ల వ్యాపారులు, పర్యాటకులు, బిజినెస్ ట్రావెలర్స్ రాకపోకలకు అంతరాయం కలిగిందని పేర్కొంది. దీని కారణంగా నగరం అంతటా మార్కెట్ కార్యకలాపాలు గణనీయంగా తగ్గినట్లు సీటీఐ చైర్మన్ బ్రిజేష్ గోయల్ తెలిపారు. గత 10 రోజుల్లో ఢిల్లీ మార్కెట్లలో జనసంచారం దాదాపు 25% తగ్గిందని పేర్కొన్నారు. సాధారణంగా ఢిల్లీ విమానాశ్రయం నుంచి ప్రతిరోజూ 1.5 లక్షలకుపైగా ప్రయాణికులు ప్రయాణిస్తుంటారని.. అందులో దాదాపు 50 వేల మంది వ్యాపారులు, బిజినెస్ ట్రావెలర్స్ ఉంటారని తెలిపారు. అయితే, ఇండిగో విమానాల రద్దుతో వ్యాపారుల రాకపోకలు తగ్గాయని, ఫలితంగా టోకు మార్కెట్లు, రిటైల్ హబ్‌లకు నష్టాలు సంభవించినట్లు వివరించారు. గత వారం రోజుల్లోనే హోటళ్లు, రెస్టారెంట్లు, రిసార్ట్‌లు వేలాదిగా రద్దైనట్లు చెప్పారు. ముఖ్యంగా ఢిల్లీ ఎగ్జిబిషన్, ఈవెంట్స్ ఎకోసిస్టమ్‌పై దీని ప్రభావం తీవ్రంగా ఉన్నట్లు తెలిపారు. గత 10 రోజులుగా ప్రగతి మైదాన్, ఆనంద్ మండపంలో ఆటోమొబైల్స్, చేనేత, వస్త్రాలు, గృహోపకరణాలు వంటి పెద్ద ప్రదర్శనలు జరుగుతున్నాయని, ఇండిగో సంక్షోభంతో వీటిపై తీవ్ర ప్రభావం పడినట్లు వెల్లడించారు.



## వెండి రికార్డు స్థాయికి.. కిలో రూ.2 లక్షలకు కాస్త దూరంలో!

నిన్నమొన్నటి వరకు పసిడి గురించి మాట్లాడుకున్నవారంతా నేడు వెండి ధర గురించి చర్చించుకుంటున్నారు. బంగారంతో పాటు ఇన్నాళ్లు పెరిగిన వెండి.. ఇప్పుడు పసిడిని దాటేసి పరుగులు పెడుతోంది. తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో మునుపెన్నడూ లేని విధంగా ఔన్సు 60 డాలర్లు దాటేసింది. దీన్ని అనుసరించి దేశీయంగానూ వెండి ధర భారీగా పెరిగింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం రూ.1.92 లక్షలు పలుకుతోంది. సరిగ్గా ఏడాదిక్రితం తొలిసారి రూ.లక్ష మార్కును దాటిన వెండి.. ఇప్పుడు రూ.2 లక్షల మార్కు దిశగా దూసుకెళుతోంది. అంతర్జాతీయ విపణిలో గత కొన్ని రోజులుగా 50 డాలర్లు పైన ట్రేడయిన వెండి ఒక్కసారిగా దాదాపు 5 శాతం మేర పెరిగింది. అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు, సరఫరాలో అంతరాలు దీనికి కారణమని అనలిస్టులు పేర్కొంటున్నారు. ఫెడ్ వడ్డీ రేట్లను పావు శాతం మేర తగ్గిస్తుందన్న అంచనాలు ఈసారి బలంగా ఉన్నాయి. రేట్ల కోత చేపట్టినప్పుడు సాధారణంగా బంగారం, వెండి వంటి లోహాలకు డిమాండ్ పెరుగుతుంది. వడ్డీ రేట్ల కోత ప్రకటించాక వీటి రేట్లు మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.

**భారతీయులకు ఫండ్‌లపై ఎంత ప్రేమో..** ఒకప్పుడు కేవలం ఇంట్లో వస్తువులు, ఆభరణాలకు మాత్రమే వెండిని వినియోగించేవారు. కానీ, పారిశ్రామికంగానూ వెండి అవసరం పెరుగుతుండడంతో దీనికి డిమాండ్ ఏర్ప డింది. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, సోలార్ ప్యానెల్స్, ఈవీ కాంపోనెంట్స్‌లో దీని వినియోగం పెరిగింది. అవసరాలకు అనుగుణంగా వెండి ఉత్పత్తి పెరగక పోవడంతో ఈ లోహానికి డిమాండ్ ఏర్పడింది. ఈ క్రమంలోనే గతంలో బంగారం ధర 59 శాతం మేర పెరగ్గా.. వెండి ధర ఏకంగా 107 శాతం మేర పైకెగిసింది. ఇక హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం మ ధ్యాహ్నం ఒంటి గంట సమయానికి కిలో వెండి రూ.1.92 లక్షల వద్ద ఉంది. 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1.32 లక్షలు పలుకు తుండగా.. ఆర్నమెంట్‌కు వినియోగించే 22 క్యారెట్ల పసిడి ధర రూ.1.20 లక్షల వద్ద ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ఔన్సు 4,207 డాలర్ల వద్ద ట్రేడవుతోండగా.. వెండి ఔన్సు 61.49 డాలర్లు వద్ద కొనసాగుతోంది.



## కొత్త కియా సెల్టోస్ వచ్చేసింది.. ఫీచర్లు, బుకింగ్ వివరాలు ఇవే!

ప్రముఖ కార్ల తయారీ సంస్థ కియా తన రెండో జనరేషన్ సెల్టోస్‌ను ఆవిష్కరించింది. గట్టి పోటీ ఉన్న మిడ్‌సైజ్ ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో అత్యాధునిక హంగులతో 2026 మోడల్ సెల్టోస్‌ను తీసుకొచ్చింది. ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్ పరంగా కొన్ని మార్పులు చేశారు. ఈ కారు ధరను జనవరి 2న కంపెనీ వెల్లడించనుంది. డిసెంబర్ 11 నుంచి బుకింగ్‌లు ప్రారంభమవుతాయని, రూ.25 వేలు చెల్లించి కారును బుక్ చేసుకోవచ్చని కంపెనీ తెలిపింది. టాటా సియారా, హ్యుందాయ్ క్రెటా, మారుతీ సుజుకీ గ్రాండ్ విటారా, టయోటా అర్బన్ క్రూయిజర్ హైరైడర్, హోండా ఎలివేట్ వంటి మోడళ్లకు పోటీ ఇవ్వనుంది. కొత్త కియా సెల్టోస్ డిజైన్ విషయానికొస్తే.. గ్లోబల్ మోడల్ నుంచి స్ఫూర్తితో టైగర్ నోజ్ గ్రిల్‌తో తీసుకొచ్చారు. దీనికి వర్టికల్ లైటింగ్ ఎలిమెంట్లు జోడించారు. ఈ ఎస్‌యూవీలో 18 అంగుళాల అలాయ్ వీల్స్ ఇచ్చారు. కనెక్టెడ్ టైల్ లైట్లతో కూడిన అప్‌డేటెడ్ టైల్‌గేట్‌ను ఇచ్చారు. ముందూ వెనుక గన్‌మెటల్ ఫినిష్ స్కిడ్ ప్లేట్లతో కూడిన కొత్త బంపర్లు ఉన్నాయి. పనోరమిక్ సన్‌రూఫ్, ఇంటిగ్రేటెడ్ రియర్ స్పాయిలర్, షార్క్ ఫిన్ యాంటెన్నా వంటివి ఉన్నాయి.

## ముగ్గురు అధికారుల సస్పెండ్ : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్, డిసెంబర్ 10(నినాదం):** గ్రామపంచాయతీ ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించిన ముగ్గురు అధికారులను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ బుధవారం బషీరాబాద్ మండల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. కుల్కచర్ల మండలానికి చెందిన పటేల్ చెరువు తండా ఎస్జిటి మానస, నీటూరు ప్రాథమికోన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ నసీం రెహానా, పెద్దేముల్ మండల్ ఎంపీపీఎస్ కు చెందిన స్కూల్ అసిస్టెంట్ అన్నపూర? లకు గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ అధికారులుగా నియమించడం జరిగింది. వీరు విధుల్లో బాధ్యతారహితంగా నిర్లక్ష్యం వహించి విధులకు గైర్హాజరు అయినందున జిల్లా కలెక్టర్ వీరిని విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు.

## జవహర్ నగర్ సర్కిల్ కార్యాలయంలో వార్డుల డీలిమిటేషన్ అభ్యంతరాల స్వీకరణ

### డిప్యూటీ కమిషనర్ జవహర్ నగర్ సర్కిల్ ఎన్. వసంత



**జవహర్ నగర్, డిసెంబర్ 10 (నినాదం):** హైదరాబాద్ బృహత్ నగరంలోని వార్డుల విభజన సరిహద్దులు, మ్యాపింగులు తదితర వివరాలతో కూడిన వార్డుల విభజన ప్రక్రియ మొదలైన సందర్భంగా బృహత్ మహానగర పాలక సంస్థ(జిహెచ్ఎంసి) మంగళవారం వార్డుల విభజన డీ లిమిటేషన్ ప్రక్రియ చేపట్టిన సంగతి విధితమే. ఈ మేరకు జవహర్ నగర్ ను రెండు వార్డులుగా తెలంగాణ ప్రభుత్వము గెజిట్లో ప్రచురించింది. జవహర్ నగర్ డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంత బుధవారం మీడియాకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు జవహర్ నగర్ సర్కిల్ పరిధిలో బుధవారం సర్కిల్ కార్యాలయంలో వార్డు డిలిమిటేషన్ ప్రక్రియను ప్రదర్శించారు. అనంతరం ఈ డి లిమిటేషన్ ప్రక్రియపై జవహర్ నగర్ ప్రజలకు ఎటువంటి అభిప్రాయాలు, ఆలోచనలు, అభ్యంతరాలు ఉన్నచో డిసెంబర్ 16వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా కార్యాలయంలో అభ్యంతరాలను, వినతులను స్వీకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ సర్కిల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్యాట్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి



**సిద్దిపేట(నంగునూరు): నినాదం:** స్థానిక సంస్థ ఎన్నికల్లో మైసంపల్లి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ముత్యాల యాదగిరి బ్యాట్ గుర్తు పై ఓటు చేసి ఆశీర్వదించాలని ఇంటింటికీ తిరుగుతూ జోరుగా ప్రచారం చేస్తూ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని కోరుతున్నారు.బ్యాట్ గుర్తుకు ఓటెయ్యాలని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటారని తెలిపారు. మి ఇంటి బిడ్డగా మీకు అందుబాటులో ఉంటు ప్రజాసేవ చేస్తానని తెలిపారు. సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే, ప్రజాసేవకు అంకితం అవుతానని, ఎప్పటికప్పుడు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉండేలా చూస్తానని హామీ ఇచ్చారు. రోడ్డు మరమ్మత్తులు, డ్రైనేజీ వ్యవస్థ మరమ్మత్తులు చేయిస్తానని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. బ్యాట్ గుర్తుకు ఓటేసి అవకాశం కల్పిస్తే నాణ్యమైన పరిపాలన ప్రజలందరికీ అందిస్తానని భరోసా కల్పించారు. ఖచ్చితంగా ప్రజలంతా బ్యాట్ గుర్తుకు ఓటేసి ముత్యాల యాదగిరి నీ గెలిపించాలని వారు కోరారు

## గాలిపటాలకు మాంజియా దారం అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన కోలా రవీందర్ ముదిరాజ్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10(నినాదం)** : కుత్బుల్లాపూర్ శాసన సభ్యులు కేపీ.వివేకానంద శాసన సభ్యులు సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలకు చైనా మాంజా తో విక్రయిస్తున్న విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సామాజిక సేవా కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. స్థానికంగా కొందరు వ్యాపారస్తులు దొంగచాటుగా నిషేధిత ప్రమాదకరమైన మాంజియా దారాలను విక్రయిస్తున్నారు. దీని వలన రోడ్లపై వెళ్లే ద్విచక్ర వాహణ దారులకు,పక్షులకు ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉన్నది. గతంలో ఒక మిలిటరీ అధికారి కూడా దారం తెగి చనిపోవడం జరిగింది, నిన్నగాక మొన్న హైదరాబాదులో కూడా ఇటువంటి సంఘటన జరిగినందున విక్రయ దారులపై చట్టప్రకారం చర్యలు తీసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీస్ అధికారులకు, సిబ్బందికి తమరు అడ్రస్ చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికుడు మన్న న్, డాక్టర్ హుస్సేన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాంతం అద్వితీయం అయ్యప్ప మహపడిపూజ

### పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** స్వామియే శరణం అయ్యప్ప అంటూ ఆధ్యాంతం అద్వితీయంగా అయ్యప్ప మహపడిపూజ వైభవంగా జరిగిందని పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం చందానగర్ డివిజన్ పరిధిలోని పిఏ నగర్ కాలనీలో శ్రీ అయ్యప్ప స్వామి మహపడి పూజ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, అయ్యప్ప స్వాములు, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్తవ్యాన్ని ధర్మబద్ధంగా చేయాలని తెలిపేదే అయ్యప్ప తత్వమని, మనలోని దుర్గుణాలను వదిలి సన్మార్గం వైపుగా నడిపేదే అయ్యప్ప దీక్షా అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంచందర్, యశవంత్, రాహుల్, అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాలతో జీడిమెట్ల డిపో పరిధిలో 36 కాలనీలకు కొత్తగా బస్ సౌకర్యం

### డిపో మేనేజర్ ఆంజనేయులు



**కుత్బుల్లాపూర్, డిసెంబర్10 (నినాదం):** తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై నాగిరెడ్డి ఆదేశాలతో జీడిమెట్ల ఆర్టీసీ డిపో పరిధిలోగల 36 కాలనీలకు డిసెంబర్ 11వ తేదీ గురువారం నుండి కొత్తగా బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు డిపో మేనేజర్ ఆంజనేయులు ప్రకటనలో తెలిపారు. స్థానిక ప్రజలు ప్రయాణికులు విద్యార్థులు ఉద్యోగులు ఆయా కాలనీలకు నూతనంగా కల్పిస్తున్న బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకొని తెలంగాణ ఆర్టీసీ సంస్థను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళుటకు సహకరించాలని ఈ సందర్భంగా డిపోమేనేజర్ ప్రయాణికులను కోరారు. నూతనంగా ప్రవేశపెడుతున్న కాలనీల బస్సు సౌకర్యం వివరాలను ఈ క్రింది విధంగా పేర్కొన్నారు. రామ్ రెడ్డి నగర్ నుంచి సికింద్రాబాద్ రూట్ నెంబర్ 29 ఆర్,సుభాష్ నగర్ నుండి సికింద్రాబాద్ రూట్ నెంబర్ 29 ఎస్, గుండ్ల పోచంపల్లి నుండి బాలానగర్ నంబర్ 272 బిజి, కృషా?నగర్ నుండి సికింద్రాబాద్ రూట్ నెంబర్ 283 కె,దిల్ కుష్ నగర్ నుండి సిబిఎస్ రూట్ నంబర్ 9 సి డి, డబుల్ బెడ్ రూమ్ బహదూర్ పల్లి నుండి సికింద్రాబాద్ రూట్ నెంబర్ 29/272 డి బి, దేవేందర్ నగర్ నుండి సికింద్రాబాద్ రూట్ నెంబర్ 171 డి, నెంబర్లతో కొత్త కాలనీలకు నూతనంగా బస్సులు నడిపించుటకు కావాల్సిన ఏర్పాట్లు చేసినట్లు డిపో మేనేజర్ ఆంజనేయులు వివరించారు.

# సామాజిక న్యాయమండలి సేవలు వెలకట్టలేనివి

### ఎమ్మెల్యే మాజీ మంత్రి మల్లారెడ్డి

**జవహర్ నగర్, డిసెంబర్ 10 (నినాదం):** సమాజంలో పేదలందరికీ సామాజిక న్యాయం దక్కా లని సామాజిక న్యాయ సేవ మండలి సేవలు వెల కట్టలేనివని మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జవహర్ నగర్ పురపాలక సంఘం కేసీఆర్ కూరగాయల మార్కెట్ సమీపంలో మానవ హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర చైర్మన్ చెరుకు రమేష్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాజీ మేయర్ మేకల కావ్య హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులు దక్కాలన్నారు. ఈ



కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సంగీత రాజశేఖర్, వల్లపు రవి, బి ఆర్ఎస్ అధ్యక్షుడు కొండలు ముదిరాజ్, ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు జిట్టా శ్రీనివాసరెడ్డి, నాయకులు మహేష్, నవీన్



గౌడ్, ఎల్లస్వామి, మహేష్, సామాజిక న్యాయమండలి సంస్థ ఫౌండర్ దివాస్ లామా, చైర్మన్ మీర్జా, గుజరాత్ యూత్ ప్రెసిడెంట్ నిజాముద్దీన్, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ చెరుకు రమేష్ ,రాష్ట్ర అధ్యక్షుడు రంగ శ్రీనివాస్ గౌడ్, లక్ష్మి శ్రావణి, సంస్థ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభంగా శ్రీ గుండం బాలాజీ బ్రహ్మోత్సవాలు



**అల్వాల్, డిసెంబర్ 10 ( నినాదం):** శ్రీ గుండం బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం దేవుని అల్వాల్ లో బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు శ్రీవారికి ధ్వజారోహణం గావించారు అంతకుముందు స్వామివారికి హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవారి తిరు కళ్యాణోత్సవం గురువారం రాత్రి 8 గంటలకు అత్యంత వైభవంగా జరుపుకొనుటకు ఏర్పాట్లు చేసినట్టు ఆలయ కమిటీ తెలిపింది. కళ్యాణ ఉత్సవంలో పాల్గొను భక్తులు గుండం బాలాజీ అర్చకుని సంప్రదించాలని కోరారు. వంశ పారంపర్య ధర్మకర్తలు పరాంకుశం మాదవాచార్యులు పరాంకుశం కృష్ణ మాచా ర్యులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు

## బిజెపి సర్పంచ్ అభ్యర్థులకు శుభాకాంక్షలు



**మహేశ్వరం, డిసెంబర్10 (నినాదం):** మహేశ్వరం నియోజక వర్గంలోని కంటెస్టెడ్ ఎమ్మెల్యే, రంగారెడ్డి జిల్లా స్థానిక ఎన్నికల కన్వీనర్ గౌరవనీయులు అందేల శ్రీరాములు ఆదేశాల మేరకు వివిధ గ్రామ సర్పంచ్ ఎన్నికలకు ఇన్చార్జిగా, దుబ్బచర్ల, మురళి నగర్, మొహబ్బత్ నగర్, రచలూరు, లేమూరు లో ఇవ్వడం జరిగింది పోటీ చేస్తున్నటువంటి సర్పంచ్లకు కలిసి, శుభాకాంక్షలు తెలపడం జరిగింది రేపటినుండి విస్తృత స్థాయిలో ప్రచారం చేసి బిజెపి పార్టీకి అత్యధిక సర్పంచ్లు ఉండేటట్టు కృషి చేయడం జరుగుతుంది ఈ యొక్క కార్యక్రమంలో ఇన్చార్జిగా మీర్పేట్ కార్పొరేషన్ నుండి మాజీ కార్పొరేటర్లు, ఇంద్రావత్ రవి నాయక్, నీలా రవి నాయక్, కరుణానిధి, ఎడ్ల మల్లేష్, చేవ్వా శ్రావణ్ కుమార్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు స్నేహితులు బంధువులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు

### స్నేహ మెహ్రా ఐపిఎస్



**వికారాబాద్, డిసెంబర్ 10(నినాదం):** జిల్లాలో జరగబోయే మొదటి దశ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలను పర్యవేక్షించడానికి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించే విధంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పి శ్రీమతి స్నేహ మెహ్రా, ఐ పి ఎస్ తెలిపారు. బుధవారం ఎన్నికల బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించిన అనంతరం ఆమె గారు మాట్లాడుతూ పౌరులందరూ ఎటువంటి భయం లేకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కోవా లని కోరారు.జిల్లాలో రౌడీ షీటర్లు, సస్పెక్ట్లు, మరియు ట్రబుల్ మంగర్లందరినీ ఇప్పటికే బైండోవర్ చేయడం జరిగింది. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా, లైసెన్స్ పొందిన తుపాకులు, ఇతర ఆయుధాలను పోలీస్ స్టేషన్లలో డిపాజిట్ చేసుకునే ప్రక్రియను విజయ వంతంగా పూర్తి చేశామన్నారు. ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగు లకు, ప్రభుత్వ ఆస్తులకు, లేదా సాధారణ ప్రజలకు ఎవరైనా ఇబ్బం దులు కలిగించినా, భయభ్రాంతులకు గురిచేసినా, చట్టప్రకారం కఠిన మైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. అంతేకాకుండా, ఎన్నికలలో అలజడులు సృష్టించాలనే ప్రయత్నం చేసినా, సామాజిక మాధ్యమాలలో తప్పుడు లేదా విద్వేషపూరిత ప్రచారాలు చేసినా, అటువంటి వారిపై కేసులు నమోదు చేసి, అవసరమైతే షీట్ కూడా ప్రారంభించడం జరుగుతుందని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని, పోలింగ్ బూత్లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లు, కెమెరాలు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకెళ్లడం, వాటితో ఫోటోలు, వీడియోలు చిత్రీకరించడం పూర్తిగా నిషేధమని తెలిపారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలోని ప్రజలు ఏలాంటి అనుమానాలు, ఇబ్బందులు లేకుండా ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు పోలీస్ అధికారులకు సంపూర?ంగా సహకరించాలని తెలిపారు. ఎక్కడైనా అలజడులు, అవాంఛనీయ సంఘటనలు సృష్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు గమనిస్తే, వెంటనే తమ పరిధిలోని పోలీస్ అధికారులకు లేదా కంట్రోల్ రూమ్కు తెలియజేయాలని ఎస్పీ కోరారు.

## ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ తాండా -2 లో దాదాపు 2కోట్ల రూపాయల నిధులతో నూతనంగా చేపట్టనున్న ప్రధాన రహదారి సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ లోని ప్రతిబస్తీ, ప్రతి కాలనీలో మౌలిక వసతులను కల్పించి కుత్బుల్లాపూర్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని, రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ లోని ప్రతి బస్తీలు, కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. అంతకు ముందు మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ కుమారుడు కన్నె స్వామి జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు శంబిపూర్ కృష?, శంకర్ నాయక్, జక్కుల కృష? యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి, సుధాకర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, నాయకులు బెన్సింగ్ నాయక్, జగన్ నాయక్, రవీందర్ నాయక్, ప్రవీణ్ నాయక్, రవీందర్ నాయక్, మోహన్ నాయక్ పాల్గొన్నారు.

## గాజులరామారం చౌరస్తాలో పండుగ సాయన్న వర్ధంతి వేడుకలు

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10 (నినాదం) :** బహుజనుల బందూక్, తెలంగాణ రాబిన్ హుడ్, నిజాం నిరంకుశ పాలనపై, జమిందారీ వ్యవస్థపై పోరాడిన బహుజన వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ వర్ధంతి వేడుకలు బుధవారం గాజులరామారం చౌరస్తాలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె రాజు ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మన్నె రాజు మాట్లాడుతూ పాలమూరు ముద్దుబిడ్డ, బహుజన సామ్రాట్ పండుగ సాయన్న ముదిరాజ్ 1860 నుండి 1900 కాలంలో నాటి నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనను వ్యతిరేకించారని బడుగు బలహీన వర్గాల హక్కులను కాలరాస్తున్న జమిందారి, దేశముఖ్ కు



వ్యతిరేకంగా పోరాడారని కొనియాడారు.సంపన్నులను, పెద్దలను కొట్టి పేదలకు పంచిపెట్టిన ఘనత కూడా పండుగ సాయన్నదే నని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి సుంకరి సాయి ప్రతాప్ ముదిరాజ్, మేడ్చల్ జిల్లా ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ సుగ్రీవుడు ముదిరాజ్, జర్నలిస్ట్ పాండు ముదిరాజ్ , గాజులరామారం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దుర్గయ్య ముదిరాజ్ , కోశాధికారి బండారి శ్రీధర్ ముదిరాజ్, పండగ వెంకటేష్, దొంతుల రమేష్ ముదిరాజ్, జితయ్య ముదిరాజ్, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, డి వెంకటేష్, బంటరపు లక్ష్మణ్ , జెల్ల శివ ముదిరాజ్ , నీరుడి శివ ముదిరాజ్, మెకానిక్ గోపాల్ ముదిరాజ్ , రాజు ముదిరాజ్ వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో ప్రావీణ్యత సాధించాలి

### పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ఉన్నత విద్యతో పాటు క్రీడలూ అవసరమేనని, ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో ప్రావీణ్యత సాధించాలని, క్రీడల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులకు మానసిక వికాసం సిద్ధిస్తుందని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి స్టేడియంలో శేరిలింగంపల్లి మండల గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మానియా - 2025 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ఎంఈఓ వెంకటయ్య, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు చదువలతో పాటు, ఆటలు చాలా కీలకమని, పిల్లల్లో దాగిన సృజనాత్మకతను పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. అదేవిధంగా నా దృష్టికి వచ్చిన మీ ప్రతి సమస్య పరిష్కారానికి నా వంతు శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి స్పోర్ట్స్ మేనియా 2025, చీఫ్ అడ్వైసర్ లయన్ డా.వెంకటేశ్వర రావు, అధ్యక్షులు, పవన్ కుమార్, సెక్రటరీ పి.త్రిమూర్తులు, కోశాధికారి, సలీం, కన్వీనర్ ఎన్ ఎస్ రావు, కో. కన్వీనర్ నరేంద్ర బాబు, ట్రేసమా స్టేట్ ప్రెసిడెంట్ ఎస్. ఎన్. రెడ్డి, సెక్రటరీ అనిల్ కుమార్, రాజేశ్వర రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీల అభ్యున్నతికి పాటుపడే ఏకైక పార్టీ బీజేపీ

### రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** స్త్రీల అభ్యున్నతికి పాటుపడే ఏకైక పార్టీ బీజేపీ అని నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ సూచించారు. బుధవారం మసీద్ బండ కొండాపూర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కొండాపూర్ డివిజన్ సంబంధించిన మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షురాలుగా నియమితులైన సరోజ రెడ్డికి నియోజకవర్గ ఇన్చార్జి రవి కుమార్ యాదవ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష? యాదవ్, మహిళా మోర్చా కన్వీనర్ పద్మ, డివిజన్ అధ్యక్షులు అరవింద్, మాజీ అధ్యక్షులు ఆంజనేయులు సాగర్, మహిళా మోర్చా నాయకురాలు మేరీ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మహిళలంతా పనిచేయాలని సూచించారు. నియోజకవర్గంలో మహిళల హక్కుల కోసం, మహిళల సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం చేస్తూ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఎదుగుదలకు మహిళలంతా కృషి చేయాలన్నారు. రేపు జరగబోయే జిహెచ్ఎంసి ఎన్నికలలో కూడా మహిళలకు తగిన ప్రాధాన్యత ఇచ్చి ప్రత్యక్ష ఎన్నికల్లో ఎక్కువ శాతం పోటీ చేసి అవకాశం కల్పిస్తామని, అత్యధిక మెజారిటీతో గెలిచి ప్రజాసేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా డివిజన్ ఉపాధ్యక్షురాలుగా సుప్రజ, రెడ్డమ్మ, లావణ్య, జనరల్ సెక్రటరీలుగా పద్మజ, మంజు, సెక్రటరీ నాగమణి, బుజ్జమ్మ, ట్రెజరర్ అంజలి, అండాలమ్మ ఎగ్జిక్యూటివ్ నెంబర్లుగా నియమితులయ్యారు.

## గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతా

### శనిగరం స్వాతి బాబు



**సిద్దిపేట (నంగునూరు) నినాదం :** నర్మెట గ్రామం లో గ్రామ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగ బుదవారం శనిగరం స్వాతి బాబు ఇంటింటి ప్రచారం చేయగా నర్మెట యువత ప్రతి ఓటర్ కూడా పుట్ బాల్ కు ఓటు వేస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడ నీ గుర్తు ముఖ్యం కాదు నీ మంచి మనస్తత్వం కలుపుగోలుతనమే నీకు భారీ మెజార్టీ ఇస్తుందని భరోసా ఇస్తున్నారు అని తెలిపారు. ఈ సందర్భంగా శనిగరం స్వాతి బాబు మాట్లాడుతూ గతంలో సర్పంచ్ ఎన్నికల్లో 1 ఓటుతో ఓడిపోయిన మళ్ళి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సహకారం తో మి అందరి అభిమానంతో యంపిటీసి గా గెలిచి గ్రామ అభివృద్ధిలో నా పాత్ర మీ అందరికీ తెలిసిందే గ్రామంలో అందరి కష్టసుఖాల్లో అపద సంపద సమయాల్లో అందుబాటులో అండగా ఉంటు ఎల్లప్పుడూ గ్రామాభివృద్ధే నా లక్ష్యం గ్రామ ప్రజలకు సేవ చెసే అవకాశం అందించి మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి పుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని గ్రామ ప్రజలను యువతను అందరినీ కోరుకుంటున్నాను తెలిపారు.

# నర్సింగాపూర్ సర్పంచ్ బరిలో గూటం సమ్మిరెడ్డి

**ఒక అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా**

**గెలిపిస్తే నాయకుడిగా కాకుండా సేవకుడిగా సేవలు అందిస్తా..**

**ఇంటింటి ప్రచారంలో దూసుకెళ్తున్న సమ్మిరెడ్డి**



**జమ్మికుంట, డిసెంబర్ 10 (నినాదం) :** ఒక్క అవకాశం ఇచ్చి సర్పంచిగా గెలిపిస్తే నర్సింగాపూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అవినీతికి తావు లేకుండా నిజాయితీగా పని చేస్తానని ఇంటింటి ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గూటం సమ్మిరెడ్డి. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నర్సింగాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న సమ్మిరెడ్డి గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ ఒక అవకాశం ఇస్తే గ్రామాన్ని జిల్లాలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దానని అవినీతికి తావు లేకుండా నిజాయితీగా పని చేస్తానని ఒక్క అవకాశం ఇచ్చి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన గ్రామస్తులను కోరారు. గతంలో సింగిల్ విండో డైరెక్టర్ గా సేవలు అందించాలని రాజకీయాలకు అతీతంగా అందర్నీ కలుపుకొని పోయి గ్రామ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని నన్ను గెలిపిస్తే నాయకుడిగా కాకుండా సేవకుడిగా పని చేస్తానని ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతానని సమ్మిరెడ్డి తెలిపారు. సుదీర్ఘ అనుభవం తో గ్రామానికి ప్రభుత్వం ద్వారా నిధులు తీసుకొస్తానని రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని గ్రామం అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ బాబు ఆధ్వర్యంలో గ్రామానికి భారీ మొత్తంలో నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని ఒక్క అవకాశం ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపించాలని సమ్మిరెడ్డి గ్రామస్తులను కోరారు. అవినీతికి దూరంగా అభివృద్ధికి దగ్గరగా మీకు సేవలు చేస్తానని కత్తెర గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈనెల 17వ తేదీన జరిగే సర్పంచ్ ఎన్నికలలో కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మీ ఆశీర్వాదమే నాకు ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. సమ్మిరెడ్డిపై గ్రామస్తులు మద్దతు ప్రకటిస్తూ ఆయన గెలుపుకు సహకరిస్తామని స్థానికంగా చర్చించుకుం టున్నారు.

# ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్‌కు సన్మానం



**జమ్మికుంట, డిసెంబర్ 10 (నినాదం):** ఇల్లందకుంట మండల బీజేపీ నాయకుడు ఏలేటి రఘుపతి రెడ్డి సతీమణి నిర్మల భోగంపాడు గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇల్లందకుంట మండల బిజెపి మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, గ్రామ బీజేపీ నాయకులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మండలంలో భారతీయ జనతా పార్టీ సర్పంచి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సంతోషకరమని అన్నారు. ఈ విజయంతో మండలంలోని అత్యధిక స్థానాలు భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. బిజెపి బలపరిచిన అభ్యర్థిని ఎన్నుకున్న గ్రామ ప్రజలకు తిరుపతిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామ సర్పంచ్ అలేటి నిర్మల – రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర నాయకుల సహకారంతో అత్యధికంగా కేంద్ర ప్రభుత్వ నిధులు తీసుకువచ్చి బోగంపాడు గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటామని, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంట రవీందర్ రెడ్డి, జగన్ రెడ్డి,సామ జైపాల్ రెడ్డి, నర్ర భూం రెడ్డి,శీలం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన**

**కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, డిసెంబర్ 10(నినాదం):** మొదటి విడతలో గురువారం నిర్వహించు నున్న గ్రామపం చాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సిబ్బం దిని ఆదేశించారు. గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో మొదటి విడత పోలింగ్ జరగనున్న కరీంనగర్ రూరల్ మండలం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కరీంనగర్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా కొత్తపల్లి మండలానికి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఎలగందల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడా రు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచిం చారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధ నలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ప్రజల్లో భద్రతభావాన్ని నింపేందుకు ప్లాగ్ మార్చ్

**-పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్**



**జమ్మికుంట, డిసెంబర్10 ( నినాదం ):** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలందరూ ఎన్నికల నియమావళిని పాటించాలని సిఐ రామకృష్ణ గౌడ్ సూచించారు. జమ్మికుంట మండలం వావిలాల, విలసాగర్ గ్రామాలలో సిపి, ఏసీపీ ఆదేశాల మేరకు పోలీసులు బుధవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సిఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ... ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో నమ్మకం పెంపొందిం చడంతో పాటు, శాంతి భద్రతలను కాపాడడా నికి, చట్ట వ్యతిరేక చర్యలను అరికట్టడానికి ఫ్లాగ్ మార్చ్ ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామాల్లో పోలీసుల రూట్ డామినేషన్, బల ప్రదర్శన ద్వారా ప్రజల్లో భద్రతా భావనను కలిగించడం, అసాంఘిక కార్యక్రమాలకు హెచ్చరిక పంపడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# గ్రామం అభివృద్ధి చెందాలంటే ఆలోచించి ఓటెయ్యండి

**జమ్మికుంట, డిసెంబర్ 10 (నినాదం) :** జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామ సర్పంచ్ గా టిఆర్ఎస్ పార్టీ నుండి దళిత బిడ్డ రాచపల్లి వంశీ బరిలో ఉన్నారు. బుధవారం ఇంటింట ప్రచారం నిర్వహించిన వంశీ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి పాటుపడే అభ్యర్థిని గెలిపించాలని కష్టం వస్తే కన్నీళ్లు తుడుస్తానని మీరు ఆశీర్వదించి ఓటు వేస్తే గ్రామ అభివృద్ధికి నిరంతర పాటు పడతా నని తెలిపారు. ఒక్క అవకాశం ఇచ్చి నన్ను గెలిపిస్తే ఇచ్చిన మాట ప్రకారం మీకు సేవకుడిగా పని చేస్తానని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధిలో పాలు పంచుకుంటానని మీ బిడ్డగా చేతులు జోడించి వేడుకుం టున్నానని ఒక్క అవకాశం ఈ దళిత బిడ్డకు కల్పించండి అని గ్రామ ప్రజలను వేడుకున్నారు. గ్రామ పెద్దల సహకారంతో ఎన్నికల బరిలో ఉన్నానని గ్రామా నికి సంబంధించిన ఏ సమస్య అయినా అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని గ్రామ అభివృద్ధికి మీ అందరి సహకారంతో ముం దుకు వెళ్తానని వంశీ తెలిపారు. గ్రామ యువకుల ప్రోత్సాలం పెద్ద ల ఆశీస్సులు మహిళల దీవెనలతో బరిలో ఉన్నానని ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని వంశీ ఇంటింటి ప్రచారంలో తెలిపారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవ వేడుకలు





**జమ్మికుంట, డిసెంబర్ 10 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. ఓదెలు కుమార్ అధ్యక్షత వహించారు. డిసెంబర్ 10న ఐక్యరాజ్య సమితి ప్రకటించిన సార్వత్రిక మానవ హక్కుల ప్రకటన ప్రాముఖ్యతను వివరించారు. మానవులందరికీ జాతి, మత, లింగం వంటి భేదాలు లేకుండా లభించే స్వేచ్ఛ మరియు హక్కులను పరిరక్షించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ కె. మాధవి, డాక్టర్ ఎమ్. శ్యామల, పి. శ్రీనివాస్ రెడ్డి, ఎన్. మమత, డాక్టర్ పి. సుష్మ, డాక్టర్ పి. రవిప్రకాశ్, డా. ఎన్. శ్రీనివాస్, ప్రశాంత్, సాయికుమార్, అరుణ్ రాజ్, అనూష, డా.పి.స్వప్న, శ్రీకాంత్, రఘు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## హెూరెత్తిస్తున్న ప్రచార రథాలు




**వెల్గటూర్, డిసెంబర్ 10(నినాదం న్యూస్):** మూడవ విడత పంచాయతీ ఎన్నికల దృశ్య మండలంలో సర్పంచ్ అభ్యర్థులు ప్రచార నిమిత్తం ఏర్పాటు చేసుకున్న మైక్ సెట్ ప్రచార రథాలు గ్రామాల్లో వాడవాడలా తిరుగుతూ ప్రచారాన్ని హెూరెత్తిస్తు న్నాయి. పోటాపోటీగా జరుగుతున్న ఎన్నికలు కావున మండలం లోని అన్ని గ్రామాల్లో ప్రచార రథాలు ప్రతి గ్రామంలో వీధివీధిలో తిరుగుతూ సామాన్యుల చెవులకు చిల్లులు పడేలా ప్రచారాన్ని హెూరెత్తిస్తున్నారు.ఆశావహులు వారి గెలుపుపై అన్ని అస్త్రాలు సంధిస్తున్నారు.సోషల్ మీడియా ప్రాబల్యం పెరిగినందున డిజిటల్ ప్రచారం లో ఒకరికి మించి మరొకరు వారి ప్రచారంతో సోషల్ మీడియాను హెూరెత్తిస్తున్నారు.కరపత్రాలు,గోడ ప్రతులు, గుర్తులతో కూడిన కండువాలు.. ఇలా రక రకాలుగా వారి ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు.మరో వారం రోజుల్లో వారి భవితవ్యం తేలనుంది.

## బండరాయితో మోది మహిళ దారుణ హత్య



**వెల్గటూర్, డిసెంబర్ 10(నినాదం న్యూస్):** మండలంలోని స్థంభం పల్లి గ్రామంలో బండరాయితో మోదీ మహిళను దారుణ హత్య చేసిన సంఘటన చోటు చేసుకుం ది.ఘటనకు సంబంధించిన వివరాలను జిల్లా డీఎస్పీ రఘు చందర్,సిఐ రామ్ నర్సింహ రెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్ తో కలిసి పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని స్థంభం పల్లి గ్రామానికి చెందిన మండలి నరేష్(33) అనే వ్యక్తికి హైదరాబాద్ లో అతినారపు అలివేలు(38) అనే మహిళ 5 సంవత్సరాల క్రితం పరిచయమైంది.అప్పటికే ఆమెకు పెళ్ళై ఇద్దరు పిల్లలున్న భర్తతో విభేదాల కారణంగా విడాకులు తీసుకుని ఒంటరి జీవితం గడుపుతోంది.ఈ క్రమంలో వీరి సంబంధం అక్రమ సంబం ధంగా మారడంతో నిందితుడి భార్య గత రెండు సంవత్సరాల క్రితం పిల్లలతో కలిసి పుట్టింటికి వెళ్ళిపోయింది.ఈ క్రమంలో నిందితురాలతో అక్రమ సంబంధం ఏర్పరచుకున్న మండలి నరేష్ తన నివాసాన్ని ప్రియురాలితో కలిసి మంచిర్యాలకు మార్చాడు.గత ఏడాది క్రితం మంచిర్యాల కు చెందిన కూస లక్మి(55) అనే వృద్ధురాలి హత్య కేసులో ఇద్దరు అరెస్ట్ అయి మూడు నెలల క్రితమే విడుదలయ్యారు.తనను పెళ్లి చేసుకుని,తనతోనే ఉండాలని మృతురాలు అలివేలు తరచుగా నరేష్ తో గొడవ పడుతుండేది.ఇదే క్రమంలో మంగళవారం సాయంత్రం స్థంభం పల్లి లోని నరేష్ ఇంటి వద్దకు అలివేలు వచ్చి పెళ్లి చేసుకోవాలని గొడవ చేయడంతో కోపోద్రిక్తుడైన నరేష్ అలివేలు ను రోకలి బండ తో మోదగా అక్కడిక్కడే మృతి చెందింది.హంతకుడే పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకుని నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. హత్యకు పాల్పడిన నిందితున్ని రిమాండ్ కు తరలించినట్టు తెలిపారు.

## మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన

# కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు



**కరీంనగర్, డిసెంబర్ 10(నినాదం):** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌ని కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా కరీంనగర్ పట్టణ సమస్యలపై కమిషనర్ దృష్టికి తీసుకురావడం అందులో భాగంగా మొదట కరీంనగర్ పట్టణంలో సీఎం అస్సూరెన్స్ కింద హడావుడిగా ప్రారంభించిన పనులు అస్తవ్యస్తంగా ఉండటం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆనాటి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఈ పనుల గురించి ప్రజలు పట్టణంలో అనేక ఇబ్బందులుకు గురవుతున్నారు, అర్ధాంతరంగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఈ విషయంలో జిల్లా మంత్రి సానుకూలంగా స్పందిస్తున్నారు కావున మంత్రి తో మాట్లాడి వీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పడం జరిగింది.. అదేవిధంగా కరీంనగర్ పట్టణంలో ఉన్నటువంటి వీధి దీపాలు ఎక్కడ సమస్యపై చర్చించగా, గతంలో స్మార్ట్ సిటీ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పని కాలం ముగిసినందున అన్ని వసతులతో కొత్త లైట్లు ఏర్పాటు చేస్తామని కమిషనర్ చెప్పడం జరిగింది. పట్టణంలో ఉన్నటువంటి నిరుపేద లకు డబుల్ రూమ్ ఇండ్ల గురించి ఎల్ వన్, ఎల్ టు, ఎల్ త్రీ లిస్టుల గురించి వారితో మాట్లాడడం జరిగింది. కార్పొరేషన్ పరిధిలో ఉన్నటువంటి రేకుర్తి నుంచి బొమ్మకల్ కు పోయే డి94 కాలువ లోని మురుగు నీళ్లు, సిల్టు తొలగించాలని కోరడంతో పాటు డంప్ యార్డ్ సమస్యను పరిష్కరించాలని చాలా తీవ్రంగా చర్చించడం జరిగింది. కమిషనర్ ను కలిసిన వారిలో అంజన్ కుమార్ తో పాటు మాజీ కార్పొరేటర్ బుచ్చిరెడ్డి సరిల్ల ప్రసాద్ పలిశెట్టి భూమయ్య కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి మడుపు మోహన్ వీర దేవేందర్ పటేల్ తదితరులు ఉన్నారు.

## ఎర్రోజు దేవేందర్ పార్థివ దేహానికి నివాళులర్పించిన సీపీ గౌష్ ఆలం



**కరీంనగర్, డిసెంబర్ 10(నినాదం):** సోమవారం గుండెపోటుతో మరణించిన కరీంనగర్ ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ ఎర్రోజు దేవేందర్(53) పార్థివ దేహానికి కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ బుధవారంనాడు నివాళులర్పించారు. కరీంనగర్‌లోని తీగలగుట్టపల్లిలోని దేవేందర్ నివాసానికి చేరుకున్న సీపీ గౌష్ ఆలం, పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, దేవేందర్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. శోకసంద్రంలో ఉన్న కుటుంబానికి, కుమారులకు ధైర్యం చెప్పారు. కమీషనర్‌తో పాటు ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి, ఇన్స్పెక్టర్ కరీముల్లాఖాన్, ఆర్ఐ. కిరణ్ కుమార్ లతో పాటు కమీషనరేట్‌కు చెందిన పలువురు పోలీస్ ఉన్నతాధికారులు కూడా నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి

**-ఎంఈఓకు వినతి**



**జమ్మికుంట, డిసెంబర్ 10 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలో పనిచే స్తున్న ఉపాధ్యాయుల సమ స్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసి యేషన్ అధ్యక్షుడు రహ మాన్, మారబోయిన అం జిబాబు జమ్మికుంట మండల విద్యాధికారి హేమలతకి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.. కొద్దిపాటి జీతంతో పని చేస్తున్నప్పటికీ టీచర్స్ కి 8 గంటల పని కంటే ఎక్కువ చెపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక పాఠశాలల్లో ఉద్యోగ భద్రత లేకుండా ఏ సమయంలోనైనా తొలగించే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పిఫ్, ఈఎస్ఐ బెనిఫిట్ అందరికి లేదని, సాధారణ సెలవులు కల్పించాలని, ప్రభుత్వ సెలవు దినాలలో అదనంగా పని చేసినట్లయితే జీతం యాజమాన్యం చెల్లించాలని కోరారు. ఉపాధ్యాయురాలకు ప్రతి పాఠశాలలో వెయిటింగ్ హాల్ ఏర్పాటు చేయాలని కోరారు. మహిళ టీచర్స్ కి కనీసం క్లాస్ లో కూర్చోకుండా చేస్తున్నారని, వరుసగా 9గంటలు కూర్చోకుండా ఇబ్బందులకు గురిచేస్తురాని, నిబంధనల ప్రకారం ఖచ్చితంగా అమలు చేయాలని ఎంఈఓ ని కోరారు.. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎంఈఓ సమస్యలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.

## సమద్ నవాబ్ అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు



**కరీంనగర్, డిసెంబర్ 10(నినాదం)** కరీంనగర్ జిల్లా కేంద్రంలో పలు కుటుంబాలను మంత్రి శ్రీధర్ బాబు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ మంత్రి జీవన్ రెడ్డితో కలిసి పరామర్శించారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జిల్లా వక్ఫ్ బోర్డు ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ సమద్ నవాబ్ హైదరాబాద్లో చికిత్స పొందుతూ మృతి చెందారు.సమద్ నవాబ్ అంత్యక్రియల్లో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. సమద్ నవాబ్ చేసిన సేవలను కొనియాడారు.. కరీంనగర్ లోని మాజీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్ తండ్రి మెండి శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పరామర్శించారు. అనంతరం కాంగ్రెస్ మహిళా నేత అవాలా సరోజమ్మ ఇటీవల మరణించగా ఆమె కుటుంబ సభ్యులను శ్రీధర్ బాబు పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు బాటలో కమాన్పూర్ సర్పంచ్ అభ్యర్థి పంజాల రేణుక


**-సర్పంచ్ అభ్యర్థి రేణుక శ్రీనివాస్**



**కరీంనగర్, డిసెంబర్ 10(నినాదం):** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండ లంలోని కమాన్ పూర్ గ్రామ పంచాయతీని అన్ని రంగా లలో అభివృద్ధి పరచటమే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తామంటు న్నారు పంజాల రేణుక -శ్రీనివాస్. వారు ఈ సందర్భంగా ప్రజా తెలంగాణ ప్రతినిధితో మాట్లాడుతూ... గ్రామ సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉందని, ఆ సమస్యల పరిష్కారం కోసం తన శక్తి వంచన లేని కృషి చేస్తానని కమాన్పూర్ గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న రేణుక తెలిపారు. ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగిన తన భర్త శ్రీనివాస్ తో కలిసి ప్రజల సలహాలు, సూచనలు స్వీకరించి గ్రామాభివృద్ధికి విశేష కృషి చేస్తానం టున్నారు. అందరి మన్ననలు పొందేందుకు నిరంతరం శ్రమిస్తామ న్నారు. అందరికి అందుబాటులో ఉండి వారి కష్టసుఖాలలో పాలు పంచుకుంటూ నిత్యం గ్రామాబి, వృద్ధిపైనే దృష్టి సారిస్తామని హామీ ఇస్తున్నారు. అక్కా చెల్లెలు, అన్నదమ్ములు, కుల సంఘాలు, అన్ని వర్గాలకు తాము చేసే విజ్ఞప్తి ఒక్కటే ఒక్క అవకాశం ఇచ్చి చూడం డి. అభివృద్ధి చేసి నిరూపిస్తామన్నారు.

## కేంద్ర మంత్రులు గడ్కరీ, అశ్విని వైష్ణవ్‌లను

# కలిసిన ఎంపీ అర్వింద్



**జగిత్యాల ప్రతినిధి డిసెంబర్ 10 నినాదం :** నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి బుధవారం ఢిల్లీలోని పార్లమెంట్ కార్యాలయంలో కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, అశ్విని వైష్ణవ్ లను వేర్వేరుగా కలిశారు. ఈ సంద ర్భంగా నిజామాబాద్ మరియు జగిత్యాల జిల్లాలకు సంబంధించి పలు విజ్ఞప్తులను అందజేశారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలిసి నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో పిక్లికలిసి నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో పిట్ లైన్ ల ఏర్పాటు, పార్లమెంట్ పరిధి గుండా పలు రైళ్ల పొడగింపులు, వందే భారత్ సహా పలు నూతన రైళ్ల మంజూరు, అయ్యప్ప స్వాముల కొరకు కొల్లాంకు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. అదేవిధంగా కేంద్ర జాతీయ రహదారులు మరియు రవాణా శాఖ మంత్రి గడ్కరీ ని కలిసి జగిత్యాల జిల్లాలో 61,63 లలో హై లెవెల్ బ్రిడ్జిల నిర్మా ణం, అంబారీపేట మరియు అంతర్గాం గ్రామాల వద్ద ఫ్లైఓవర్లు మరియు అండర్ పాసుల నిర్మాణాలు చేపట్టాల్సిందిగా కోరారు. మంజూరుకు తక్షణమే మౌఖికంగా హామీ ఇచ్చి, సాంకేతికంగా సాంకేతికంగా మంజూ రుకు తక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం కేంద్ర గిరిజన శాఖ సహాయ మంత్రి దుర్గా దాస్ ఉయికే ను సైతం కలిసిన ఎంపీ జగిత్యాల జిల్లాలో బోర్నపల్లి నుండి జగన్నాథపూర్ వరకు హై లెవెల్ బ్రిడ్జిని చేపట్టాలని కోరగా, గిరిజన మంత్రిత్వ శాఖ ద్వారా నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మంత్రి అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# గ్రామాల ముఖచిత్రాన్ని మార్చింది మోదీ ప్రభుత్వమే

**దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో పల్లెల్లో కనీస వసతులు కరువు**

**గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం**

**బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**



**కరీంనగర్, డిసెంబర్ 10 (నినాదం):** దశాబ్దాలు దేశాన్ని రాష్ట్రాన్ని ఏలిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో కనీస మౌలిక వసతులు కల్పించలేని దుస్థితులు ఉన్నాయ ని, 2014లో కేంద్రంలో అధికా రంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం పంచాయతీల పటిష్టత, గ్రామ స్వరాజ్యం కోసం ఎంతో కృషి చేసి, గ్రామాల ముఖచిత్రాన్ని మార్చిం దని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. బుధవారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ, 55 ఏళ్ళు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ గ్రామాల అభివృద్ధి , ప్రజల సమస్యల పరిష్కారం కోసం చేసిందేమీ లేదని విమర్శించారు. గ్రామాల్లోని మహి ళల ఆత్మగౌ రవం కోసం ఆలోచన చేయలేని స్థితిలో కాంగ్రెస్ పాలన కొన సాగిం దన్నారు. గ్రామాల్లో కనీస మౌ లిక వసతులు రోడ్లు, మురికి కాలువలు , వీధి దీపాలను ఏర్పాటు చేయ డంలో దశాబ్దాల కాంగ్రెస్ సర్కార్ విఫల మైందన్నారు. కాంగ్రెస్ పాలనలో నిర్వీ ర్యమైన పంచాయ తీలను, గ్రామాలను పటిష్ఠం చేయడానికి కేంద్రంలోని మోదీ సర్కార్ ఎంతో కృషి చేసిందన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించే లక్ష్యంతో, గ్రామాల రూపురే ఖలు మార్చే ఆశ యంతో పనిచేస్తుందని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో అంత ర్గత రోడ్లు, మురికి కాలువలు , వీధి దీపాలు , సెంట్రల్ లైటింగ్ , డం పింగ్ యార్డ్ , స్మశాన వాటికలు , అంగన్వాడి కేంద్రాలు, పల్లె ప్రకృతి వనాలు , రైతు వేదిక లాంటి ఎన్నో ప్రధానమైన పనులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విజయవంతంగా చేపట్టిందన్నారు. ముఖ్యంగా గ్రా మాల్లో మహిళలు ఆత్మగౌరవంతో జీవించడానికి వ్యక్తిగత మరుగు దొడ్ల నిర్మాణాలు, కట్టెల పొయ్యి బాధల నుండి మహిళలకు విముక్తి కల్పించాలనే ఉద్దేశంతో ఉజ్వల గ్యాస్ యోజన పథకాన్ని తీసుకో వచ్చిన ఘనత మోది ప్రభుత్వానికే దక్కుతుంద న్నారు. నేడు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచుల జీవితాలతో ఆడుకుంద న్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాల అబి వృద్ధి కోసం నిధులు ఇస్తే , ఆ నిధులను పక్కదారి పట్టించిన చరి త్ర గత కెసిఆర్ సర్కార్ కి ఉందని విమర్శించారు. గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక సర్పంచులు ఆత్మహత్యలు చేసుకు నే దయనీయ పరిస్థితులు బిఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో వచ్చాయని తెలిపారు. రెండేళ్ల క్రితం అధికా రంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభు త్వం సర్పంచ్లను ఆదుకుంటామని , గ్రామ పాలన వ్యవస్థను గాడిలో పెడతామని ఊదరగొట్టు మాటలు చెప్పిందే తప్ప ఆచరణలో చేసిం దేమీ లేదన్నారు. అప్పుల పాలైన సర్పంచుల బాధలను పట్టించుకో కుండా, రెండేళ్లుగా గ్రామ పాలనా వ్యవస్థను గాలికి వదిలేసి, పంచా యతీలకు ఒక్క రూపాయి ఇవ్వ కుండా గ్రామాలను కాంగ్రెస్ సర్కా ర్ గోసపెట్టిందన్నారు. రెండేళ్ల కాలంగా గ్రామపం చాయతీలకు ఎన్నికలు నిర్వహించకుండా కాల యాపన చేసిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు కేంద్రం నుండి రావాల్సిన నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధుల కోసమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామపం చాయతీ ఎన్నికలు నిర్వహిస్తుందన్నారు.

# ఎన్నికల నిర్వహణకు మూడంచెల భద్రత

## ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠినచర్యలు

### ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లాలో జరుగనున్న గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికలను శాంతియుతం, పారదర్శకం, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు మొత్తం 570 మంది పోలీసు అధికారులు – సిబ్బందితో మూడు అంచెల భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. ఎన్నికల సమయంలో ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావు లేదని, అధికారులు, సిబ్బంది పూర్తిగా అప్రమత్తంగా, క్రమశిక్షణతో పనిచేయాలన్నారు. ప్రవర్తన నియమావళి ఉల్లంఘన జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని, బందోబస్తు సిబ్బందికి అన్ని స్పష్టమైన ఆదేశాలు ఇప్పటికే జారీ అయ్యాయని తెలిపారు. జిల్లాలోని గణపురం, రేగొండ, గోరుకొత్తపల్లి, మొగలపల్లి మండలాలలో ఏకగ్రీవం అయిన 5 గ్రామపంచాయతీలను మినహాయించి, మొత్తం 86 గ్రామపంచాయతీల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అవసరమైన అన్ని భద్రతా చర్యలు లాజిస్టిక్ ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన వివరించారు.



**రేగొండ- గోరుకొత్తపల్లి బందోబస్తు దిశానిర్దేశం**

రేగొండ మండలంలోని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో డీఎస్పీ సూర్యనారాయణ ఎన్నికల బందోబస్తు బాధ్యతలపై అధికారులకు, సిబ్బందికి సూచనలు ఇచ్చారు. గోరుకొత్తపల్లి మండలంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ ఎస్పీ ఆదేశాల మేరకు బందోబస్తు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఉదయం ప్రారంభం నుంచే విధి స్థానాలకు హాజరు కావాలని, ఓటర్లు ఇబ్బంది లేకుండా ఓటు వేయడానికి అవసరమైన సహాయాన్ని అందించాలని, పోలింగ్ కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో గుమికూడడం నిషేధమని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు కనిపిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

**సున్నితమైన కేంద్రాల్లో ప్రత్యేక బందోబస్తు**

అదనపు పికెట్టింగ్, స్ట్రైకింగ్ ఫోర్సులు, వీడియో రికార్డింగ్ టీంలు, క్విక్ రెస్పాన్స్ టీంలు అందుబాటులో ఉంచనున్నారు. పోలింగ్ స్టేషన్ వద్ద పార్టీ చిహ్నాలు, ప్రచార సామగ్రి అనుమతి లేదని, పోలింగ్ బూత్‌లో మొబైల్ ఫోన్లు నిషేధమని, ఓటర్లపై ఒత్తిడి, బెదిరింపులు, గుంపులు గుమికూడడం పూర్తిగా చట్టవిరుద్ధమని తెలిపారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మద్యం పంపిణీ, డబ్బుల పంపిణీ, ఉద్రిక్తత సృష్టించడం వంటి కార్యకలాపాలు జరిపితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధమని, సోషల్ మీడియా లేదా ఇతర ప్లాట్‌ఫార్మ్‌లలో తప్పుడు ప్రచారం, వ్యక్తులు/ పార్టీలను కించపరిచే పోస్టులపై కూడా చర్యలు తీసుకుంటామని, జిల్లాలో ఎన్నికలను శాంతియుతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రతి పోలీస్ సిబ్బంది తన విధులను అత్యంత క్రమశిక్షణతో నైపుణ్యంతో నిర్వర్తించాలని సూచించారు.

## మహాదేవపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హసీనాబాను అక్తర్ ఖాన్



**మహాదేవపూర్ డిసెంబర్ 10, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా హసీనాబాను అక్తర్ ఖాన్ నియమించినట్లు ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు మహాదేవపూర్ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా హసీనాబాను అక్తర్ ఖాన్ ను ఎంపిక చేసినట్లు ఆయన వివరించారు. గత నాలుగు రోజులుగా సస్పెన్స్ కు స్థిరపడినట్లు అయ్యింది. దీంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పేరు బుధవారం తేట తెల్లం కావడంతో కార్యకర్తల్లో ఉన్న గందరగోళం విడిపోయింది.

## గ్రామాభివృద్ధికి కేంద్ర సహాయం కీలకం

### రాణా ప్రతాప్ రెడ్డి



**నల్లబెల్లి, డిసెంబర్ 10 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో ఆసరవెల్లి గ్రామ పంచాయితీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ సహాయం అత్యంత ముఖ్యమని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆసరవెల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ పదవికి బీజేపీ అభ్యర్థి బానోతు వీరన్న గెలుపు కోసం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడిన రాణా ప్రతాప్ రెడ్డి, గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకొని, బీజేపీ బలపరిచిన అభ్యర్థి విజయం సాధిస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. చదువుకున్న యువకుడికి అవకాశం కల్పించామని, యువత గ్రామాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని కోరారు. సర్పంచ్ అభ్యర్థి బానోతు వీరన్న కత్తెర గుర్తుకు ఓటేయాలని, భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి యాదగిరి, సీనియర్ నాయకుడు బచ్చు వెంకటేశ్వర్ రావు, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



**మహాదేవపూర్ డిసెంబర్ 10, (నినాదం):** ధాన్యం కొనుగోళ్ల ను చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు సూచించారు. బుధవారం మహాదేవపూర్ మండలంలోని మహాదేవపూర్, బొమ్మపూర్, సూరారం, కాళేశ్వరం లలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రైతులు తీసుకు వస్తున్న ధాన్యం తేమశాతం రోజువారీగా నిర్ధారించి పర్యవేక్షించాలని, ల్యాబ్ ఎంట్రీలను తప్పనిసరిగా 24 గంటల్లోపు పూర్తి చేయాలని తెలిపారు. రికార్డుల నిర్వహణలో కచ్చితంగా పారదర్శకత మరియు సమయానుకూల సంరక్షణ సంబంధించి అవసరమైన సూచనలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాముడు, డిసిఓ వాలియ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు స్వేచ్ఛగా ఓటు వినియోగించుకోవాలి





### జిల్లా ఎన్నికల అథారిటీ కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 10 (నినాదం):** వనపర్తి జిల్లాలో నిర్వహించనున్న మొదటి విడత 5 మండలాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణములో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయడం జరిగిందని, ప్రజలు తమ అమూల్యమైన ఓటును తమకు నచ్చిన అభ్యర్థికి వేసుకోవాలని జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండ, భయభ్రాంతులకు గురి కాకుండా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసుకోవాలని సూచించారు. బుధవారం గోపాల్ పేట, ఏదుల మండల కేంద్రాల్లోని ఎంపీడీఓ కార్యాలయల ఆవరణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఏదుల మండలంలోని 11 గ్రామ పంచాయతీల సర్పంచి స్థానాలు, 100 వార్డు మెంబర్లు, గోపాల్ పేట మండల పరిధిలో 13 సర్పంచి స్థానాలకు, 119 వార్డు మెంబర్లు, రేవల్లి మండలంలో 9 సర్పంచి, 78 వార్డు మెంబర్లు, పెద్దమందడి మండల పరిధిలో 22 సర్పంచి, 180 వార్డు మెంబర్లు, ఘనపూర్ మండల పరిధిలో 27 సర్పంచి, 198 వార్డు మెంబర్ల స్థానాలకు గురువారం ఎన్నికలు నిర్వహించేందుకు గాను పోలింగ్ సిబ్బంది మెటీరియల్ తీసుకొని తరలి వెళ్ళారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో పోలింగ్ సిబ్బందికి ఏర్పాటుచేసిన వసతులను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రం ముందు ఫారం- 9 లో అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తు పోస్టర్ అతికించాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని రకాల మెటీరియల్, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లను తీసుకొని కేటాయించిన గ్రామ పంచాయతీకి రూట్ వారిగా బస్సులో తరలి వెళ్ళారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు మల్లయ్య బట్టు, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసీల్దార్, ఎంపీఓ తదితరులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## ఆశీర్వదించండి... అభివృద్ధి చేసి చూపిస్తా..

### మేనిఫెస్టో విడుదల చేసిన సర్పంచ్ అభ్యర్థి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, డిసెంబర్ 10(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బరిలో నిలిచిన అభ్యర్థులు గెలుపు కోసం విన్నూత్న రీతిలో తమ ప్రచారం మొదలు పెట్టారు. ఈ క్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం అన్‌సాన్‌పల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ బరిలో నిలిచిన భానోత్ దివ్య – రాజ్ కుమార్ (ఢిల్లీ రాజు) ఏకంగా తన మేనిఫెస్టోను ప్రకటించారు. స్థానిక హనుమాన్ దేవాల యంలో దైవసాక్షిగా తాను చెప్పిన పనులన్నీ చేస్తానంటూ ఆలయంలో మేనిఫెస్టో విడుదల చేశారు. గ్రామంలో ప్రతి రైతుకు సంబంధించిన పట్టాలు కాని భూమిని తన సొంత ఖర్చులతో పట్టా చేయించి "పట్టా పాస్ బుక్కులు" అందిస్తామని, ప్రతి సంవత్సరం ( రైతులకు) ప్రతి కుటుంబానికి జూన్ మొదటి వారంలో "ఛార్జింగ్ తైవాన్ పంపు" మరియు హై వోల్టేజ్ ఛార్జింగ్ లైట్ ఉచితంగా అందిస్తామని తెలిపారు. సొంత ఇంటిని నిర్మించుకునే నిరుపేద కుటుంబానికి ఒక లక్ష రూపాయలు నగదుగా ఆర్థిక సహాయం, ఆన్‌సాన్‌పల్లిలో ఏ కుటుంబంలో అయినా ఆడపిల్ల సంతానం కలిగితే, పుట్టిన 21 రోజుల లోపు 25 వేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేస్తానని, ప్రతి 3 నెలలకు ఒకసారి గ్రామంలో "మెడికల్" క్యాంపు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. గ్రామంలో "గ్రంథాలయాన్ని" ఏర్పాటు, యువత కోసం క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తూ "క్రీడా వస్తువులు" అందించడం, ఎవరైనా అనారోగ్యంతో మరే ఇతర కారణాలతో మరణించినట్లయితే ఆ కుటుంబానికి అంతక్రియల ఖర్చుల నిమిత్తం "20 వేల" రూపాయలు అందిస్తామన్నారు, ప్రతి సంవత్సరం జనవరి నెలలో కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు ఇవ్వడం, గ్రామ అభివృద్ధిలో భాగంగా" శివాలయాన్ని " నిర్మించడం, ప్రస్తుత హనుమాన్ "దేవాలయాన్ని" రామాలయంగా నిర్మించి పూర్తిగా అభివృద్ధి చేయడం, బంజారా బిడ్డల కోసం బంజారా ఆరాధ్య దైవం అయిన శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ "గుడిని" నిర్మిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు, గ్రామంలో ప్రధాన కూడలీల వద్ద రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ, జాతిపిత గాంధీజీ విగ్రహాలు ఏర్పా టు చేయడం, ప్రతీ సంవత్సరం "తీజ్" ఉత్సవాలకు 50 వేల రూపాయలు, పదవ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులకు ఎస్ఎస్‌సీలో లో 10/10 ఉత్తీర్ణత సాధించిన వారందరికీ ఉచితంగా ట్యాబ్‌లు, వైకుంతదామ "రథం" (ప్రత్యేకంగా) గ్రామానికి ఉచితంగా అందిస్తానంటూ తన మానీఫెస్టోలో పొందుపర్చారు. ఆన్‌సాన్‌పల్లి గ్రామం నుండి గొర్లవీడు ప్రభుత్వ పాఠశాలకు కాలినడకతో వెళ్లే 7వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా "సైకిళ్ళు" అందిస్తామని, ఇలా మరో పదిహేను హామీలను మానీఫెస్టోలో ప్రకటించారు. అభివృద్ధి, పేదలకు సేవ చేయాలనే సంకల్పంతో సర్పంచ్ బరిలో నిలిచానని, తనకు అవకాశం కల్పించి ఆదరించాలని వారు వేడుకుంటున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**కోదాడ/అనంతగిరి (నినాదం):** అనంతగిరి మండలం పాలవరం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ బెల్లంకొండ రవి సేవలకు ఆకర్షితులై పాలవరం ఆవాస గ్రామమైన రంగాయిగూడెం నుండి పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అమెరికాలో ఉన్నప్పటికీ తను పుట్టిన ఊరిపై ప్రేమతో రవి అనేక కార్యక్రమాలను చేపట్టారని మంచి మనసు కలిగిన రవి తరపున సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో నిలుచున్న మట్టపల్లి నరేష్ గౌడ్ గెలుపునకు కృషి చేస్తామన్నారు. విద్యావంతులను గెలిపించు కుంటేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు. వారి వెంట గ్రామ శాఖ అధ్యక్షులు మట్టపల్లి రామకోటయ్య, రంగయ్య గూడెం నాయకులు కాశిం రాజ్వి, సిరాజ్ తదితరులు ఉన్నారు.

## మంచి మనసున్న మారాజు 'మాడ్రాజు వెంకన్న'



**ఖానాపురం, డిసెంబర్ 10 (నినాదం) :** ఏన్నో సామాజీక సేవలు , దైవ కార్యాలు ,పేదలకు మంచి మనసుతో సహాయం చేసే గుణం కలిగిన మంచి మనసున్న మారాజు " మాడ్రాజు వెంకన్న" అని ఖానాపురం మండలం ధర్మరావుపేట గ్రామస్థులు ప్రశంసిస్తున్నారు. ధర్మరావుపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ బిఆర్ ఎస్ అభ్యర్థిగా మాడ్రాజు వెంకన్న బరిలో ఉన్నారు. ఈసందతరేగా వెంకన్న మాట్లాడుతూ నేను రాజకీయాలు చేయడానికి బిఆర్ ఎస్ లో చేరలేదు. గ్రామా అభివృద్ధి లక్ష్యంగా పలు కార్యక్రమాలు చేస్తున్న నేపథ్యంలో నాకు బిఆర్ ఎస్ నుండి సర్పంచ్ గా అవకాశం కల్పించారు. గ్రామ ప్రజలు ,యువత నాకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటేసి అశీర్వాదించాలని కోరారు. రాజకీయాలకతీతంగా గ్రామాన్ని ఆదర్శగ్రామంగా అభివృద్ధి పరుస్తాన న్నారు. సర్పంచ్‌గా ఎన్నికైన నాటి నుండి నా పదవి కాల సమయంలో పుట్టిన ప్రతి ఆడబిడ్డకురూ 5116 ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్ తల్లి దండ్రులకు అందిస్తానని తెలిపారు. మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు ,వివో సంఘాల కోసం నాస్వంతంగా కొనుగోలు చేసిన స్థలంలో భవన నిర్మాణం చేసి అంకితం చేస్తానన్నారు. గ్రామంలో వ్యాయమశాల ఏర్పాటు ,గ్రామదేవతల ఆలయాల వద్ద సీసీ చేయడం , పైబర్ నెట్ ఏర్పాటు ,గ్రామ అభివృద్ధి కమిటి ఏర్పాటు చేసి గ్రామ అభివృద్ధి కృషి చేయడం జరుగుతుందన్నారు. సర్పంచ్ గౌరవ వేతనంతో అత్యవసర నిధి ఏర్పాటు .నాస్వంత ఖర్చులతో స్మశానవాటిక అన్ని వసతులతో అభివృద్ధి , కమిటీ హాల్ నిర్మాణం, టెన్త్ లో ప్రతిభ కనబర్చిన వారికి రూ5000 ప్రోత్సహం అందించడం ,స్కూల్ విద్యార్థులకు మౌళిక సదుపాయలు కల్పించడం, టెన్త్ విద్యార్థులకు పెన్ను ప్యాడ్ ఉచితంగా అందించాను. ఇకమీదట అందిస్తానన్నారు. గ్రామంలో సోలార్ విద్యుత్ కు ప్రోత్సహం అందించడం , బుధరావుపేట నుండి గ్రామానికి వచ్చె దారికి స్వాగత తోరణం నిర్మించి ఇస్తానని తెలిపారు. సర్పంచ్‌గా గెలిపించిన ప్రజలకు సుమారు 1500మందికి రూ200 చొప్పున ఐదేండ్ల పాటు పొదుపు చెల్లించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అందరూ బాగుండాలి అందులో నేనుండాలి అనే నానుడితో పేద విద్యార్థులకు ప్రోత్సహం, పలు సామాజీక సేవా కార్యక్రమాలు ,దైవ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. 15 మంది పేదలకు మరుగుదొడ్లను నిర్మించడం జరిగిందన్నారు. నాకు ఏటువంటి పదవీ లేకున్నా గ్రామాభివృద్ధి కోసం రూ20 నుంచి 30 లక్షలు ఖర్చు పెట్టడం జరిగిందని తెలిపారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి , గ్రామ అభివృద్ధికి ఆహార్నిశలు పాటుపడతానని హామీ ఇస్తూ సర్పంచ్ గా అవకాశం కల్పించాలని గ్రామస్థులను కోరారు.

## ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

### వైద్య విధాన పరిషత్ జేఏసీ

**మిర్యాలగూడ డిసెంబర్ 10(నినాదం):** ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలకమైన సేవలు అందిస్తున్నప్పటికీ వైద్య విధాన పరిషత్ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు లేనందువల్ల, నెలనెలా వేతనాలు ఆలస్యం కావడం తో పాటు ఇంకా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నందున, వైద్య విధాన పరిషత్ ను రద్దు చేసి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ ఏర్పాటు చేసి ట్రెజరీ సాలరీస్ పరిధిలోకి తీసుకురావాలని వైద్య , ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులను కోరుతూ గురువారం రాష్ట్ర వ్యాపితంగా చేపట్టిన సామూహిక వినతి పత్రాలు అందించే కార్యక్రమం లో భాగంగా మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ రంగయ్య కు అందచేయడం జరిగింది. మిర్యాలగూడ జేఏసీ నాయకులు మంద వరప్రసాద్ మాట్లాడుతూ ఐతే గతంలోనే వైద్య విధాన పరిషత్ ఉద్యోగ సంఘాలు అన్నీ కలిసి జేఏసీ గా ఏర్పడి చేసిన పోరాటం ఫలితంగా ప్రభుత్వం స్పందించి వైద్య విధాన పరిషత్ ను రద్దు చేసి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ ఏర్పాటు కు సుముఖత వ్యక్తం చేస్తూ అందుకు అనుగుణంగా ఒక కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ఆ కమిటీ అవసరమైన విధివిధానాలను సూచిస్తూ తన నివేదికను ప్రభుత్వానికి అందించింది. ఏడాది కాలం గడిచినా ఈ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. అందుకోసం ప్రభుత్వం ఇకనైనా స్పందించి తమ ఆకాంక్షను గుర్తించి వైద్య విధాన పరిషత్ ను రద్దు చేసి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ ఏర్పాటు చేసి తమను ట్రెజరీ జీతాల పరిధిలోకి తీసుకురావాలని కోరుతున్నాము. అలాగే సెకండరీ హెల్త్ సర్వీసెస్ ను బలోపేతం చేయాలన్న ప్రభుత్వ నిర?యానికి అనుగుణంగా, శాస్త్రీయంగా సిబ్బంది సంఖ్యను ప్రతిపాదించాలని కోరుచున్నాము. కార్యక్రమంలో జేఏసీ నాయకులుతదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగం కల్పించిన హక్కులు తెలుసుకోవాలి





### అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** భారత రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులను తెలుసుకొని వినియోగించుకోవాలని అదేవిధంగా విధులను కూడా తెలుసుకొని ఆచరించాలని జిల్లా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల తెలిపారు. మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జంగేడులోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ యావత్ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మనకు ఉందని ఎందరో మహనీయుల కృషి ఫలితంగా మానవ హక్కుల విధుల రూపకల్పన జరిగిందని అన్నారు. ఎక్కడైతే హక్కులకు భంగం వాటిల్లుతుందో అక్కడ చట్టం న్యాయం పనిచేయడం ప్రారంభిస్తుందని తెలిపారు. జీవించే హక్కు సమానత్వ హక్కు తో పాటుగా విద్యాహక్కు అనే చట్టం కూడా మనకు ఉందని దానిని వినియోగించుకొని విద్యార్థులు చక్కగా చదువుకొని గొప్పగా ఎదగాలని సూచించారు. హక్కులను గురించి తెలుసుకొని వాటిని వినియోగించుకున్నప్పుడు మానవ అభివృద్ధి జరుగుతుందని విధులను తెలుసుకొని వాటిని ఆచరించినప్పుడు సమాజం బాగుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పుప్పాల శ్రీనివాస్ , పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సేవా లాల్ నాయక్, న్యాయవాది మంగళపల్లి రాజకుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి

### అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా...

### వసంతాపురం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి భూక్యా శైలజ నాగరాజు



**కోదాడ/అనంతగిరి(నినాదం):** వసంతాపురం గ్రామపంచాయతీ ప్రజలందరూ నిత్యం అందుబాటులో ఉండి సేవలను అందిస్తానని తనను సర్పంచ్ గా పని చేసేందుకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాను అని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి భూక్య శైలజ తెలిపారు... ఈ మేరకు బుధవారం గ్రామంలో ఆమె ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. తన ఉంగరం గుర్తును చూయిస్తూ ఓటు వేయాలంటూ ప్రజలను అభ్యర్థించారు. అన్ని విధాలుగా గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామంలో మౌలిక వసతుల విస్తరణ, తాగునీటి సమస్య పరిష్కారం, రహదారుల విస్తరణ వంటి అంశాలను పరిష్కరిస్తానన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని చేరుకుని వారి సమస్యలు తెలుసుకుని పరిష్కార మార్గాలు చూపడమే నా ప్రాధాన్య లక్ష్యం అన్నారు. గ్రామంలో మెరుగైన మౌలిక వసతులు, మహిళల సాధికారత, యువత అభివృద్ధి వైపు పనిచేస్తా అని వెల్లడించారు. ప్రస్తుత ప్రభుత్వం గ్రామస్థులు యువతకు ప్రాధాన్యం ఇవ్వడం, మహిళా నాయకులకు అవకాశాలు కల్పించడం సంతోషకరమని చెబుతూ, ఎన్నికల్లో మంచి వాతావరణం నెలకొన్నట్లు పేర్కొన్నారు.

## కార్యకర్తల ఘర్షణ.. దారుణ హత్య

**నూతనకల్, డిసెంబర్ 10 (నినాదం):** గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలో లింగంపల్లి గ్రామంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల మధ్య ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకున్నాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఇరు పార్టీలు ఎదురు కలిశాయి. దీంతో వాగ్వాదం పెరిగి తీవ్ర ఘర్షణకు దారితీశాయి. రాళ్ల దాడి చేసుకునే అంతగా పెరిగిపోయింది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పరస్పరం రాళ్లతో దాడి చేసుకోవడంతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మల్లయ్య అనే వ్యక్తి రాళ్ల దాడిలో తీవ్రంగా గాయపడ్డాడు. సూర్యాపేట సర్కార్ దావఖాన కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మల్లయ్య మృతి చెందడంతో గ్రామంలో భారీగా పోలీసులు మోహరించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటన చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ నరసింహ ఆదేశించారు.





## ఆర్థిక సహాయం అందజేత



**కోదాడ/రూరల్ (నినాదం):** మండల పరిధిలోని ఎర్రవరం గ్రామానికి చెందిన నాగుల్ మీరా అనారోగ్యంతో మృతి చెందాడు. అతని కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ విద్యా సమితి అధ్యక్షుడు తారక్ గౌడ్ తన మిత్ర బృందంతో కలిసి 50వేల రూపాయలు ఆర్థిక సాయం బుధవారం అందించారు. నిరుపేద కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పెండెం వెంకట్రాం, షేక్ లతీఫ్, బూరా శ్రీను, ఉద్దండు, శ్రీనివాసు, వరదయ్య, వెంకటేశ్వర్లు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామన్న గట్టు రిజర్వాయర్‌తో అంజనగిరికి సాగునీళ్లు తెస్తా...

### కాంగ్రెస్ వచ్చింది...కష్టాలు తెచ్చింది

### వాగ్దానాలు మరచిన కాంగ్రెస్ పార్టీని మట్టుపెట్టాలి

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 10 (నినాదం):** రామన్న గట్టు రిజర్వాయర్ తో అంజన్నగిరికి సాగునీళ్లు తెస్తానని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం రెండవ విడత సర్పంచ్ ఎన్నికల సందర్భంగా వనపర్తి మండలం అంజనగిరి, చందాపూర్, నాచనహల్లి గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు నేనావత్ శాంతమ్మ, నిర్మల మహేందర్, ఎం.శివశంకర్ తరపున మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అంజనగిరి గ్రామంలో పెత్తనం చేసిన నాయకులు అభివృద్ధి చేయలేదని, నేనావత్ శాంతమ్మను గెలిపిస్తే కెసిఆర్ అండతో మీ కోరిక మేరకు రామన్న గట్టు రిజర్వాయర్ నుండి అంజనగిరితో పాటు దత్తయపల్లి, చందాపూర్ గ్రామాలకు సాగు, తాగు నీళ్లు తెస్తానని ప్రజల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. అదేవిధంగా పోడు భూములకు పట్టాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. కెసిఆర్ హయాంలో గ్రామ పంచాయతీలకు రూ.10లక్షలతో ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ ఇప్పించి కార్మికులను నియమించి కెసిఆర్ పచ్చదనం పరిశుభ్రత కాపాడినారని ఆయన అన్నారు. కానీ నేడు ఇచ్చిన ట్రాక్టర్లకు డీజిల్ పోసే దిక్కు లేదని విమర్శించారు. గ్రామ పంచాయతీలకు కాంగ్రెస్ దయాదాక్షిణ్యాలు అవసరం లేదని, కేంద్రం ఇచ్చే నిధులతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. కాంగ్రెస్ నాయకులు అభివృద్ధి చేయడం మాని ప్రజలను పార్టీలుగా విభజించి వ్యక్తిగత కక్ష్యలు రేపుతున్నారని ఇది ప్రమాదకరం అని హెచ్చరించారు. కెసిఆర్ కంటే మించి సంక్షేమ పథకాలు ఇస్తామంటే ప్రజలు నమ్మి మోసపోయారని, ఇప్పుడైనా అప్రమత్తంగా ఉండి కాంగ్రెస్ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రజలతో ముఖాముఖి మాట్లాడి మహిళలకు రూ.2500, వృద్ధులకు రూ.4000, రైతు కూలీలకు రూ.12000, ఆటో కార్మికులకు రూ.12000, రైతులకు బోనస్, తులం బంగారం వచ్చాయా అని అడగాలన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున ప్రభుత్వానికి తమ నిరసన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే ఖచ్చితంగా రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమని, అండగా ఉండి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, నందిమల్ల అశోక్, కె.మాణిక్యం, రవిప్రకాష్ రెడ్డి, దేవర్ల నరసింహ, ప్రేమ్ నాథ్ రెడ్డి, ఇమ్రాన్, ముని కుమార్, సుధాకర్, బొబ్బిలి ప్రేమ్ కుమార్, చిట్యాల రాము, ఏర్వ సాయిప్రసాద్, మంద రాము, అనిపాటి రాము, ఆలీం తదితరులు పాల్గొన్నారు



# నమ్మినోళ్ల గొంతు కోస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

**ముఖం చెల్లకనే బీఆర్ఎస్ పార్టీ వాళ్లను ఏకగ్రీవం చేసిండు**

**కాంగ్రెస్‌లో ఉండే నాయకులు ఇప్పటికైనా ఆలోచన చేయాలి**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని టౌన్ డిసెంబర్ 10 (నినాదం):** ఇరువై ముప్పై ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న నాయకుల గొంతు కోసిన చరిత్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుదే అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. బుధవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రజల్లో నమ్మకం విశ్వాసం కోల్పోయినట్లు కన్పిస్తోందని, ఇదే విషయాన్ని తాము పదేపదే చెప్తున్నా ఎవరూ పట్టించు కోవడం లేదన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ బాబు పెద్ద మోసగాడు ఐస్ గడ్డతో చంపేస్తడని చెప్పితే పెడచెవిన పెట్టే ఈ సమాజం, కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి నాయకులు కార్యకర్తలు అర్థం చేసు కుంట లేరని ఆయన తెలిపారు. ఇందుకు సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికే నిలువెత్తు నిదర్శన్నామన్నారు. 40 ఏండ్లుగా రాజకీయాల్లో ఉన్న కుటుంబం వాళ్లు పెట్టిన క్యాండేట్లు గెలుస్తలేరని తెలిసే నమ్మినోళ్ల గొంతులు కోశాడని ఆయన అన్నారు. మంత్రి అయిన తర్వాత మొదటిసారి మంథనిలో నిర్వహించిన ర్యాలీలో గొప్ప గొప్ప శ్లోకాలు చదివాడని, ఈసారి జరిగే సర్పంచ్ ఎన్నికల్లో తాము చెప్పిన వారు మాత్రమే ఊరికి ఒక్కరే కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఉంటారని, గతంలో ఊరికి ఇద్దరు ముగ్గురు నిలబడితే బీఆర్ఎస్ వాళ్లు గెలిచారని, అలాంటి పరిస్థితి ఇప్పుడు ఉండదని నమ్మించిగ్రామపంచాయతీ ఎన్నికల్లో మాట తప్పాడని ఆయన ఎద్దేవా చేశారు. అయితే ఈసారి ప్రజల్లో నమ్మకం, విశ్వాసం కోల్పోయామని అర్థం చేసుకున్న మంత్రి శ్రీధర్ బాబు 30ఏండ్లుగా పార్టీ జెండా మోసిన నాయకు లను పక్కకు పెట్టి బీఆర్ ఎస్ పార్టీ నాయకులకు కండువా కప్పి ఏకగ్రీవం చేశాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను కాంప్రమైజ్ చేసి మా పార్టీ మెంబర్ షిప్ ఉన్నవాళ్లకు అవకాశం కల్పించడంలో మంత్రి శ్రీధర్ బాబు నీతిని ఆ పార్టీ నాయకులు అర్థం చేసుకోవా లన్నారు. మైదు పల్లిలో పంతంగి లక్ష్మన్, చందనాపూర్‌లో కొండ శ్రీను, మహాదేవ్ పూర్‌లో జువ్వాజి తిరుపతి లకు కండువా కప్పి కాంగ్రెస్ నాయకులను మోసం చేశాడన్నారు. చందనాపూర్‌లో బాబుమియా అనే నాయకులు అనేక ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ వేరే పార్టీ నాయకులతో కనీసం మాట్లాడడనీ, అలాంటి నాయకుడిని కూడా మోసం చేశాడని వాపో యారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లోనే ఇలాంటి పరిస్థితులు ఉంటే రాబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో మంత్రి శ్రీధర్ బాబు ఎలా మోసం చేస్తాడోగమనించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కడ బానిసలుగా ఉంటరు కాబట్టే వాళ్లకు అర్థం కాదని విమ ర్శించారు. మంత్రి శ్రీధర్ బాబుకు ప్రజల్లో ముఖం చెల్లి ఉంటే మా పార్టీ వాళ్లను తీసుకుని కండువా ఎందుకు కప్పాడో కాంగ్రెస్ నాయకులకే సమాధానం చెప్పాలన్నారు. 420హామీల ఇచ్చిన దొంగ దుద్దిళ్ల శ్రీధర్ బాబు అని నియోజకవర్గం, రాష్ట్రమంతా తెలిసిపోయిందని ఆయన అన్నారు. మహదేవ్‌పూర్‌లో గుడాల అరుణ అని ప్రకటించి మళ్లీ మరుసటి రోజున హసీనాబాను అని ప్రకటించారని, ఇలాంటి మోసాలపై ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉపవాసం ఉండి సద్దులు తెచ్చుకుని ఆ కుటుంబం కోసం పని చేసిన వాళ్ల గొంతు కోస్తున్నారని, దుద్దిళ్ల శ్రీధర్‌ను గొప్ప అనే మూరులు ఇప్పటికైనా ఆలోచన చేయాలని హితవు పలికారు. అలాగే గాజులపల్లి, ఎగ్లాస్‌పూర్ లాంటి అనేక గ్రామాల్లో ఇద్దరు ముగ్గురిని బరిలో నిలిపారని, పార్టీ రూల్స్ దాటితే చర్యలు అని ప్రకటన చేసిన మంత్రి ఇప్పటి వరకు ఎవరినైనా సస్పెండ్ చేశారా అని ప్రశ్నించారు. 40ఏండ్లుగా మూడు ఓట్లు, మూడు వందల కుటుంబాలు ఉన్న మీకు అధికారం ఇస్తే ఇంత మోసం చేస్తరా అని అన్నారు. కులంకుటుంబం లేకపోయినా 40ఏండ్లుగా మంథని నియోజకవర్గాన్ని ఏలుతున్నారని, ఇటు ప్రజలను ,అటు నమ్మిన వాళ్లను మోసం, దగా చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు ఇప్పటికైనా అప్రమత్తం కావాలని సూచించారు.

## టీఆర్ఎస్‌డీ పార్టీలో భారీ చేరికలు



**గోదావరిఖని, డిసెంబర్ 10 (నినాదం):** రామగుండం నియోజకవర్గానికి చెందిన వివిధ కుల సంఘాల నాయకులు, మహిళలు, యువకులు తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ ఆకర్షణీయ విధానాలకు ఆకర్షితులై పెద్దఎత్తున పార్టీలో చేరారు. రామగుండం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ కార్యకర్తలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగ నాయకురాలు తోడేటి స్వరూప, నాయకులు తాళ్లపెల్లి శ్రీహరి గౌడ్, బాలసాని కొమురయ్య, సరోజన పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారు పైస శ్రీకాంత్, పాలపర్తి నాగరాజు, పైస రంజిత్, జానకిరామ్, సింగపురం సుశీల, పద్మ, రత్నం, రాజు, మల్లయ్య తోపాటు మొత్తం 20 మంది నాయకులు టీఆర్ఎస్‌డీ పార్టీలో చేరారు.

## పేద కుటుంబానికి సహాయం



**గోదావరిఖని, డిసెంబర్ 10 (నినాదం):** హనుమాన్‌నగర్‌కు చెందిన ప్రమాదంలో గాయపడి మంచానపడ్డ మామిడి సంపత్ కుటుంబానికి బి.ఆర్. ఎస్. కౌశిక హరి పుట్టినరోజు సందర్భంగా కౌశిక యువత సేవా కార్యక్రమం రూపంలో చేయూత అందించారు. నీడ స్వచ్ఛంద సంస్థ సూచన మేరకు యువత నాయకుడు షాడవేణి రాజు సహకారంతో 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు, మందుల కోసం ఆర్థిక సహాయం అందించారు. సంపత్ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ సాయం ఉపయోగపడుతుందని నాయకులు పున్నం శేషికుమార్, షాడవేణి రాజు తెలిపారు. కౌశిక హరి పుట్టినరోజు సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టామని, ఇకముందు కూడా యువత ఆధ్వర్యంలో ప్రజలకు అండగా నిలుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నీడ సంస్థ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్, గడపురం కళ్యాణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి విడత పోలింగ్‌కు బందోబస్తు రెడీ

**-కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**గోదావరిఖని, డిసెంబర్ 10 (నినాదం):** మొదటి విడత పంచాయితీ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా సాగేందుకు అన్ని స్థాయిల్లో బందోబస్తు పూర్తిచేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. కమిషనరేట్ పరిధి లో పెద్దపల్లి, మంచిర్యాల రెండు జోన్లలో కలిపి 176 గ్రామపంచాయతీలు, 1,712 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. వీటిలో 538 క్రిటికల్ కేంద్రాలు గుర్తించినట్లు చెప్పారు. పోలింగ్ డ్యూటీల కోసం 1,600 మందికిపైగా సిబ్బందిని మోహరించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి చేపట్టిన కట్టుదిట్టమైన చర్యలలో భాగంగా 6.84 లక్షల నగదు, 1,323 లీటర్ల మద్యం, 1.7 కిలోల గంజాయి, 17 క్వింటాళ్ల పిడియస్ బియ్యం సీజ్ చేసినట్లు వివరించారు. 357 కేసుల్లో 781 మందిని బైండోవర్ చేసినట్లు, ఇద్దరిపై ఎన్నికల నిబంధనల ఉల్లంఘన కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. పోలింగ్‌కు ముందురోజు, పోలింగ్ రోజు, ఫలితాల అనంతరం ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చెక్‌పోస్టుల్లో 24 గంటల నిఘా, పికెట్లు, మొబైల్ పట్రోలింగ్, క్యూఆర్టీలు, స్ట్రైకింగ్ ఫోర్స్‌లు సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. ఓటర్లను ప్రభావితం చేసే డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, గుంపులుగా తిరగడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని కమిషనర్ హెచ్చరించారు. ప్రజలు భయపడకుండా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

## సింగరేణి బిడ్డ హీరోగా... 'పైసావాలా'కు ఆశీర్వాదం కోరిన యూనిట్




**గోదావరిఖని, డిసెంబర్ 10 (నినాదం):** సింగరేణి కార్మికుడి కుమారుడు, గోదావరిఖని గాంధీనగర్ యువకుడు అద్విక్ హీరోగా నటించిన 'పైసావాలా' చిత్రాన్ని స్థానిక ప్రజలు ఆదరించాలని దర్శకుడు నవీన్ తేజస్ విజ్ఞప్తి చేశారు. బుధవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నటనపై ఉన్న ఆసక్తితో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూనే ఈ సినిమాలో నటించానని హీరో అద్విక్ చెప్పారు. సినిమా అధికారిక విడుదల ఈనెల 12నగా నిర్ణయించినప్పటికీ అఖండ 2 రిలీజ్ కారణంగా థియేటర్లు లభించకపోవడంతో, గోదావరి ఖని ఊర్వశి థియేటర్‌లో ఈనెల 15న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలిపారు. మన ప్రాంత బిడ్డగా ఎదుగుతున్న అద్విక్‌ను అందరూ ఆశీర్వదించాలని దర్శకుడు కోరారు. ఈ కార్యక్రమంలో అద్విక్ తల్లిదండ్రులు ఉపేంద్ర, శోభారాణి, సహనటులు సాయి, నరేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాన్ని ఖండించిన సంఘం




**గోదావరిఖని, డిసెంబర్ 10 (నినాదం):** మేకల మార్కెట్‌పై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని గొర్రెల..మేకల పెంపక సహకార సంఘం సభ్యులు ఖండించారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. గత 50 ఏళ్లుగా గోదావరిఖని మేకల మార్కెట్‌లో వ్యాపారం చేస్తున్న తమను ఎప్పటికీ ఏ ఎమ్మెల్యే,రాజకీయ నాయకులు గాని మేకలు లేదా డబ్బులు అడిగిన సందర్భమే లేదని సభ్యులు స్పష్టం చేశారు. అమెరికా నుంచి వచ్చిన వ్యాల హరీష్ రెడ్డి అనే బీఆర్ఎస్ నాయకుడు తమపై, ఎమ్మెల్యేపై తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని తెలిపారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు ఆపాలని హెచ్చరించారు. రాజకీయ ప్రయోజనాల కోసం తమ సంఘాన్ని ఉపయోగించవద్దని కోరారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షుడు మెరుగు గట్టయ్య, రాజమౌళి, జంపయ్య, మల్లేష్, ఓదెలు, రాజయ్య, తిరుపతి, సమ్మయ్య, ఎల్లయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు మానవ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సుధారాణి**



**మంథని టౌన్ డిసెంబర్ 10 (నినాదం):** ప్రజలు మానవ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, భారత రాజ్యాంగం ప్రజలకు హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఇచ్చిందని మంథని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ సుధారాణి అన్నారు. గురువారం స్థానిక ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకొని పౌరులు ఉన్నత శిఖరాలకు ఎదిగాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం మంథని బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రగోతం రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 10న ప్రపంచ వ్యాప్తంగా మానవ హక్కుల దినోత్సవం జరుపుకుంటు న్నామని అన్నారు. అలాగే ప్రశ్నించే తత్వాన్ని కలిగి ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ అరుణ శ్రీ, క్రీడా కార్యదర్శి కటకం శ్రీనివాస్, గ్రంథాలయ కార్యదర్శి డి విజయకుమార్, న్యాయవాదులు శశిభూషణ్ కాచే, షబానా తోపాటు అధ్యాపకులు విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

## కౌశిక్ హరి జన్మదినం

### లింగాపూర్‌లో సహాయహస్తం



గోదావరిఖని, డిసెంబర్ 10 (నినాదం): బీఆర్ఎస్ నేత కౌశిక్ హరి జన్మదినం సందర్భంగా లింగాపూర్ గ్రామంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. రవి,నాని సహకారంతో మౌనిక , ఇరికిల్ల శంకర్ కుటుంబాలకు నిత్యవసర సరుకులను సామాజికవేత్త నిమ్మరాజుల రవి చేతుల మీదుగా అందజేశారు. కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలిచేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంలో జరుపుల శ్రీనివాస్ పాల్గొన్నారు. స్థానికులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు.

## మా ఫౌండేషన్ లక్ష్యం... సమాజ హితం

**డాక్టర్ ఆరే సతీష్ బాబు**

**ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు సేవ చేయడమే సంకల్పం**



**సుల్తానాబాద్, డిసెంబర్ 10(నినాదం):** నలుగురికి సేవ చేయాలనే ఆశయం, దానికోసం ఎంత ఖర్చయిన వెనుకడుగు వేయకుం డా ప్రజల కు సేవ చేయాలనే సంకల్పంతో నూతనంగా అభ యాంజనేయ స్వామి ఫౌండేషన్ ఏర్పాటు చేయ డం జరిగిందని అధ్యక్షుడు ఫిజియోథెరపీ డాక్టర్ ఆరే సతీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ, సుల్తానాబాద్ మండలం లో ని పేద ప్రజలకు సేవ చేయడం కోసం నూతనంగా అభయాం జనేయ స్వామి ఫౌండేషన్‌ఏర్పాటు చే యడం సంతోషంగా ఉందని ఫౌండేషన్ అధ్యక్షు లు అరె సతీష్ బాబు అన్నారు. అందులో భాగం గా బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు నిరుపేద రోగులకు పం డ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగినదని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సా యిరాం, కోశాధికారి వీరస్వామి ఫౌండేషన్ సభ్యు లు తదితరులు పాల్గొన్నారు.

### స్వప్న హాస్పిటల్‌లో క్లిష్టమైన హైబి రిస్క్ కేసులకు

## విజయవంతంగా శస్త్ర చికిత్సలు

**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 10.(నినాదం):** నిర్మల్ పట్టణంలోని స్వప్న సూపర్ స్పెషలిస్ట్ హాస్పిటల్ క్లిష్టమైన వైద్య సవాళ్లను ఎదుర్కొని మరో మూడు కేసుల్లో అద్భుతమైన విజయాన్ని సాధించింది. నిస్సహాయ స్థితిలో వచ్చిన ముగ్గురు రోగులకు ఉన్నత స్థాయి శస్త్రచికిత్సలు చేసి, వారికి పూర్తి ఆరోగ్యాన్ని అందించింది. అదిలాబాద్‌కు చెందిన అన్వరి బేగం అనే మహిళ ప్రమాదవశాత్తు కుడి భుజం మరియు కుడి తుంటి భాగంలో ఫ్రాక్చర్‌తో పాటు వెన్నెముకలోని కొంత భాగం విరిగినట్లుగా గుర్తించారు. అయితే, ఆమెకు ఉన్న అధిక రక్తపోటు అధిక చక్కెర , మరియు గుండె సంబంధిత సమస్యల కారణంగా ఆదిలాబాద్‌లో కానీ, మహారాష్ట్రలోని యావత్మాల్‌లో కానీ ఎటువంటి శస్త్రచికిత్స అందించలేకపోయారు. వారు నిర్మల్ పట్టణంలోని స్వప్న సూపర్ స్పెషలిస్ట్ హాస్పిటల్ వైద్యులను సంప్రదించగా, డాక్టర్ నాలం శశికాంత్ (జనరల్ సర్జన్), డాక్టర్ సచిన్ బాబు బీరధర్ (నరాలు మరియు వెన్నుపూస వైద్యులు), డాక్టర్ రాహుల్ (జనరల్ మెడిసిన్), మరియు డాక్టర్ నిఖిల్ (మత్తు వైద్యులు) బృందం ఆమె అధిక షుగర్, బీపీని నియంత్రించి, కేవలం 90 నిమిషాలలో ఆరు స్క్రూలను ఉపయోగించి శస్త్రచికిత్సను విజయవం తంగా పూర్తి చేశారు. మాట కోల్పోయిన యువకుడికి మెదడు సర్జరీ25 సంవత్సరాలు గల రాకేష్ అనే వ్యక్తికి రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్రమైన గాయం అయి, చికిత్స అందించినా ఉపయోగం లేకపోవడమే కాకుండా, మాటను కూడా కోల్పోయాడు. ఇతనిని స్వప్న హాస్పిటల్‌కు తీసుకురాగా, ఇక్కడి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి మెదడులో తీవ్రమైన రక్తస్రావం (%దీశ్రీవవఎఅఅస్ర%) అవుతున్నట్లు గుర్తించి వెంటనే శాస్త్ర చికిత్స నిర్వహించారు.

## పండుగ సాయన్న ముదిరాజ్ 9వ వర్ధంతి



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 10.(నినాదం):** బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో స్థానిక టీఎన్జీవోస్ భవనంలో తెలంగాణ ప్రజా వీరుడు పండుగ సాయన్న 90వ వర్ధంతి కార్యక్రమం బీసీ,ఎస్సీ, ఎస్టీ జేఏసీ ల నిర్మల్ జిల్లా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది . ఉదయం 11 గంటలకు పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళిలు అర్పించడం జరిగింది .పండుగ సాయన్న గారి జయంతి మరియు వర్ధంతి కార్యక్రమాలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరడం జరిగింది . సంఘ నాయకులు మాట్లాడుతూ..ప్రజా వీరుడు , తెలంగాణ బంధూక్., సామాజిక విప్లవ యోధుడు పండుగ సాయన్న బహుజన వర్గాల పోరాటయోధుడు అని పెద్దోళ్ళని కొట్టి పేదలకు పండుగ జేసిఅన్నం పెట్టిన పండుగ అనీ ఇప్పటికే మహబూబ్నగర్ జిల్లాలో ప్రజలందరూ పండుగ సాయన్న జయంతి వర్ధంతి కార్యక్రమాలను పండుగలా జరుపుకుంటారని మాట్లాడడం జరిగింది . ఈ లికార్యక్రమానికి ముఖ్య అతిథులుగా న్యాయవాదులు , గంగాధర్ ముదిరాజ్ , సుంకరి రాజు , పాల్గొనడం జరిగింది ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు యాటకరి సాయన్న ముదిరాజ్ , నిర్మల్ జిల్లా నాయకులు పాతర్ల హరీష్ ముదిరాజు, బర్మా చిన్నయ్య ముదిరాజ్ , సుంకరి పోతన ముదిరాజ్, సారంగపూర్ మండల నాయకులు దొంతుల శేఖర్ ముదిరాజ్ , నాయకులు రామగిరి రవీందర్ , ప్రభాకర్, ముదిరాజ్ సంఘం నిర్మల్ పట్టన నాయకులు మందుల భీమేష్ ముదిరాజ్ , సుంకరి భీమేష్ , శ్రీనివాస్ ముదిరాజ్, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు .

### ఎన్నికల విధులను అధికారులు

## ఉత్సాహంగా నిర్వహించాలి

**-కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 10.(నినాదం):** ఎన్నికల విధుల్లో పాల్గొనబోయే అధికారులు ఎటువంటి ఒత్తిడి లేకుండా, ఉత్సాహంగా తమ విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం పెంబి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, కౌంటర్లవారీగా సిబ్బందిని, వారికి కేటాయించిన సామాగ్రి తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, మొదటి దశ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు పటిష్ట భద్రత ఏర్పాటు చేసినమని వివరించారు. త్వరగా పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తగు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రేపు ఉదయం సమయానికి పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలని తెలిపారు. ఎన్నికల అనంతరం, వారికి అందించిన సామాగ్రి అంతటిని తిరిగి అధికారులకు అప్పజెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఏఎస్పీలు రాజేష్ మీనా, ఉపేంద్ర రెడ్డి, ఆర్డీఓ రత్న కళ్యాణి, మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి, డిఈఓ భోజన్న, తహసిల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల

**నిర్మల్ ప్రతినిధి, (భైంసా) డిసెంబర్10.(నినాదం) :** నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్, బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఆర్జిదారుల ఫిర్యాదు లను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు. ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు "నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

## ఎన్నికల పంపిణీ కేంద్రాన్ని సంయుక్తంగా పరిశీలించిన ఎస్పీ, కలెక్టర్



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 10.(నినాదం):** రేపు జరగనున్న తొలి విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, ఖానాపూర్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్, జిల్లా కలెక్టర్ శ్రీమతి అభిలాష అభినవ్ సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, పోలింగ్ సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు, భద్రతా చర్యలు, ఎన్నికల సామాగ్రి పంపిణీకి సంబంధించి చేసిన ఏర్పాట్లను సమీక్షించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి, ఎన్నికల ప్రక్రియ శాంతియుతంగా, పారదర్శకంగా, ఎలాంటి అంతరాయం లేకుండా సాగేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ, కలెక్టర్ సూచించారు. ఎన్నికల రోజు ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

## పంచాయతీ ఎన్నికల వెబ్ కాస్టింగ్‌ను నిశితంగా పరిశీలించాలి

**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్10.(నినాదం):** గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత ఎన్నికలు జరగనున్న పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటుచేసిన వెబ్ కాస్టింగ్ తీరును నిశితంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ పర్యవేక్షణను, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వెబ్ కాస్టింగ్ పర్యవేక్షణ విధులు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో వెబ్ కాస్టింగ్ ప్రక్రియ అత్యంత కీలకమని అన్నారు. తప్పనిసరిగా షిఫ్టులవారీగా పోలింగ్ సిబ్బంది, పోలింగ్ ఏర్పాట్లను, రేపటి రోజున పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు.

# జన నేత జన్మదినం.. సంబురంలో కార్మిక హృదయం

## వేడుకా మందిరంలా మారిన కౌశిక హరి నివాసం







**గోదావరిఖని,డిసెంబరు 10( నినాదం):** రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నేత కౌశిక హరి జన్మదిన వేడుకలు, రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పెద్ద సంబురాన్ని తలపించింది. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు బుధవారం నాటి ఈ వేడుకలో భాగస్వాములై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. బసంత్ నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ అల్ట్రాటెక్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు కౌశిక హరి జన్మదినాన్ని పురస్కరించుకొని వారి అభిమానులు గోదావరిఖనిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.పున్నం శశి కుమార్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ,సడవేని రాజు ఆధ్వర్యంలో హనుమాన్ నగర్ కి చెందిన నిరుపేద కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం అందజేసారు. అదే విధంగా ఉప్పు సాయికుమార్ ఆధ్వర్యంలో విటల్ నగర్ కి చెందిన ఇద్దరు పేషంట్లకి వారి ఇంటి వద్ద ఆర్థిక సాయం అందజేసారు. కందుకూరు రాజు ఆధ్వర్యంలో ఈశ్వర కృప అనాథ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి వారితో కేక్ కట్ చేయించారు.చిక్కుడు శేఖర్ ఆధ్వర్యంలో అమ్మపరివార్ అనాథ పిల్లల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గడపు రం కళ్యాణ్ ఆధ్వర్యంలో జ్యోతి గాంధీ ఫౌండేషన్ ద్వారా వికలాంగులకు ఆర్థిక సాయం అందించి వారితో కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో మహేష్, రాజన్, రంగు ప్రశాంత్, బైరి సురేష్, వినోద్, రాకేష్, మహేష్, హరి అభిమానులు తదితరులు ఉన్నారు.

# హెచ్ఎంటి మిషన్ టూల్స్ పునరుద్ధరణ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని మంత్రికి వినతి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10 (నినాదం) :** కేంద్ర ప్రభుత్వ భారీ పరిశ్రమలు, ప్రభుత్వ రంగ సంస్థ కుత్బుల్లాపూర్ లోని హెచ్ఎంటి మిషన్ టూల్స్ కంపెనీ పునరుద్ధరణ చేపట్టాలని, ఉద్యోగులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించాలని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ ప్రభుత్వ రంగ సంస్థల మంత్రి హెచ్ డి కుమారస్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లోకసభ సభ్యులు మల్లు రవి, ఈటెల రాజేందర్, హిబి ఇడెన్, రాజ్యసభ సభ్యులు జాన్ బ్రిస్టాస్, మాజీ ఎమ్మెల్యే హెచ్ఎంటి మిషన్ టూల్స్ కంపెనీ యూనియన్ అధ్యక్షులు కూన శ్రీశైలం గౌడ్ ల బృందం కలిసి హైదరాబాద్ మహానగరం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని ఎచ్ఎంటి మెషిన్ టూల్స్ పునరుద్ధరణ, ఉద్యోగుల బకాయలు చెల్లించాలని విన్నవిస్తూ వినతిపత్రంలో వివరించారు.అనంతరం కేంద్రమంత్రి హెచ్.డి. కుమారస్వామి సానుకూలంగా స్పందించి వచ్చే మూడు నెలల్లో దేశంలో ఉన్న ఎచ్ఎంటి మెషిన్ టూల్స్ పునరుద్ధరణ చేపట్టడంతో పాటు ఉద్యోగుల బకాయలు చెల్లింపునకు కృషి చేస్తానాని హామీ ఇచ్చినట్లు ప్రకటనలో వివరించారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ కమ్రాన్ రిజ్వి, జాయింట్ సెక్రటరీ ప్రేమ్ చాంద్ మౌర్య, డైరెక్టర్ నరేష్ కుమార్ బ్రెష్టస్, హైదరాబాద్ ఎచ్ఎంటి జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పి. శ్రీశైలం, ప్రెసిడెంట్ శ్రీనివాస్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ ఏన్ చారి, జాయింట్ సెక్రటరీ ఎ. శ్రీహరి, పింజోర్ ఎచ్ఎంటి సంజయ్ కుమార్, జనరల్ సెక్రటరీ విశాల్ శర్మ, అజ్మీర్ ఎచ్ఎంటి ప్రెసిడెంట్ కైలాష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు

## జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్10(నినాదం) :** ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డి.సునీతా రెడ్డి చెప్పారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం ఇందూ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఎన్నికల బందోబస్తు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. మొదటి విడత స్థానిక సర్పంచ్ ఎన్నికలు గురువారం వనపర్తి జిల్లాలో పెద్దమందడి, ఖిల్లా ఘనపూర్, గోపాల్ పేట్, రేవల్లి, ఏదుల మండలాలలో మొత్తం 87 గ్రామ పంచాయితీలకు గాను 5 ఏకగ్రీవం కాగా, 82 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయని, 1050 మంది పోలీసు అధికారులు, సిబ్బందిచే ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేదుకు అన్నిరకాల ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ డి.సునీతా రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా బందోబస్తు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా పోలింగ్ స్టేషన్ల వద్ద శాంతిభద్రతలు పటిష్టంగా ఉండేలా క్రమశిక్షణతో పనిచేయాలని ఎస్పీ ఆదేశించారు.ఉదయం ప్రారంభం నుంచే ప్రతి పోలీసు సిబ్బంది తమ డ్యూటీ పోస్టులకు చేరుకుని ఓటర్లు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల చుట్టుపక్కల 100 మీటర్ల పరిధిలో గుంపులు గుమికూడడం పూర్తిగా నిషేధించబడిందని, అనుమానాస్పద వ్యక్తులు లేదా చర్యలు గమనిస్తే వెంటనే స్పందించాలని తెలిపారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో అదనపు పికెటింగ్, స్ట్రైకింగ్ ఫోర్సులు, వీడియో రికార్డింగ్ వంటి ఏర్పాట్లు చేపట్టినట్లు వెల్లడించారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతంలో ప్రచార సామగ్రి, పార్టీ చిహ్నాలు, మొబైల్ ఫోన్లు తీసుకురావడం అనుమతించబడదని స్పష్టం చేశారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక క్యూలైన్‌లను ఏర్పాటు చేయాలని, ఎన్నికల సమయంలో ఉద్రిక్తత సృష్టించడం, గుంపులుగా గుమికూడడం, ఓటర్లపై ఒత్తిడి చేయడం వంటి చర్యలు జరుగుతే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నియమావళి ప్రకారం విజయోత్సవ ర్యాలీలు నిషేధించబడ్డాయని గుర్తుచేశారు. మద్యం, డబ్బుల పంపిణీ చేసినా, ఎన్నికల ప్రశాంతతకు భంగం కలిగించిన ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు. సోషల్ మీడియాలో, ఇతర ప్రసార మాధ్యమాలలో వ్యక్తులను గాని, రాజకీయ పార్టీలను గాని కించపరిచేలా తప్పుడు ప్రచారాలు చేసినా అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.పంచాయితీరాజ్ సెక్షన్ 219 పోలింగ్ కేంద్రాలలో లేదా సమీపంలో ప్రచారం చేయడం నిషేధమని, పోలింగ్ కేంద్రం నుండి నిర్దిష్ట దూరంలో ప్రచారం చేయడం, ఓట్లను వేయమని అడగడం, ఓటర్ల ఒప్పించడం మొదలైనవి చేయకూడదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరా రెడ్డి, వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరావు, డిసిఆర్బి డిఎస్పీ బాలాజీ నాయక్, వనపర్తి సీఐ కృష్ణయ్య, కొత్తకోట సీఐ రాంబాబు, ఆత్మకూరు సీఐ శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, సీసీఎస్ సీఐ అశోక్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, ఎన్నికల విధులకు వెళుతున్న అధికారులు, ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, మహిళ కానిస్టేబుళ్ళు, హెూంగార్డు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఓటుహక్కు వినియోగానికి గుర్తింపు కార్డు తప్పనిసరి

## జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** గ్రామ.పంచాయతి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగానికి 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా చూపవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ నెల 11, 14, 17 తేదీలలో మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేటపుడు ఓటరు స్లిప్పుతో పాటు 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి వెంట తీసుకెళ్లాలని సూచించారు. ఓటర్ కార్డు, ఆధార్ కార్డు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు, ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్/ బ్యాంక్ పాస్ బుక్, కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్, ఫోటోతో కూడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల ధృవీకరణ పత్రాలు, ఇండియన్ పాస్పోర్ట్, ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలచే జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు, దివ్యాంగుల గుర్తింపు కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం, రేషన్ కార్డు, ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్ పత్రం, ఫ్రీడం ఫైటర్ ఐ.డీ కార్డ్, ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్.పీ.ఆర్ స్మార్ట్ కార్డుల్లో ఏదైనా ఒక దానిని చూపించి ఓటరు ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.




# ఆక్రమణలను తొలగించి నాలా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 130 - సుభాష్ నగర్ డివిజన్ గంప బస్తీ నాలా నిర్మాణ పనులను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా నాలా నిర్మాణ పనులను చేపట్టడం ద్వారా మురుగునీరు ప్రవాహం సాఫీగా ఉంటుందని, నాలా ప్రవాహ దిశలో ఆక్రమణలకు గురైన స్థలాలను గుర్తించి అట్టి నిర్మాణాలను తొలగించి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డీసీ నరసింహ, వాటర్ వర్క్స్ జిఎం మాధవి, జిహెచ్ఎంసి ఈఈ లక్ష్మీ గణేష్, డీఈ పాపమ్మ, టౌన్ ప్లానింగ్ అధికారులు సురేందర్ రెడ్డి, మధు, జిహెచ్ఎంసి ఏఈ అనురాగ్, వాటర్ వర్క్స్ మేనేజర్ శివప్రసాద్, కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు బలరాం రెడ్డి, శ్రీనివాసరాజు, గుబ్బల లక్ష్మీనారాయణ, ఆశిక్ అలీ, ఇస్మాయిల్, ప్రసాద్, శంకర్, శ్రీను, దుబాయ్ శ్రీను, దుర్గారావు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# త్రివిక్రమ్-వెంటకటేశ్ కాంబో

## ఆదర్శ కుటుంబం టైటిల్ ఖరారు



త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకటేశ్ కథానాయకుడిగా రూపొందుతున్న మూవీని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టైటిల్ ను ప్రకటించారు. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు 'ఆదర్శ కుటుంబం' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. 'హౌస్ నం47 ' అనేది ఉప శీర్షిక. ఈ ప్రాజెక్ట్ ప్రకటించిన తర్వాత దీనికి సంబంధించిన ఎన్నో పేర్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. వాటికి చెక్ పెడుతూ ఈ టైటిల్‌ను అధికారికంగా ప్రకటిం చారు. అలాగే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ బుధ వారం నుంచి ప్రారంభమైనట్లు తెలుపుతూ వెంకటేశ్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడా పంచుకున్నారు. వచ్చే ఏడాది వేసవిలో దీన్ని విడుదల చేయనున్నట్లు తెలిపారు. తాజాగా పంచుకున్న ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో వెంకటేశ్ సింపుల్‌లుక్‌లో మధ్యతరగతి వ్యక్తిగా ఆకట్టుకుంటున్నారు. సంచలన విజయం సాధించిన 'సంక్రాంతికి వస్తున్నాం' తర్వాత వెంకటేశ్ సోలోగా నటిస్తున్న సినిమా ఇదే. వెంకటేశ్ కథానాయకుడిగా ఇదివరకు వచ్చిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' సినిమాలకు త్రివిక్రమ్ స్క్రిప్ట్‌ని అందించారు. దీంతో ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. త్రివిక్రమ్ గత చిత్రాల్లాగే ఇందులోనూ ఇద్దరు నాయికలకు అవకాశమున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఆ పాత్రల కోసం త్రిష, నిధి అగర్వాల్‌తో పాటు రుక్మిణీ వసంత్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం బలంగా వినిపిస్తోంది. దీనితో పాటు వెంకటేశ్ వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. చిరంజీవి-అనిల్ రావిపూడి కాంబోలో రానున్న 'మన శంకర వరప్రసాద్'లో అతిథి పాత్రలో కనిపించనున్నారు. అలాగే 'దృశ్యం -3'తో మరోసారి థ్రిల్ పంచనున్నారు.


# సినిమా నిర్మాణం ఎవిరి ఇష్టం వారిదే

## అన్నగారు ప్రచార కార్యక్రమంలో కార్తీ



సినిమాను తెరకెక్కించడంలో ఎలాంటి రూల్స్ లేవని నటుడు కార్తి అభిప్రాయపడ్డారు. ఆయన ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'అన్నగారు వస్తారు' నలన్ కుమారస్వామి దర్శకత్వం వహించగా, డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని ప్రచారంలో భాగంగా కార్తి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.సినిమాను ఇలానే తీయాలి అని రూల్స్ ఉండవు. మనకు నచ్చినట్లు ప్రేక్షకులకు నచ్చేవిధంగా తెరకెక్కించవచ్చు. ఈ విషయంలో ఎవరి వ్యక్తిగత నిర్ణయం వారిది. ఎవరికి నచ్చినట్లు వాళ్లు రూపొందిస్తారు. ఈ విషయంలో ఎవరూ ఎవరికీ నేర్పించలేరు. మనం చిన్నప్పటి నుంచి చూసిన సినిమాల ప్రభావం మనపై ఎక్కువగా ఉంటుంది. మంచి చిత్రాలు రూపొందిస్తే ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరణ చూపిస్తారు. 'అన్నగారు వస్తారు'లో మంచి ఫైటింగ్ సీన్స్ ఉన్నాయి. అవి సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయని చెప్పారు. ఇక తాను ఇండస్ట్రీకి రావడానికి ముందు అమెరికాలో వర్క్ చేసినట్లు కార్తి తెలిపారు. 'నేను అమెరికాలో మూడు సంవత్సరాలు చదువుకున్నాను. అక్కడ పార్ట్‌టైమ్ ఉద్యోగం చేసి ఇక్కడకు వచ్చాను. నేను చదువు మానేసి సినిమాల్లోకి వెళ్తాను అని చెప్పగానే అక్కడి వాళ్లందరూ షాక్ అయ్యారు. నువ్వు ఇంత మంచి స్టూడెంట్‌వి సినిమాల్లోకి ఎందుకు వెళ్లడం అన్నారు. ఆ రంగానికి వెళ్లకు కెరీర్ మొత్తం పాడైపోతుంది అన్నారు. నేను ఇండస్ట్రీకి రావడానికి మా కుటుంబం చాలా సపోర్ట్ చేసింది' అని వెల్లడించారు.

# దుమ్మురేపుతున్న ముమ్మూట్టి సినిమా



మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి నటించిన తాజా చిత్రం 'కళంకావల్' కేరళ బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తుంది. ఈ సినిమాకు జితిన్ జోస్ దర్శకత్వం వహించగా.. మమ్ముట్టి ఇందులో ప్రతినాయకుడి పాత్రలో నటించగా.. జైలర్ ఫేం వినాయకన్ కథానాయకుడిగా నటించాడు. డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం కేవలం నాలుగు రోజుల్లోనే రూ.50 కోట్లకు పైగా వసూళ్లను సాధించినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇందులో మమ్ముట్టి సైకో పాత్రలో కనిపించగా.. మమ్ముక్క నటన హైలైట్ అని ప్రేక్షకులు కామెంట్లు పెడుతున్నారు. ఈ వీకెండ్ పెద్ద సినిమాలేవి బాక్సాఫీస్ వద్ద లేకపోవడంతో ఈ చిత్రం మంచి కలెక్షన్లు రాబడుతుందని సమాచారం.

# అఖండ-2 విడుదలతో పలు సినిమాలు వాయిదా



టాలీవుడ్ మాస్ యాక్షన్ జానర్‌లో భారీ అంచనాలు సెట్ చేసిన నందమూరి బాలకృష్ణ తాజా చిత్రం 'అఖండ 2: తాండవం' 12 నుంచే ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కించిన ఈ పాన్ ఇండియా మాస్ ఎంటర్‌టైనర్ వాయిదా పడిన తర్వాత మరింత హైప్‌ను సొంతం చేసుకుంది. చివరకు డిసెంబర్ 11 రాత్రి ప్రీమియర్ షోలు, 12 నుంచి ఫుల్ ఫ్లెడ్జ్ రిలీజ్ అని అధికారికంగా ప్రకటించడంతో, ఇప్పటికే ఆ తేదీకి షెడ్యూల్ చేసుకున్న పలు చిత్రాల విడుదల తేదీలలో మార్పులు చేసుకోక తప్పలేదు. అఖండ 2 రిలీజ్ డేట్‌ను ప్రకటించే వరకు ఇతర సినిమాలన్నీ సస్పెన్స్‌లో పడిపోయాయి. అఖండ 2..డిసెంబర్ 12కా లేదంటే , క్రిస్మస్ సీజన్‌లో విడుదలవుతుందో తెలియక ఆ సమయంలో రిలీజ్‌కి సిద్ధమైన పలు సినిమాలు తమ విడుదల తేదీలను మార్చుకోవాలా లేదా అనే సందిగ్ధతలో ఉన్నాయి. ఆ సమయంలో, బాలయ్య సినిమాపై క్లారిటీ వచ్చిన వెంటనే కొన్ని నిర్మాణ సంస్థలు తమ ప్లాన్‌లను మార్చేశాయి. డిసెంబర్ 12న రావాల్సిన రోషన్ కనకాల-సందీప్ రాజ్ కాంబినేషన్ చిత్రం 'మోగ్లీ' ఒక రోజు వెనక్కి తగ్గి డిసెంబర్ 13కి మారింది. నందు నటించిన 'సైక్ సిద్దార్థ్' అయితే ఏకంగా నూతన సంవత్సర కానుకగా జనవరి 1 న రిలీజ్‌కి సిద్ధమైంది.ఇక ఈ జాబితాలో సూపర్ స్టార్ రజినీకాంత్ చిత్రం కూడా చేరింది. రజినీకాంత్ పుట్టినరోజు సందర్భంగా తెలుగు స్టేట్స్‌లో శంకర్ దర్శకత్వంలో రూపొందిన సూపర్ హిట్ చిత్రం 'శివాజీ' ని రీరిలీజ్ చేయాలని అనుకున్నారు. కాని అఖండ 2 ప్రభావంతో ఆ చిత్రం కూడా వాయిదా పడింది. ఈ పరిణామాలు చూస్తుంటే మార్కెట్‌లో అఖండ 2 హవా ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. బాలయ్య-బోయపాటి కాంబో ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ సృష్టించిన నేపథ్యంతో ఈ సినిమాపై అపారమైన అంచనాలు నెలకొన్నాయి. మరో 24గంటల్లోనే తేలనుంది.

# వారణాసిలో యుగయుగాల చరిత్ర

## ఐదు అవతారాల్లో కనిపించనున్న మహేశ్




సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి కలయికలో రూపొందుతున్న పాన్ వరల్డ్ చిత్రం 'వారణాసి' మీద ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇండియన్ సినిమా చరిత్రలోనే రికార్డు స్థాయి బడ్జెట్‌తో నిర్మాణం జరుపుకుంటున్న ఈ ప్రాజెక్ట్‌ను గ్లోబల్ ఆడియెన్స్‌కు చేరవేయాలనే లక్ష్యంతో రాజమౌళి ప్రతి ప్రమోషన్‌ను అత్యున్నత స్థాయిలో ప్లాన్ చేస్తున్నారని సమాచారం. ఇక ఇదిలా ఉంటే వారణాసికి సంబంధించిన మరో వార్త కూడా నెట్టింట వైరల్‌గా మారింది.చిత్రంలో మహేష్ ఏకంగా ఐదు అవతారాల్లో కనిపించబోతున్నాడని అంటున్నారు. సినిమాలో చాలా యుగాలు చూపించబోతున్న నేపథ్యంలో యుగానికి ఓ అవతారంలో మహేష్ కనిపిస్తాడా అని ముచ్చటించుకుంటున్నారు. గెటప్స్ ఏంటో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే . రాజమౌళి అయితే వీటిని ఇప్పట్లో రివీల్ చేసే అవకాశం అసలు లేదు. వారణాసిలో మహేష్ రెండు లుక్స్ లో కనిపించబోతున్నారనే క్లారిటీ ఇప్పటికే ఉంది. రుద్ర అనే పాత్రతో పాటు రాము డిగా కనిపించి మహేష్ అలరించనున్నాడు.ఇదే క్రమంలో తాజాగా సోషల్ మీడి యాలో వెలుగుచూసిన కొన్ని ఫోటోలు భారీ హంగామా సృష్టించాయి. లాస్ వెగాస్ లోని ప్రపంచ ప్రసిద్ధ స్పియర్ బాల్‌పై 'వారణాసి' గ్లింప్స్ ప్రదర్శించారన్న న్యూస్ విపరీతంగా వైరల్ అయింది. స్పియర్ బాల్‌పై మహేష్ బాబు విజువల్స్ తిరుగు తున్నట్లు కనిపించే ఆ ఫోటోలు నెట్టింట్లో వేగంగా స్ప్రెడ్ కావడంతో అందరు నిజమే నని నమ్మారు. కాని వాస్తవానికి అవి అసలు నిజం కావని తర్వాత తేలింది. ఆ ఫుటేజ్, ఫోటోలు అన్నీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో రూపొందించినవి మాత్రమే అని పరిశీలనలో బయటపడింది. దీంతో చాలామంది అభిమానులు, నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే స్పియర్ బాల్‌పై ప్రమోషన్ చేయడం అసాధ్య మేమి కాదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ బ్రాండ్లు, సినిమాలు అక్కడ తమ కంటెంట్‌ను ప్రదర్శిస్తున్న దృష్ట్యా, సరైన మొత్తాన్ని చెల్లిస్తే 'వారణాసి' టీమ్ కూడా భవిష్యత్తులో అలాంటి గ్లోబల్ ప్రమోషన్ చేయవచ్చని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి.







# 'ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్' రెండో సీజన్ రెడీ

భారత స్వాతంత్ర్య పోరాటం, దేశ విభజన నాటి చారిత్రక ఘట్టాలను కళ్లకు కట్టినట్లు చూపించిన ప్రముఖ వెబ్ సిరీస్ 'ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్' తన రెండో సీజన్‌తో రాబోతుంది. నిఖిల్ అద్వానీ దర్వకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్ ప్రముఖ రచయితలు డొమినిక్ లాపియర్, లారీ కాలిన్స్ రాసిన ప్రసిద్ధ పుస్తకం 'ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్' ఆధారంగా రాబోతుంది. తాజాగా ఈ దీనికి సంబంధించిన ట్రైలర్‌తో పాటు స్ట్రీమింగ్ తేదీని చిత్రబృందం విడుదల చేసింది. రెండో సీజన్‌ని జనవరి 9 నుంచి ప్రముఖ ఓటీటీ సోనిలివ్ వేదికగా స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. రెండో సీజన్ ట్రైలర్ చూస్తుంటే.. స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే దేశంలో చోటు చేసుకున్న కీలక పరిణామాలను ఈ సిరీస్ ప్రస్తావించనుంది. స్వాతంత్ర్యానంతరం భారత్ ఎదుర్కొన్న పెను సవాళ్లు, దేశాన్ని ఒకే తాటిపైకి తీసుకురావడానికి జరిగిన భారీ పోరాటంపై దృష్టి సారించింది. ముఖ్యంగా, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి మహానాయకులు అప్పటికింకా భారతదేశంలో భాగంగా లేని రాచరిక సంస్థానాలను ఏ విధంగా విలీనం చేశారు. అలాగే కీలకమైన కలకత్తాను పాకిస్థాన్‌లో కలపకుండా ఎలా అడ్డుకున్నారు. చారిత్రక నగరం అయిన లాహోర్‌ని ఎలా వదులుకున్నారు అనేది ఇందులో ఆసక్తికరంగా సాగింది. మొదటి సీజన్ భారీ విజయం అందుకున్న నేపథ్యంలో దేశ నిర్మాణంలో మన నాయకులు పడిన శ్రమను తెలుసుకోవాలనుకునే చరిత్ర అభిమానుల్లో సీజన్ 2 పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787